LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,211 | పేజీలు -12 | శనివారం -30 - మే - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

## యూనిఫైడ్ కార్డ్ రూపొందించాలి

# సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు...

## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

★నిజమైన అర్హులకు పథకాలు మరింత ఖచ్చితంగా చేరుతాయి

- ★ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ది చేకూరుతోందో ఈ కార్డ్ ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలి
- ★ అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి
- ★ప్రత్యేక యునిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచన



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. త్వరలోనే యూనిఫైడ్ కార్డ్ రూపొందించాలని నిర్ణయించింది. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డ్ ద్వారా స్పష్టంగా తెలిసేలా ఈ కార్డును రూపొందించాలి అని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ మిగతా 2 లో



2లో

### హైడ్రాలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు... 'ఈగిల్ టీమ్' పేరిట విధులు

- తెలంగాణలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వ ఉద్యోగాలు
- హైడ్రా సంస్థలో... కబ్జాల తొలగింపు విధుల్లో నియామకం
- 'హైడ్రా ఈగిల్ టీమ్' పేరుతో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ
- ఈ ఉద్యోగం తమకు గౌరవం, ఆత్మవిశ్వాసం ఇచ్చిందని వెల్లడి
- వారి పనితీరుపై అధికారుల ప్రశంసలు

### ఇరాన్‌తో ఒప్పందంపై పురోగతి.. ఇంకా తుది దశకు చేరలేదన్న అమెరికా



2లో

- ఇరాన్‌తో అణు ఒప్పందం ఇంకా కుదరలేదన్న జేడీ వాన్స్
- చర్చల్లో పురోగతి ఉందని వ్యాఖ్య
- కీలక అంశాలపై రెండు దేశాలు దగ్గరవుతున్నాయని వెల్లడి
- యురేనియంపై ప్రతిష్టంభన కొనసాగుతోందన్న ఉపాధ్యక్షుడు



### కర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు...

## రాహుల్ గాంధీతో షర్మిల భేటీ

- భేటీలో షర్మిల భర్త అనిల్ కుమార్, కేసీ వేణుగోపాల్
- కర్ణాటక నుంచి రాజ్యసభ సీటు కోరుతున్నట్లు కథనాలు
- వైఎస్ఆర్టీపీని విలీనం చేసిన సమయంలో రాజ్యసభ హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్ఠానం

అమరావతి: కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. మిగతా 2 లో



### కాలుష్య రహిత గోదావరి పుష్కరాలపై ప్రణాళిక 262 పంచాయతీలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

- గ్రామాల్లో మ్యాజిక్ డ్రెయిన్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్ నిర్మాణం
- గోదావరి నదిలో కాలుష్య కారక వ్యర్థాల విడుదలను నిలువరించేందుకు నిరంతర పర్యవేక్షణా వ్యవస్థలు ఏర్పాటు చేయాలి
- వీబీ జీ రాం జీ, స్వచ్ఛాంధ్ర, కాలుష్య నియంత్రణ మండలి నిధులను కూడా వినియోగించుకోవాలి
- ప్రతి రోజూ గోదావరిలో గ్రామీణ ప్రాంతాల మురుగు 8.38 మిలియన్ లీటర్లు కలుస్తున్నట్లు గుర్తించారు

అమరావతి: గోదావరి పరివాహక ప్రాంతంలోని ఆరు జిల్లాల పరిధిలో పుష్కరాల నిర్వహణ నిమిత్తం 262 పుష్కర పంచాయతీలను గుర్తించారు.పుష్కరాల నిర్వహణ నిమిత్తం ఆరు జిల్లాల మిగతా 2 లో

# తడిసిన ధాన్యం సహా ప్రతి గింజనూ కొంటాం

▶ వరి ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై మంత్రి మీడియా సమావేశం

- ప్రతిపక్షాలు కావాలనే విమర్శలు చేస్తున్నాయని మండిపాటు
- 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా
- ఇప్పటికే 62 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించినట్లు వెల్లడి
- ఇప్పటికే రూ.13,050 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్న మంత్రి



హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్ల అంశంపై ప్రతిపక్షాలు కావాలనే రాజకీయ విమర్శలు చేస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ ఏడాది తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోలు కోసం చేస్తున్నంత ఖర్చు భారతదేశ చరిత్రలో ఏనాడూ ఏ ప్రభుత్వమూ చేయలేదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే మిగతా 2 లో



# తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై సుప్రీంలో విచారణ

ఢిల్లీ: తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై అమీర్ అలీఖాన్, అజారుద్దీన్ దాఖలు చేసిన ఇంటర్‌లోకేటరీ అప్లికేషన్లపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. కేసు విచారణ జులై 22న చేపట్టనున్నట్టు ఇప్పటికే ప్రకటించామని ధర్మాసనం తెలిపింది. గత విచారణలో కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చారని అజారుద్దీన్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. గతంలో గవర్నర్ తనపేరు సూచించి.. తర్వాత నిర్ణయం మార్చుకున్నారని అమీర్ ఖాన్ తెలిపారు. మంత్రివర్గ నిర్ణయం ప్రకారం జరిగిన దానికి గవర్నర్ ఏం చేస్తారని ఈ సందర్భంగా ధర్మాసనం ప్రశ్నించింది. ఇరువురి అప్లికేషన్లను ప్రధాన కేసుతోనే విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. రెండు అప్లికేషన్లపై ప్రతివాదులకు నోటీసులు జారీసిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణ జులై 22కి వాయిదా వేసింది.

## నెరవేరిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని హామీ



### 3,532 కి.మీ.లతో దక్షిణ కోస్తా జోన్

అమరావతి: విశాఖపట్నం కేంద్రంగా రాష్ట్రంలో రైల్వే పరిధి అంతా కలిపి ఏర్పాటైన దక్షిణ కోస్తా జోన్.. 3,532 కిలోమీటర్ల మేర మిగతా 2 లో

### 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే

# శ్రేణులు సిద్ధం కావాలి

## గొడ్డలి పార్టీకి అధికారం పోయినా.. అహంకారం తగ్గలేదని ధ్వజం

★పెన్నా, బనకచర్లతో గోదావరి-కావేరి అనుసంధానం



అమరావతి: 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గొడ్డలి పార్టీకి అధికారం పోయినా, ప్రతిపక్ష హోదా కూడా దక్కకపోయినా అహంకారం మాత్రం తగ్గలేదని దుయ్యబట్టారు. రాజకీయాల్లో అదొక విలువల్లేని పార్టీ అని ధ్వజమెత్తారు. 'గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్.. ఎన్డీయే ఎగైన్ అండ్ ఎగైన్' అంటూ కార్యకర్తలతో నినాదాలు చేయించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి సంతకం డీఎస్సీపై చేశాం. వైకాపా నేతలు కోర్టులో పిటిషన్లు వేసినా అడ్డంకులు తొలగించుకుని ఉద్యోగాలిచ్చాం. ఏడాది తర్వాత ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. అసాక్షి పేపర్‌లో ఏదో రాస్తారు. తర్వాత ఆ పార్టీ నాయకులు మాట్లాడతారు. లేని సమస్య సృష్టించాలని చూస్తున్నారు. వైకాపా నైజమే అంత. వాళ్లు కరడుగట్టిన నేరస్థులు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. మిగతా 2 లో

# హైదరాబాద్ ఒక టెక్ మెట్రోపాలిస్

## డిజిటల్ పవర్‌హౌస్‌గా తెలంగాణ

- ప్రభుత్వం తీసుకుంటున్న విధానపరమైన నిర్ణయాలతో భారీగా పెట్టుబడులు వస్తున్నాయి
- ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సెంటర్లలో దేశంలోనే అగ్రగామి
- అసోచామ్-పీడబ్ల్యూసీ నివేదికలో వెల్లడి




హైదరాబాద్: దేశాన్ని ట్రిలియన్ డాలర్ల డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా ముందుకు నడిపించడంలో తెలంగాణ డిజిటల్ పవర్‌హౌస్‌గా మారిందని అసోచామ్-పీడబ్ల్యూసీ నివేదిక తెలిపింది. మిగతా 2 లో

## సంక్షేమ పథకాలకు కూడా డిజిటల్ కరెన్సీ... ఆర్బీఐ యోచన

డిజిటల్ కరెన్సీ వినియోగాన్ని విస్తృతం చేయాలనుకుంటోన్న ఆర్బీఐ



2లో

- డిజిటల్ కరెన్సీ పైలట్ ప్రాజెక్టును మరింత విస్తరించాలని నిర్ణయం
- వార్షిక నివేదికలో పొందుపరిచిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

### ట్రబుల్ షూటర్ నుంచి కింగ్ మేకర్..

# ఇప్పుడు కింగ్.. డీకే ప్రస్థానం ఇదే

- దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ సీఎం పీఠం ఎక్కనున్న డీకే శివకుమార్
- ఒప్పందంలో భాగంగా ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా
- విద్యార్థి నాయకుడి స్థాయి నుంచి రాష్ట్ర అత్యున్నత పదవికి డీకే
- ఈడీ కేసు, జైలు జీవితం వంటి ఎన్నో సవాళ్లను అధిగమించిన నేత
- కాంగ్రెస్ ట్రబుల్ షూటర్‌గా, కనకపుర బండగా పేరుపొందిన శివకుమార్

కర్ణాటక: నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం.. ఎన్నో ఆటుపోట్లు, మరెన్నో విజయాలు.. పార్టీకి ట్రబుల్ షూటర్‌గా, ప్రత్యర్థులకు 'కనకపుర బండ'గా పేరుపొందిన ఒక క్షేత్రస్థాయి నాయకుడు ఇప్పుడు రాష్ట్ర అత్యున్నత పీఠాన్ని అధిరోహించబోతున్నారు. ఆయనే కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) అధ్యక్షుడు, ప్రస్తుత ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్. ముందుగా కుదిరిన అధికార మార్పిడి ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేయడంతో, కర్ణాటక నూతన సారథిగా మిగతా 2 లో



## ఇరాన్‌తో ఒప్పందంపై పురోగతి..

# ఇంకా తుది దశకు చేరలేదన్న అమెరికా

ఢిల్లీ: ఇరాన్‌తో అణు కార్యక్రమంపై జరుపుతున్న చర్చల్లో పురోగతి కనిపిస్తోందని, అయితే ఇప్పటికీ తుది ఒప్పందం కుదరలేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పష్టం చేశారు. గురువారం (28న) వాషింగ్టన్‌లో విలేకరులతో మాట్లాడిన ఆయన, కీలక అంశాలపై ఇరు దేశాలు దగ్గరవుతున్నప్పటికీ, ఒక సమగ్ర ఒప్పందానికి 'ఇంకా చేరుకోలేదని' వ్యాఖ్యానించారు. ఇరాన్‌ను అణ్వాయుధాల తయారీ నుంచి నిరోధించే లక్ష్యంతో దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఇరాన్ వద్ద ఉన్న శుద్ధిచేసిన యురేనియం నిల్వలు, యురేనియం శుద్ధి కార్యకలాపాల పరిధి వంటి అంశాలపై ఇంకా ప్రతిష్టంభన కొనసాగుతోందని జేడీ వాన్స్ వివరించారు. ఈ వ్యాఖ్యలు, గత కొన్ని నెలలుగా అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇరాన్ ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధాన్ని సంపాదించకూడదనే కఠిన వైఖరిని ట్రంప్ ప్రభుత్వం అవలంబిస్తున్న విషయం తెలిసిందే. అయితే, మరోసారి సైనిక ఘర్షణలు తలెత్తకుండా దౌత్య మార్గాల్లోనే సమస్యను పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తోంది. దౌత్య మార్గాలు విఫలమైతే సైనిక చర్యకు కూడా అమెరికా సిద్ధంగా ఉందని, తమ బలగాలు 'లాక్డ్ అండ్ లోడెడ్'గా ఉన్నాయని జేడీ వాన్స్ గతంలో హెచ్చరించినప్పటికీ, యుద్ధాన్ని ఏ పక్షమూ కోరుకోవడం లేదని ఆయన పునరుద్ఘాటించారు. ఈ నెల మధ్యలో కూడా ఆయన మాట్లాడుతూ, చర్చల్లో 'చాలా పురోగతి' సాధించామని, ఇరు దేశాలు ఒక అవగాహనకు రావడానికి సుముఖంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇరాన్ అణు కార్యక్రమానికి కచ్చితమైన పరిమితులు విధించడం, యురేనియం నిల్వలను తగ్గించడం, శుద్ధి స్థాయిలపై పారదర్శకమైన నియంత్రణ తీసుకురావడం వంటి అంశాలపై చర్చలు కేంద్రీకృతమయ్యాయి. దౌత్య ప్రయత్నాలు విఫలమైతే ఇరాన్ అణు సామర్థ్యాలను గణనీయంగా దెబ్బతీసే శక్తి అమెరికాకు ఉందని, కానీ చర్చల ద్వారా పరిష్కారానికే తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని వాన్స్ తెలిపారు. మధ్యప్రాచ్యంలో స్థిరత్వాన్ని నెలకొల్పే విస్తృత ప్రయత్నాల్లో భాగంగా ఈ చర్చలు జరుగుతున్నాయి. తక్షణమే ఒప్పందంపై ఎలాంటి ప్రకటన వెలువడనప్పటికీ, ఇరుపక్షాలు తమ మధ్య ఉన్న భేదాభిప్రాయాలను తగ్గించుకుంటున్నాయని అధికారులు సూచిస్తున్నారు.

## హైడ్రాలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు...

# 'ఈగిల్ టీమ్' పేరిట విధులు

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఓ వినూత్న నిర్ణయం, సమాజంలో మార్పునకు నాంది పలుకుతోంది. హైడ్రాలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు కల్పించి, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపింది. ఈ చొరవ ద్వారా వారికి గౌరవప్రదమైన జీవనోపాధిని అందించి, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగస్వాములను చేసింది. ఈ బృందంలో 11 మంది ట్రాన్స్ మహిళలు, ఐదుగురు ట్రాన్స్ పురుషులు ఉన్నారు. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో చెరువులు, ప్రభుత్వ భూములపై అక్రమ కట్టడాలను తొలగించడంలో వీరు చురుగ్గా పాల్గొంటున్నారు. కబ్జాదారులు ఎంతటి పలుకుబడి ఉన్నవారైనా భయపడకుండా, నిర్భయంగా తమ విధులను నిర్వర్తిస్తున్నారు. వీరిని 'హైడ్రా ఈగిల్ టీమ్'గా పిలుస్తున్నారు. ఈ ఉద్యోగం తమకు కేవలం జీవనోపాధి మాత్రమే కాదని, జీవితానికి కొత్త గుర్తింపును, ఆత్మగౌరవాన్ని ఇచ్చిందని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా యూనిఫాం ధరించి విధులకు హాజరవడం తమకు ఎంతో గర్వకారణమని చెబుతున్నారు. ఇటీవల సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలోని ఐలాపూర్‌లో 862 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని, మాదాపూర్‌లోని ఎదులకుంట చెరువును కబ్జాదారుల బారి నుంచి కాపాడటంలో ఈ బృందం కీలక పాత్ర పోషించింది. కబ్జాల తొలగింపు సమయంలో ప్రజలకు నచ్చజెప్పడం, మహిళలతో మాట్లాడి ఉద్రిక్తతలు తగ్గించడం, అధికారులు-ప్రజల మధ్య సమన్వయం చేయడంలో వీరు అద్భుతమైన నైపుణ్యం ప్రదర్శిస్తున్నారని హైడ్రా అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని ప్రశంసించారు. "గతంలో బతుకుదెరువు కోసం అడుక్కునేవాళ్లం. ఎక్కడికి వెళ్లినా హేళన చేసేవారు. పని అడిగితే ముఖం మీదే లేదనేవారు. కానీ, ఇప్పుడు యూనిఫాంలో విధులకు వెళుతుంటే అందరూ మర్యాదగా మాట్లాడుతున్నారు" అని తాన్ని రాయ్ ఆనందంగా చెప్పారు. "అవకాశం ఇస్తే ట్రాన్స్‌జెండర్లు ఏ రంగంలోనైనా రాణించగలరు. హైడ్రాలో మా విధులే దీనికి నిదర్శనం. ఇక్కడ అధికారులు, ఇతర సిబ్బంది మమ్మల్ని సమానంగా చూస్తారు" అని గాయత్రి తెలిపారు. ఈ ఉద్యోగం వల్ల వీరు ఇప్పుడు ఆర్థికంగా స్థిరపడి, తమ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా 'మేము కూడా సమాజానికి సేవ చేయగలం' అనే ఆత్మవిశ్వాసం వారిలో వెల్లివిరుస్తోంది.

## హార్మూజ్ వద్ద టోల్ వసూలుపై..

# ఒమన్‌కు అమెరికా హెచ్చరికలు

ఢిల్లీ: మిత్రదేశమైన ఒమన్ కు అమెరికా గట్టి హెచ్చరికలు చేసింది. ఇరాన్‌తో కలిసి హార్మూజ్ జలసంధి వద్ద నౌకల నుంచి టోల్ వసూలు చేస్తే.. సహించేది లేదని తేల్చి చెప్పింది. ఒకవేళ అలాంటి చర్యలకు దిగితే.. తమ ఆంక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఎక్స్ వేదికగా హెచ్చరించారు. హార్మూజ్ వద్ద టోల్ వసూలు చేసే విధానాన్ని అమెరికా ఎప్పటికీ సహించదని బెసెంట్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఒమన్ ఇరాన్‌తో కలిసి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఇలాంటి చర్యలకు దిగితే.. అమెరికా ఆర్థిక మంత్రిత్వశాఖ వారిని లక్ష్యంగా చేసుకుని ఆంక్షలు విధిస్తుందన్నారు. ఈ హెచ్చరికల అనంతరం.. టోల్ వసూలు చేసే ప్రణాళిక ఏదీ తమకు లేదని ఒమన్ నుంచి స్పష్టమైన హామీ వచ్చినట్లు బెసెంట్ తెలిపారు. ఒమన్ రాయబారితో తాను ఫోన్‌లో మాట్లాడానని ఆయన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సుంకం విధించే అంశంపై ఎలాంటి ప్రణాళికలు లేవని ఆయన తనతో చెప్పారన్నారు. ఇరుదేశాల మధ్య ఎన్నోఏళ్లుగా ఉన్న సత్సంబంధాలు.. అలాగే కొనసాగించాలని వారు కోరుకుంటున్నట్లు వెల్లడించారు.

ఇరాన్‌తో డీల్‌కి సిద్ధం..

యుద్ధం ముగించే విషయంపై అమెరికా- ఇరాన్‌లు ఒక ఒప్పందానికి చేరువలో ఉన్నాయని స్కాట్ బెసెంట్ తెలిపారు. అయితే, ట్రంప్ ఇంకా దీనిపై సంతకం చేయలేదని తెలిపారు. హార్మూజ్‌లో స్వేచ్ఛా వాణిజ్యం కొనసాగించడం, ఇరాన్ తన వద్ద ఉన్న యురేనియం నిల్వలను అప్పగించడం, అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదనే ట్రంప్ డిమాండ్లను టెహ్రాన్ అంగీకరిస్తే.. ఒప్పందం సాధ్యమవుతుందన్నారు. ఇది పూర్తిగా అధ్యక్షుడి చేతుల్లోనే ఉందన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాలో ఇబ్బందులపై ఆర్థిక మంత్రి మాట్లాడారు. మే నెలలో చమురు ధరలు 10 శాతం తగ్గాయన్నారు. హార్మూజ్ వద్ద 2వేల నౌకలు నిలిచిపోయినట్లు వెల్లడించారు. ఉద్రిక్తతలు తగ్గిన తర్వాత.. చమురు ధరలు సాధారణ స్థితికి వస్తాయన్నారు. ఇక, ఇరాన్‌తో ఒక ఒప్పందానికి దగ్గరగా ఉన్నామని.. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా పేర్కొన్నారు. అయితే, ఇందులో కొన్ని చిక్కుముడులు ఇంకా అలాగే ఉన్నాయన్నారు. వాటిపై కూడా చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. త్వరలోనే ఇందులో పురోగతి సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సంక్షేమ పథకాలకు కూడా డిజిటల్ కరెన్సీ... ఆర్బీఐ యోచన

ఢిల్లీ: డిజిటల్ కరెన్సీని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రిటైల్ రంగానికి కూడా విస్తరించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) యోచిస్తోంది. డిజిటల్ కరెన్సీ వినియోగాన్ని విస్తృతం చేయనున్నట్లు ఆర్బీఐ తన వార్షిక నివేదికలో పొందుపరిచింది. ఈ క్రమంలో డిజిటల్ కరెన్సీ పైలట్ ప్రాజెక్టును మరింత విస్తరించనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరాలలో గుజరాత్, పుదుచ్చేరి, చండీగఢ్‌లలో నగదు బదిలీ పథకాల కింద డిజిటల్ కరెన్సీని ప్రయోగాత్మకంగా పరిశీలించినట్లు ఆర్బీఐ తెలిపింది. రేషన్ లబ్ధిదారులకు కూడా ఆహార సబ్సిడీని సీబీడీసీ ద్వారా అందించారు. లబ్ధిదారులకు అందిన నిధులను రేషన్ షాపులు, ఎంపిక చేసిన వ్యాపారుల వద్ద వస్తువుల కొనుగోలుకు మాత్రమే ఉపయోగించేలా చూశారు. దీనిని మరింత విస్తరించాలని ఆర్బీఐ భావిస్తోంది. ఇకముందు సీబీడీసీ పైలట్ ప్రాజెక్టులో మరింత మందిని భాగస్వాములుగా చేయాలని భావిస్తున్నట్లు ఆర్బీఐ తన నివేదికలో పేర్కొంది.

# తడిసిన ధాన్యం సహా ప్రతి గింజనూ కొంటాం

హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్ల అంశంపై ప్రతిపక్షాలు కావాలనే రాజకీయ విమర్శలు చేస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ ఏడాది తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోలు కోసం చేస్తున్నంత ఖర్చు భారతదేశ చరిత్రలో ఏనాడూ ఏ ప్రభుత్వమూ చేయలేదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే అంగీకరించిందని గుర్తు చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా వరి కొనుగోళ్లు జరపడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని మంత్రి వెల్లడించారు.

చివరి గింజ వరకు కొంటాం

రైతులను ఆదుకుంటామంటూ బీజేపీ నాయకులు క్షేత్రస్థాయిలో నాటకీయ నిరసనలు చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల విధానం ప్రకారమే తాము ధాన్యాన్ని సేకరిస్తున్నామని, రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ యాసంగి సీజన్ పంటలో రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండిందని, అందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేశామన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఇందులో కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తామని ముందే చెప్పిందని వెల్లడించారు. మిగిలిన అదనపు ధాన్యాన్ని రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వమే అప్పు చేసి మరి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు.

తడిసిన ధాన్యం కూడా కొనుగోలు

ఈ యాసంగి పంటలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు మంత్రి తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, అక్కడ రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించామని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ఇప్పటికే రూ.13,050 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.

రవాణా కోసం ప్రత్యేక చర్యలు

ధాన్యం రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇసుక లారీలను, అలాగే ఇతర ఫ్యాక్టరీల్లో నడిచే భారీ వాహనాలను కూడా ధాన్యం సేకరణకు ఉపయోగించాలని భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఇందుకోసం వాహనాలను కేటాయించాలని ఆయా యాజమాన్యాలను కోరినట్లు తెలిపారు. అయితే, ప్రస్తుతం హమాలీల కొరత కొంత వేధిస్తోందని, బీహార్, బెంగాల్ రాష్ట్రాల నుంచి వచ్చే వలస కార్మికులపైనే ఇందుకు ఎక్కువగా ఆధారపడాల్సి వస్తోందని మంత్రి వివరించారు. ఈ ఇబ్బందులను కూడా అధిగమించి కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే

# శ్రేణులు సిద్ధం కావాలి

మొదటి పేజి తరువాయి

అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక 16 వేల ఉద్యోగాలుఇస్తే సంతోషించాల్సింది పోయి కుట్రలు చేస్తున్నారు. సాక్ష్యాలుంటే ఇవ్వండి.. చర్యలు తీసుకుంటాం. తప్పుడు ప్రచారాలు చేసే వైకాపా నేతల్ని నడిరోడ్డులో నిలబెడతా. ప్రవర్తనే కార్యకర్తలు, నేతలు, పార్టీకి శ్రీరామరక్ష. డబ్బు కావాలంటే మళ్లీ సంపాదించుకోవచ్చు. ప్రవర్తన దెబ్బతింటేమరక పడుతుంది. అలాంటివి అంటనీయొద్దు. రాజకీయ నాయకుడికి భావోద్వేగాలను నియంత్రించుకునే ఓపిక ముఖ్యం. నోరు జారితే శాశ్వతంగా గుర్తుంటుంది. పర్చూరులో ఒక నాయకుడు తన ఆస్తిని అమ్మి ఎస్సీ వ్యక్తిని సర్పంచిగా గెలిపించారు. కార్యకర్తలకు నీతి, నిజాయతీగా డబ్బు సంపాదించే మార్గం చూపాలి. అందుకే ఐఎస్‌బీని కన్సల్టెంట్‌గా నియమించాం. 2029 ఎన్నికల్లో మహిళలకు తెదేపా తరఫున 33% టికెట్లిస్తామని కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేశ్ చెప్పారు. నాకేం అభ్యంతరం లేదు. ఎన్నికల్లో పోటీకి ఆడబిడ్డలు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి. మహిళా రిజర్వేషన్ కోసం పోరాడతాం.. ప్రధాని మోదీ కూడా మహిళా రిజర్వేషన్లపై స్పష్టంగా ఉన్నారు. ఒకవేళ వీలు కాకుంటే తెదేపా తరఫున అమలు చేస్తాం.

పార్టీ నేతలు, కార్యకర్తలందరూ త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి. 2029 ఎన్నికలకూ ఇప్పటి నుంచే సిద్ధం కావాలి. 2024 ఎన్నికల్లో మాదిరిగానే భేషజాలు లేకుండా పనిచేయాలి. అన్ని ఎన్నికల్లోనూ మళ్లీ మళ్లీ మనమే గెలవాలి. జీవితాంతం ప్రజాసేవలో కొనసాగాలనే ఆలోచన ప్రజాప్రతినిధులకు ఉండాలి. ఎన్నికలెప్పుడో వస్తాయి.. అప్పుడు సరిచేసుకుంటామంటే చేయిదాటిపోతుంది. ఎన్డీయే పార్టీలతో సఖ్యతగా ఉండాలి. ఎన్నికలప్పుడు కలిసొస్తారులే అనుకుంటే సరికాదు. మీ ప్రాంతాల్లో ప్రజామోదం పొందండి.. పార్టీ మిమ్మల్ని అన్ని విధాలా గౌరవిస్తుంది. సూపర్‌సిక్స్, బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీపై గతంలో బ్రహ్మాండంగా ప్రచారం చేశారు. ఓట్లు వేయించారు. ఇప్పుడు వారందరికీ ప్రభుత్వం లబ్ధి కల్పిస్తోంది. దాన్ని ప్రజలకు వివరించే బాధ్యత కార్యకర్తలే తీసుకోవాలి. పథకాలు, పనులు సరిగా అమలవుతున్నాయో లేదో కూడా మీరే చూడాలి.

1,875 క్లస్టర్లలో.. 12 దేశాల్లో 18 కేంద్రాల్లో వర్చువల్ మహానాడు ఒక పెద్ద ప్రయోగం. లక్షల మంది హాజరైన వర్చువల్ మహానాడు చరిత్ర సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పార్టీలకు రోల్‌మోడల్‌గా నిలిచింది.

పెన్నా, బనకచర్లతో గోదావరి- కావేరి అనుసంధానం

పెన్నా, బనకచర్ల ద్వారా గోదావరి- కావేరి నదుల అనుసంధానంపై కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఇది సాకారమైతే రాష్ట్రానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. సీఎం అంటే కామన్ మ్యాన్.. సాధారణ ప్రజలకు ఎంత అందుబాటులో ఉంటే పేదలకు అంత న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రగతి అనేది ఐచ్ఛికం కాదు తప్పనిసరి అని, ప్రగతి లేకుంటే సుస్థిరత ఉండదని స్పష్టం చేశారు.

## కర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు...

# రాహుల్ గాంధీతో షర్మిల భేటీ

అమరావతి: కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. కర్ణాటకలో త్వరలో రాజ్యసభ ఎన్నికలు ఉన్నాయి. ఇలాంటి సమయంలో ఆమె పార్టీ అగ్రనాయకుడితో భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఢిల్లీలో జరిగిన ఈ భేటీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉన్నారు. కర్ణాటక నుంచి రాజ్యసభ సీటును షర్మిల కోరుతున్నట్లు మీడియాలో ప్రచారం సాగుతోంది. వైఎస్సార్‌టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసిన సమయంలో షర్మిలకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం రాజ్యసభ సీటును హామీ ఇచ్చిందని తెలుస్తోంది. ఇప్పుడు కర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో, ఏపీలో పార్టీని బలోపేతం చేయడానికి, రాజ్యసభలో కాంగ్రెస్ తరపున ఏపీ గొంతును వినిపించడానికి తనకు రాజ్యసభ సీటును ఇవ్వాలని ఆమె కోరుతున్నారని తెలుస్తోంది. రాహుల్ గాంధీతో భేటీ అనంతరం షర్మిల కారులో వెళుతుండగా మీడియా పలకరించింది. ఈ సమావేశంలో ఎప్పటిలా సాధారణ సమీక్ష జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఏపీ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు చెప్పారు. రాహుల్ గాంధీతో భేటీలో షర్మిలతో పాటు ఆమె భర్త అనిల్ కుమార్ కూడా పాల్గొన్నారు.

# నెరవేరిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని హామీ

మొదటి పేజి తరువాయి

3,532 కిలోమీటర్ల మేర ఉండనుంది. దీనిని రూట్ కిలోమీటర్లుగా పేర్కొంటారు. ఇక డబుల్‌లైన్, త్రిబుల్ లైన్ తదితరాలు అన్నీ కలిపితే ట్రాక్ 6,454 కి.మీ. మేర ఉంటుంది. కొత్త జోన్‌లో అధికారిక కార్యకలాపాలు జూన్ ఒకటి నుంచి మొదలుకానుండగా, దీనికి సంబంధించి రైల్వే అధికారులు ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు. సరిహద్దులు, ఉద్యోగులు, స్టేషన్లు.. తదితరాలన్నింటినీ ఖరారు చేస్తున్నారు. కొత్త జోన్ మ్యాప్ రూపకల్పన కూడా తుది దశలో ఉంది. ఇప్పటి వరకు దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఉన్న విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు ఈ కొత్త జోన్‌లోకి వస్తాయి. తూర్పుకోస్తా రైల్వే జోన్‌లో వాల్తేరు డివిజన్ ఉండగా, దీని స్థానంలో కొత్తగా విశాఖపట్నం డివిజన్ ఏర్పాటు చేశారు. ఇది కూడా కొత్త జోన్‌లోకి వస్తుంది. దీంతో మొత్తం నాలుగు డివిజన్లతో దక్షిణ కోస్తా జోన్ ఉంటుంది.

మొత్తం 385 స్టేషన్లు ఈ జోన్‌లోకి వస్తాయి. నాలుగు డివిజన్లలో కలిపి 62 వేల మంది ఉద్యోగులు కొత్త జోన్‌లో పనిచేస్తారు. వీరే కాకుండా.. జోన్ ప్రధాన కార్యాలయం ఉండే విశాఖలో 128 మంది గెజిటెడ్ అధికారులు, 1,100 మంది నాన్‌గెజిటెడ్ అధికారులు ఉంటారు. రూ.15,500 కోట్ల ఆదాయం. ఈ జోన్ పరిధిలో ఏటా 100 మిలియన్ టన్నుల సరకు రవాణా జరగనుంది. రాష్ట్రంలో ఉన్న పోర్టులు, పరిశ్రమల ద్వారా సరకు రవాణా మరింత పెరిగే అవకాశం ఉంటుంది. సరకు రవాణా, ప్రయాణికుల ద్వారా ఏటా రూ.15,500 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా.

జూన్ ఒకటి నుంచి ఏం జరుగుతుంది..

దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుపై ఈ నెల 5న రైల్వేశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. జూన్ ఒకటి నుంచి జోన్ ప్రారంభమవుతుందని అందులో పేర్కొంది. గత ఏడాది అక్టోబరులో విశాఖలోని వీఎంఆర్‌డీఏ డెక్ భవనాన్ని జోన్ తాత్కాలిక కార్యాలయానికి కేటాయించారు. జోనల్ మేనేజర్, కొందరు ఉన్నతాధికారులను నియమించారు. దీంతో గత ఏడాది డిసెంబరు నుంచి అనధికారికంగా కార్యకలాపాలు మొదలయ్యాయి. జూన్ ఒకటి నుంచి కొత్త జోన్ కార్యకలాపాలు అధికారికంగా ఆరంభం కానున్నాయి. ఇప్పటివరకు విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్ రైల్వే మేనేజర్లు (డీఆర్‌ఎంలు) సికింద్రాబాద్‌లో ఉండే దక్షిణ మధ్య రైల్వే జీఎంకు నిత్యం రిపోర్ట్ చేస్తున్నారు. వాల్తేరు డీఆర్‌ఎం భువనేశ్వర్‌లో ఉండే తూర్పుకోస్తా రైల్వే జీఎంకు రిపోర్ట్ చేస్తున్నారు. జూన్ ఒకటి నుంచి విజయవాడ, గుంటూరు, గుంతకల్లు, విశాఖపట్నం డీఆర్‌ఎంలు.. విశాఖలో ఉండే దక్షిణ కోస్తా జీఎంకు నిత్యం రిపోర్ట్ చేస్తారు. నాలుగు డివిజన్లలో జరిగే భద్రతాపరమైన పనులు, రైళ్ల రాకపోకలు, ఆలస్యంగా నడిచే రైళ్ల వివరాలు.. తదితరాలన్నీ కొత్త జీఎంకు తెలియజేస్తారు. ఈ నాలుగు డివిజన్లకు సంబంధించిన నిర్ణయాలన్నీ దక్షిణ కోస్తా జోన్ జీఎం ఆదేశానుసారం అమలు చేయనున్నారు.

# హైదరాబాద్ ఒక టెక్ మెట్రోపాలిస్

ఏఐ, క్లౌడ్‌కంప్యూటింగ్, హైపర్‌స్కేల్ డేటా సెంటర్ మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్రం గణనీయంగా ముందుకు వెళ్తోందని పేర్కొంది. హైదరాబాద్ ఒక టెక్ మెట్రోపాలిస్‌గా మారిందని.. హైటెక్‌సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ ప్రాంతాలు అగ్రశ్రేణి ప్రతిభను ఆకర్షించే ప్రపంచస్థాయి వసతులతో కూడిన క్యాంపస్‌లుగా మారాయని తెలిపింది. ప్రభుత్వం తీసుకుంటున్న విధానపరమైన నిర్ణయాలతో భారీగా పెట్టుబడులు వస్తున్నాయని వివరించింది. తెలంగాణ డేటాసెంటర్లు, ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ రంగాలు దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తున్న విధానంపై అసోచామ్, పీడబ్ల్యూసీ సంయుక్తంగా నివేదిక విడుదల చేశాయి. ప్రత్యేక ఏఐ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి పరిశ్రమలతో ఒప్పందం చేసుకోవాలని, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలని ఈ నివేదిక సూచించింది.

ముఖ్యాంశాలు, సూచనలు.. ఐటీ కారిడార్‌లో పెద్దఎత్తున డేటా సెంటర్లతో పురపాలక ఆదాయం 15% పెరిగింది. విదేశీ పెట్టుబడులు ఆర్థిక స్థిరత్వాన్ని పెంచాయి. భూమి కేటాయింపులు, సబ్సిడీల కన్నా వీటి ఏర్పాటుతో దీర్ఘకాలిక ఆర్థిక లాభాలు ఎక్కువ. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాలతో హైదరాబాద్ దేశంలోనే అత్యంత ముఖ్యమైన ఐటీ హబ్‌లలో ఒకటిగా నిలిచింది. పరిశ్రమలకు 24 గంటల నిరంతర విద్యుత్తు సానుకూలాంశం. రాష్ట్రం అగ్రశ్రేణి విద్యాసంస్థల కేంద్రంగా ఉంది. యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీ, ఏఐకేఏఎం, గ్లోబల్ ఏఐ ఇన్నోవేషన్ హబ్ సంస్థలు ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా ఇంజినీరింగ్, భవిష్యత్తు సాంకేతికలకు అనుగుణంగా నిపుణులను తీర్చిదిద్దుతున్నాయి. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్ వంటి ద్వితీయ, తృతీయశ్రేణి నగరాలకు ఐటీ విప్లవాన్ని విస్తరించడంతో రాజధాని వెలుపలా ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి. 2023-24తో పోలిస్తే ఐటీ ఎగుమతులు 16.6% వృద్ధితో 2024-25 నాటికి రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఐటీ ఉద్యోగుల సంఖ్య 9.39 లక్షలకు చేరింది. హైదరాబాద్ 1,500 కన్నా ఎక్కువ ఐటీ, ఐటీఈఎస్ కంపెనీలకు కేంద్రంగా ఉంది. దేశవ్యాప్తంగా జీసీసీల్లో 20 శాతానికి పైగా ఇక్కడే ఉన్నాయి. రెండేళ్లలో తెలంగాణ వివిధ రంగాల్లో పెట్టుబడులను, ప్రధాన జీసీసీలను ఆకర్షించింది. గత ఏడాది అక్టోబరు నాటికి కొత్తగా 40 జీసీసీలు హైదరాబాద్‌కి వచ్చాయి. ఇది దేశంలోనే అత్యధికం.

మూడంచెల వ్యూహం.. 2025-26: ఐటీ, డేటాసెంటర్ పెట్టుబడుల్లో వేగం పెంచేందుకు అనుమతులు, భూకేటాయింపు ప్రక్రియ వేగం చేయాలి. పరిశ్రమల భాగస్వామ్యంతో క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ ఇన్‌ఫ్రాలో యువతకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. 2027-28: ట్రాన్స్‌మిషన్ నష్టాలు, భూసేకరణ వ్యయం తగ్గించేందుకు మాడ్యులర్ డేటా సెంటర్లు నిర్మించాలి. 2029-30: ఏఐ పరిశోధనలను వాణిజ్య కార్యకలాపాల్లోకి తీసుకువచ్చేందుకు టీహబ్ వంటి కేంద్రాలను విస్తరించడం ద్వారా స్టార్టప్‌లు, విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య సహకారం పెంచాలి. ఏకీకృత జాతీయ విధానం ద్వారా విద్యుత్తు, టెలికాం, పర్యావరణం, మున్సిపల్ అనుమతులు ఒకేచోట అందించాలి.

## యూనిఫైడ్ కార్డ్ రూపొందించాలి

# సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు...

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో ఉండేలా 'సమగ్ర సంక్షేమ కార్డును (యూనిఫైడ్ కార్డ్ ) రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డ్ ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలని సూచించారు. తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని... అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తదితర ఉన్నతాధికారుల సమీక్షలో సీఎం ఈ విషయాన్ని ప్రత్యేకంగా చర్చించారు.సమగ్ర సంక్షేమ కార్డ్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకేచోట అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందన్నారు. నిజమైన అర్హులకు పథకాలు మరింత ఖచ్చితంగా చేరుతాయన్నారు. అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

ప్రత్యేక యునిక్ ఐడెంటీటీ నంబర్ ఇచ్చేలా ఆలోచన

'ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. టెక్నాలజీపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ ప్రభుత్వ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు. ఈ కార్డ్‌లో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, ఇన్సూరెన్స్ పథకాలు, ప్రభుత్వం తీసుకువస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను కూడా ఈ కార్డ్‌కు అనుసంధానించాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## ట్రబుల్ షూటర్ నుంచి కింగ్ మేకర్..

# ఇప్పుడు కింగ్.. డీకే ప్రస్థానం ఇదే

మొదటి పేజి తరువాయి

కర్ణాటక నూతన సారథిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. 28న (గురువారం) ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కార్యాలయానికి సమర్పించారు. దీంతో డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధమైంది. అయితే ఈ స్థాయికి చేరడానికి ఆయన ప్రయాణం పూలపాన్పు కాదు. 1980లలో విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించిన శివకుమార్, 1989లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా, ఇప్పటివరకు ఎనిమిదిసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై 'అపజయం ఎరుగని నేత'గా తన పట్టు నిలుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి కష్టకాలం వచ్చిన ప్రతీసారీ డీకే శివకుమార్ ముందుండి సమస్యలను పరిష్కరించేవారు. అందుకే ఆయనకు పార్టీలో 'ట్రబుల్ షూటర్' అనే పేరు స్థిరపడింది. అయితే, ఆయన రాజకీయ జీవితంలో అత్యంత కఠినమైన దశ కూడా ఎదురైంది. మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆయనను అరెస్ట్ చేయడంతో సుమారు 50 రోజులు తిహార్ జైలులో గడపాల్సి వచ్చింది. "బీజేపీలో చేరండి, లేదంటే జైలుకు వెళ్లండి అని నాకు రెండు దారులు చూపారు. నేను జైలుకే వెళ్లాను" అని శివకుమార్ ఆ రోజులను పలు సందర్భాల్లో గుర్తుచేసుకున్నారు. ఆయన జైలులో ఉన్నప్పుడు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ స్వయంగా వెళ్లి పరామర్శించడం అప్పట్లో రాజకీయంగా సంచలనం సృష్టించింది. జైలు నుంచి బయటకు వచ్చాక మరింత బలపడిన శివకుమార్, కేపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో అహర్నిశలు శ్రమించారు. సిద్ధరామయ్య ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా, బెంగళూరు నగర అభివృద్ధి శాఖ మంత్రిగా కాంగ్రెస్ ప్రకటించిన ఐదు గ్యారెంటీల అమలులో కీలక పాత్ర పోషించారు. అంతకుముందు, ఆయన ఇంధన శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలోనే ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పార్కులలో ఒకటైన పావగడ సోలార్ పార్క్ రూపుదిద్దుకుంది. ఇప్పుడు, ఎన్నో సవాళ్లు, రాజకీయ అడ్డంకులను అధిగమించి, పార్టీ అధిష్టానం ఆశీస్సులతో దశాబ్దాల తన కలను సాకారం చేసుకుంటూ కర్ణాటక ముఖ్యమంత్రిగా పాలనా పగ్గాలు చేపట్టనున్నారు.

## దేశానికి రుతుపవనాల షాక్..

# ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం!

ఢిల్లీ: ఈ ఏడాది దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తన తాజా నివేదికలో వెల్లడించింది. 2026 రుతుపవనాలకు సంబంధించి విడుదల చేసిన దీర్ఘకాలిక అంచనాల ప్రకారం, జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో వర్షపాతం దీర్ఘకాల సగటు (ఎల్‌పీఏ)లో కేవలం 90 శాతానికి పరిమితం కావొచ్చని తెలిపింది. ఈ అంచనాల్లో 4 శాతం అటూఇటూగా మార్పులు ఉండొచ్చని పేర్కొంది. దీంతో ఈసారి వర్షపాతం 'సాధారణం కంటే తక్కువ' కేటగిరీలోకి వస్తుందని, ఇది వ్యవసాయ రంగం, జలవనరులు, దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ అంచనాలకు ప్రధాన కారణంగా పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న ఎల్ నినో పరిస్థితులను ఐఎండీ పేర్కొంది. ఎల్ నినో సాధారణంగా రుతుపవన వ్యవస్థను బలహీనపరుస్తుంది. మరోవైపు, రుతుపవనాలకు మేలు చేసే ఇండియన్ ఓషన్ డైపోల్ (ఐఓడీ) ప్రస్తుతం తటస్థంగా ఉందని, రుతుపవన కాలంలో కూడా అలాగే కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో, ఈ సీజన్‌లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యేందుకు 84 శాతం అవకాశం ఉందని ఐఎండీ స్పష్టం చేసింది. ఇటీవలి సంవత్సరాలలో ఇది అత్యంత బలహీనమైన రుతుపవన సీజన్లలో ఒకటిగా నిలిచిపోయే ప్రమాదం ఉంది. ప్రాంతాల వారీగా చూస్తే.. దేశంలోని అధిక వర్షాధార వ్యవసాయ ప్రాంతాలు ఉండే 'మాన్‌సూన్ కోర్ జోన్'లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉంటుందని అంచనా వేశారు. ఈశాన్య భారతంలో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉండగా, వాయువ్య, మధ్య, దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలో లోటు వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ తెలిపింది. అయితే, వాయువ్య, ఈశాన్య, తూర్పు భారతంలోని కొన్ని ప్రాంతాలతో పాటు దక్షిణ ద్వీపకల్పంలోని తూర్పు భాగాలలో అక్కడక్కడా సాధారణం నుంచి అధిక వర్షపాతం కురవవచ్చని పేర్కొంది. ఇక, జూన్ నెలకు సంబంధించి దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ హెచ్చరించింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, బీహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, గుజరాత్ వంటి పలు రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువ వడగాడ్పులు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నీటి యాజమాన్య పద్ధతులు, కరవును తట్టుకునే విత్తనాల ఎంపిక వంటి ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సలహా ఇచ్చింది. జులై నెలకు సంబంధించిన పూర్తిస్థాయి అంచనాలను జూన్ చివరి వారంలో విడుదల చేయనున్నట్లు ఐఎండీ వెల్లడించింది.

# కాలుష్య రహిత గోదావరి పుష్కరాలపై ప్రణాళిక

అమరావతి: గోదావరి పరివాహక ప్రాంతంలోని ఆరు జిల్లాల పరిధిలో పుష్కరాల నిర్వహణ నిమిత్తం 262 పుష్కర పంచాయతీలను గుర్తించారు.పుష్కరాల నిర్వహణ నిమిత్తం ఆరు జిల్లాల పరిధిలో గుర్తించిన 262 పంచాయతీలను మురుగురహితంగా తీర్చిదిద్దడంతోపాటు గోదావరి నదిలో కాలుష్య కారక వ్యర్థాల విడుదలను నిలువరించేందుకు నిరంతర పర్యవేక్షణా వ్యవస్థలు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. కాలుష్యరహిత గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం 'స్వచ్ఛ గోదావరి -- పవిత్ర పుష్కరాలు' పేరిట రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. పుష్కరాల నిర్వహణ నిమిత్తం ఆరు జిల్లాల పరిధిలో గుర్తించిన 262 పంచాయతీలను మురుగురహితంగా తీర్చిదిద్దడంతోపాటు గోదావరి నదిలో కాలుష్య కారక వ్యర్థాల విడుదలను నిలువరించేందుకు నిరంతర పర్యవేక్షణా వ్యవస్థలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో మురుగు నిర్వహణతోపాటు పారిశ్రామిక కాలుష్య పర్యవేక్షణకు ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్ రూం ఏర్పాటు చేసి, నిరంతర ప్రత్యక్ష పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. పర్యవేక్షణ బాధ్యతను ప్రధాన నదుల కాలుష్య నివారణకు ఏర్పాటు చేసిన అత్యున్నత స్థాయి టాస్క్ ఫోర్స్ కి అప్పగించనున్నట్టు స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో చేపట్టాల్సిన మురుగు నివారణా చర్యలపై అధికారులకు పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అందుకోసం అవసరం అయితే వీబీ జీ రాం జీ, స్వచ్ఛాంధ్ర, కాలుష్య నియంత్రణ మండలి నిధులను కూడా వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.

## గ్రామాల్లో మ్యాజిక్ డ్రెయిన్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్ నిర్మాణం

గోదావరి పరివాహక ప్రాంతంలోని ఆరు జిల్లాల పరిధిలో పుష్కరాల నిర్వహణ నిమిత్తం 262 పుష్కర పంచాయతీలను గుర్తించారు. ఉప ముఖ్యమంత్రి వారి కార్యాలయ అధికారులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, అటవీ, పర్యావరణ శాఖల ముఖ్యకార్యదర్శి, కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శుల సమన్వయ సమావేశం నిర్వహించి 262 పంచాయతీలను పుష్కరాల నాటికి మురుగు విడుదల రహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ?ప్రతి రోజూ గోదావరిలో గ్రామీణ ప్రాంతాల మురుగు 8.38 మిలియన్ లీటర్లు కలుస్తున్నట్లు గుర్తించారు. ఈ మురుగు నిర్వహణకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గృహ వినియోగ మురుగు నీటి నియంత్రణ, నిర్వహణ కోసం వీబీ జీ రాం జీ పథకం కింద మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. బ్లాక్ వాటర్ నిర్వహణ కోసం సామాజిక ఇంకుడు గుంతల తరహా నిర్మాణాలు, ఇండివిద్యువల్ హౌస్ హోల్డ్ ట్విన్ పిట్స్ చేపట్టాలని తెలిపారు. కాలువలు, డ్రెయిన్ల ద్వారా మురుగు నేరుగా గోదావరి నదిలోకి విడుదల కాకుండా పంచాయతీ సిబ్బందితో నిరంతర పర్యవేక్షణా బృందాలు ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు.

## జూన్ 3న నకిరేకల్ లో నిర్వహించే టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభకు జర్నలిస్టులు తరలిరావాలి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.మే 29. (లోకల్ గైడ్)నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జూన్ 3వ తేదీన నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘం నల్లగొండ డివిజన్ అధ్యక్షుడు జిల్లా యాదయ్య, ప్రధాన కార్యదర్శి కత్తుల యాదగిరి లు పిలుపునిచ్చారు.పట్టణంలో నిర్వహించిన టీయూడబ్ల్యూజే సమావేశంలో వారు మాట్లాడుతూ నల్లగొండ డివిజన్‌లో చేపట్టిన సభ్యత్వ నమోదు ప్రచారానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,చిన్న పత్రికల జర్నలిస్టులు,ఫోటో జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టుల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందన్నారు.జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలం, గృహ నిర్మాణం, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు అందేలా యూనియన్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి ఈ జిల్లా మహాసభ వేదిక కానుందని ఈ మాసభకు మహాసభకు నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం, తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి,టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రామ నారాయణ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.ప్రభాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు.సమావేశంలో సంఘం నాయకులు చింత యాదగిరి, తెల్గమళ్ల దశరథ్, బోగారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.అనంతరం సంఘం సభ్యత్వం అందజేశారు.

## ప్రతి నెల చివరి శనివారం దివ్యాంగులకు వయోవృద్ధులకు ప్రత్యేక ప్రజావాణి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మే 29 (లోకల్ గైడ్).ప్రతినెల చివరి శనివారం మే 30 నాడు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 వరకు మాత్రమే ప్రత్యేక ప్రజావాణి దివ్యాంగులకు మరియు వయోవృద్ధులకు నిర్వహిస్తున్నటువంటి ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జిల్లా సంక్షేమ అధికారిని కె.వి కృష్ణ వేణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యక్రమం మహిళా సంక్షేమ వారోత్సవాలలో భాగంగా దివ్యాంగుల కొరకు , వయోవృద్ధుల కొరకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఇట్టి అవకాశాన్ని జిల్లాలోని వయోవృద్ధులు దివ్యాంగులు వినియోగించుకోవాలని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మహాత్మా గాంధీ యూనివర్సిటీలో అక్రమ ఔట్సోర్సింగ్ నియామకాలపై విచారణ జరిపించాలి.

### తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్‌కు ఎంజియు విద్యార్థి సంఘం నాయకుడు బి ఆర్ ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు వాడపల్లి నవీన్ ఫిర్యాదు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మే 29. (లోకల్ గైడ్)మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఇటీవల చేపట్టిన ఔట్సోర్సింగ్ నియామకాల్లో భారీ అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ యూనివర్సిటీ విద్యార్థి సంఘ నాయకులు నేడు హైదరాబాద్‌లో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ జిట్టా బాలకృష్ణ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ, యూనివర్సిటీలో నిర్వహించిన ఔట్సోర్సింగ్ నియామకాలు పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని తెలిపారు.రోస్టర్ రిజర్వేషన్ విధానం పాటించకుండా, పత్రిక ప్రకటనలు సరైన విధంగా ఇవ్వకుండా, అర్హులైన నిరుద్యోగులకు అవకాశం లేకుండా నియామకాలు చేపట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ అంశంపై యూనివర్సిటీ వీసీ మరియు రిజిస్ట్రార్‌కు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా అధికారులు స్పందించకపోవడంతో ఉన్నత విద్యా మండలి చైర్మన్‌ను కలిసి పూర్తి వివరాలు తెలియజేసినట్లు పేర్కొన్నారు.విద్యార్థి సంఘ నాయకుడు వాడపల్లి నవీన్ మాట్లాడుతూ, గతంలో నవీన్ మిట్టల్ వైస్ ఛాన్సలర్‌గా ఉన్న సమయంలో కూడా 33 మంది డైలీ వేజ్ ఉద్యోగులను రోస్టర్ రిజర్వేషన్, పత్రిక ప్రకటనలు లేకుండా అక్రమంగా నియమించారని తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన నియామకాలలో కూడా నిరుద్యోగుల వద్ద లక్షల రూపాయలు వసూలు చేసి 100కు పైగా అక్రమ నియామకాలు జరిగాయని ఆరోపించారు.అక్రమాలకు పాల్పడిన ఏజెన్సీపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఆ ఏజెన్సీకి యూనివర్సిటీ , ఇతర ప్రభుత్వ సంస్థల్లో పనులు ఇవ్వకుండా బ్లాక్‌లిస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరిగిన నియామకాలను పూర్తిగా రద్దు చేసి, తిరిగి పారదర్శకంగా నోటిఫికేషన్ విడుదల చేసి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించి నాణ్యత కలిగిన విద్యావంతులను ఎంపిక చేయాలని కోరారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ జిట్టా బాలకృష్ణ రెడ్డి విద్యార్థుల ఫిర్యాదులను స్వీకరించి, ఈ అంశంపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకునేలా యూనివర్సిటీ అధికారులతో చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు విద్యార్థి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు కొమ్ము గణేష్ పోలగొని శివ రాజేష్ యశ్వంత్ రామ్ జితేందర్ సంజీవ నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

### ఉప్పల్ లో ఉపాధి హామీ కూలీలతో

### క్షేత్రస్థాయిలో సౌకర్యాల గురించి ఆరా తీసిన కలెక్టర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే29(లోకల్ గైడ్ న్యూస్:హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ (ఈజీఎస్) పనులను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శుక్రవారం పరిశీలించారు.ఉపాధి హామీ పనులకు ప్రతిరోజు ఎంతమంది కూలీలు వస్తున్నారని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పని ప్రదేశం వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలతో క్షేత్రస్థాయిలో కల్పిస్తున్న సౌకర్యాలను గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఉపాధి హామీ పనులకు క్రమం తప్పకుండా వస్తున్నారా అని, మహిళలను స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారా అని, రుణాలు తీసుకుంటే సకాలంలో కడుతున్నారా అని కలెక్టర్ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. ఈజీఎస్ పనులు చేస్తుండగా ఫోటోలు దిగే సమయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఫార్మ్ పాండ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఉపాధి హామీ పనులకు 480 మంది కూలీలు హాజరవ్వడంపై, ఉపాధి హామీ కూలీలకు సౌకర్యవంతంగా ఏర్పాటు చేసిన తాగునీరు, టెంట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, తదితర వసతులు కల్పించడం పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులు వేగంగా జరుగుతుండడం పై డిఆర్డిఓ మేన శ్రీను, కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు, ఈజీఎస్ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా ఉప్పల్ గ్రామ సర్పంచ్ రమా, తహసిల్దార్ సురేష్ కుమార్, ఈజిఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మౌలిక వసతులను కల్పించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

### గూడూరు, కమలాపూర్ లోని రెండు పడక గదుల ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే29(లోకల్ గైడ్ న్యూస్):రెండు పడక గదుల ఇళ్ల సముదాయంలో తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ , తదితర మౌలిక వసతులను కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు, కమలాపూర్ లలో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్ల సముదాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు పడక గదుల ఇళ్లకు సంబంధించి మరమ్మతులు పనులు త్వరగా పూర్తి చేయాలని, లబ్ధిదారులకు త్వరగా పంపిణీ చేసే విధంగా మౌలిక వసతులను కల్పించాలని అన్నారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా గూడూరు, కమలాపూర్ సర్పంచ్ లు వనజ, సతీష్, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ నాయక్, డిఆర్డీఓ మేన శ్రీను, ఎంపీడీవో బాబు, తహసీల్దార్ సురేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ సిబ్బందికి కనీస సౌకర్యాలు కల్పించాలి

### ప్రజల ఆరోగ్యం కోసం 24 గంటలు సేవలు చేస్తున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలి : న్యూ డెమోక్రసీ



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో కొన్ని సంవత్సరాలుగా అంబులెన్స్‌లలో పనిచేస్తున్న సిబ్బందికి కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న అంబులెన్స్ సిబ్బంది సమస్యలపై సర్వే నిర్వహించి వారి కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలంలో ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించడంలో అంబులెన్స్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అడవులు, కొండలు, వాగులు దాటి అనారోగ్యంతో ఉన్న ప్రజలను ఆసుపత్రులకు తరలిస్తూ నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ, వారికి కనీస సౌకర్యాలు కూడా లేవని విమర్శించారు. ముఖ్యంగా మహిళా సిబ్బందికి ప్రత్యేక టాయిలెట్లు, విశ్రాంతి గదులు లేకపోవడం దురదృష్టకరమన్నారు. భోజనం చేయడానికి, విశ్రాంతి తీసుకోవడానికి కూడా సరైన హాలు లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలను కాపాడుతున్న అంబులెన్స్ సిబ్బందిపై ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. 8 గంటల పని విధానాన్ని అమలు చేయాల్సిన ప్రభుత్వం 24 గంటలపాటు విధులు నిర్వహింపజేస్తోందన్నారు. 16 శాతం ఉన్న ఇంక్రిమెంట్లను 10 శాతానికి తగ్గించారని, పీఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రయోజనాలను కూడా తగ్గిస్తున్నారని విమర్శించారు. యాక్సిడెంట్లు, కోవిడ్ పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ సమస్యలు వంటి ప్రమాదకర పరిస్థితుల్లోనూ అంబులెన్స్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే లక్షలాది మందికి ప్రాణరక్షణ సేవలు అందించారని గుర్తు చేశారు. త్వరలో వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతాల్లో మరింత ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ప్రభుత్వ ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని అంబులెన్స్ సిబ్బందికి ప్రత్యేక విశ్రాంతి గదులు, టాయిలెట్లు, ఇతర కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్ చేసింది.

## చర్ల మండల ప్రజల దాహార్తిని తీర్చేందుకు 8 బోర్ల ప్రారంభం

### వద్దిరాజు రవిచంద్ర మంజూరు చేసిన బోర్ల ప్రారంభోత్సవం చేసిన బీఆర్ఎస్ నాయకులు

భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండల ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ఎంపీ నిధుల నుంచి సుమారు రూ.12 లక్షలతో 8 బోర్లకు నిధులు మంజూరు చేశారు. మొదటి విడతలో చర్ల మండలంలోని 8 గ్రామ పంచాయతీలలో బోర్ల తవ్వక పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కుదునూరు గ్రామంలో స్థానిక సర్పంచ్ కుంజ కమల, ఉప సర్పంచ్ సిద్ధి కిరణ్ చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి బోరు పనులను ప్రారంభించారు. అనంతరం ఆర్.కొత్తగూడెం ఎస్సీ కాలనీలో సర్పంచ్ తురం రవి, గొర్ల రాజబాబు, కూరపాటి వీర్రాజు బోరు పనులను ప్రారంభించారు. తిప్పాపురం పంచాయతీలో కారం కన్నారావు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎండాకాలంలో తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని బోర్లు మంజూరు చేసిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్, డివిజన్ నాయకులు నాతని రాము, యువజన నాయకులు కాకి అనిల్, తడికల బుల్లేబాయ్, స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శీల హఠాన్మరణం

### ప్రముఖుల దిగ్భ్రాంతి ...సంతాపం



నారాయణపేట మే 29: నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శీల చంద్ర శేఖర్ రెడ్డి శుక్రవారం మధ్యా హ్నం హఠాన్మరణం చెందా రు.చిన్న నాటి నుంచి చంద్ర శేఖర్ రెడ్డి కరుడుగట్టిన ఆర్ ఎస్ ఎస్, బిజెపి కార్యకర్తగా ఉండి 2009 లో తెలంగాణ ఉద్యమ సమయంలో అప్ప టి టి ఆర్ ఎస్ లో చేరి మున్సిపల్ ఎన్నికల్లో 6వ వార్డు నుంచి కౌన్సిలర్ గా ఎన్నికయ్యారు.అప్పుడు కాంగ్రెస్,బిజెపి లకు సంపూర్ణ మెజారిటీ లేక పోవడంతో కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చి మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.మృదు స్వభావంతోప్రజా సమస్యలు తీర్చుకుంటూ అందరి మనసులు గెలుచుకున్నా రు.అలాంటి శీల చంద్రశేఖర్ రెడ్డి హఠాన్మరణం చెంద డంతో దిగ్భ్రాంతికి గుర య్యారు.బిజెపి,బి ఆర్ ఎస్,కాంగ్రెస్ నాయకు లు,స్నేహ మిత్రమండలి సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు.

## డా.లక్ష్మణ్ ను సన్మానించిన రఘు రామయ్య గౌడ్



నారాయణపేట మే 29:రాజ్యసభ హౌస్ కమిటీ చెర్మెన్ గా నియమితులైన ఓ బి సి మోర్చా జాతీయ అధ్యక్షులు ,రాజ్యసభ సభ్యులు డా" కె లక్ష్మణ్ ను శుక్రవారం హైదరాబాద్ లోని వారి నివాసంలో ఓ బి సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అనంద్ గౌడ్ నూతన కమిటీ సభ్యులతో కలసి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.రఘు రామయ్య గౌడ్ సన్మానించారు.ఈ సందర్భంగా డా.లక్ష్మణ్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి వికాసమే ధ్యేయంగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## మక్తల్ ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన రాజు



నారాయణపేట మే 29:మక్తల్ పోలీస్ స్టేషన్ ఎస్ ఎచ్ ఓ గా ఎస్ఐ పి. రాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఇతను ఇంతకు ముందు దామరగిద్ద ఎస్సైగా బాధ్యతలు నిర్వహించి మక్తల్ ఎస్సైగా బదిలీ అయ్యారు. ఇంతకు ముందు మక్తల్ ఎస్సైగా విధులు నిర్వహించిన భాగ్యలక్ష్మి రెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయానికి వి ఆర్ గా బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై రాజు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ను ఎస్పీ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్పీ నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలియజేసి, మండల ప్రజలకు ఎల్లప్పు డూ అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధా న్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ స్నేహపూర్వక పోలీ సింగ్ అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాం టి సమస్యలైనా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తెలి యజేయాలని సూచించారు.గ్రామాల్లో అక్రమ కార్యక లాపాలు, మత్తు పదార్థాల వినియోగం, పేకాట, గంజా యి రవాణా, ట్రాఫిక్ నిబం ధనల ఉల్లంఘనలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు. మహిళల భద్రత కు ప్రత్యేక చర్యలు తీసుకుం టామని, యువత చట్టవి రుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ తెలిపారు.

## పొలంపల్లిలో రాజ్యసభ నిధులతో సీ సీ రోడ్డుపనులు ప్రారంభం

### -సర్పంచ్ దారావత్ హేమలత బాలాజీ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మే 29 : కారేపల్లి మండలం పొలంపల్లి గ్రామ పంచాయతీ లో నూతన సీ సీ రోడ్స్ రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుక చౌదరి రాజ్యసభ నిధులతో శ్రీకారం చుట్టడం తో గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ హేమలత బాలాజీ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కీ ఎల్లప్పుడూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది అనీ, గ్రామ ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చెప్పడతామని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ప్రజలు , నాయకులు, కార్యకర్తలు కేంద్రమంత్రి రేణుక చౌదరి కీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి మోహన్,పాలకవర్గం సభ్యులు, ఉపసర్పంచ్ గుగులోత్ సర్వన్, మాజీ సర్పంచ్ దారావత్ భద్రు నాయక్, అలెం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భూక్యా భద్రు, వినాయక్, ప్రభాకర్, మునీరం, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోత్ నవీన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యూవత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం: టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు




నారాయణపేట మే 29:ప్రజల సహకారంతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యమని నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లుఅన్నారు.శుక్రవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయ ణపేట జిల్లా వ్యాప్తంగా మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని నారాయణపేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా నారాయ ణపేట జిల్లా కేంద్రంలో ఈగల్ ఫోర్స్ టీంతో కలిసి ప్రత్యేక శిక్షణ పొందిన నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలం "విక్కి" సహాయంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. బస్ స్టాండ్ పరిసర ప్రాంతాలు, పాన్ షాపులు, రెస్టారెంట్లు, అనుమానాస్పద ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టామని తెలిపారు.మత్తు పదార్థాల రవాణా, నిల్వ, విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారని ఎస్ఐ పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు సమాజాన్ని నాశనం చేస్తు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలు ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలనువినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా, రవాణా చేస్తున్నా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్-100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపా రు.ఈ తనిఖీల్లో నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పీసీ పరమేశ్, ఈగల్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలుకు చర్యలు కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట మే 29:వర్షానికి తడిసిన మొలకెత్తిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక తెలిపారు. జిల్లాలోని ఆయా ప్రాంతాలలో వర్షాలు కురియుగా తడిసిన వరి ధాన్యం వివరాలను జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. దామరగిద్ద మండలం గత్ప గ్రామంలో లారీలు రాక పొలాల్లోనే నిలిచిపోయిన వరి ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి వాటిని ఖరీదు చేయనున్నట్లు తెలిపారు. ఇంకా పొలాలలోనే తడిసిన ధాన్యాన్ని కూడా తీసుకుం టున్నట్లు కలెక్టర్ తెలిపారు. నారాయణపేట జిల్లాలో శుక్రవారం వరకు 17986 రైతుల నుండి 1355 11.980 మెట్రిక్ టన్నుల వరి ధాన్యమును కొనుగోలు చేయడం జరిగినది దీని విలువ 323.73 కోట్ల రూపా యలు దీనిలో ఈరోజు 162 01 వరకు మంది రైతులకు 273.54 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగినది ( 84.50 శాతం) అలాగే మిగతా అమౌంట్ కూడా 48 గంటల్లో రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుంది అదేవిధంగా మన జిల్లాలో అకాల వర్షాలకు దామరగిద్ద మండలంలోని విఠలాపూర్ మరియు అన్న సాగర్ ధాన్యం కొనుగోలు సెంటర్ నందు పాక్షికంగా కొన్ని బ్యాగులు వర్షానికి తరవడం జరిగినది దానిని కూడా వెంటనే రైస్ మిల్లులకు తరలించడం జరిగినది అలాగే మన జిల్లాలో ఇప్పటివరకు 98శాతం ధాన్యం కొనుగోలు పూర్తి అవడం జరిగింది మిగిలిన ధాన్యాన్ని కూడా రెండు రోజుల్లో కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తామనితెలిపారు.

# చెరువు పూడికతీత పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ ఎంపీ కావ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే29(లోకల్ గైడ్ న్యూస్):గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాలపూర్‌లోని ఊర చెరువు సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న పూడికతీత పనులకు స్థానిక శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజుతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, చెరువుల పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలాలు పెరగడంతో పాటు చెరువు సామర్థ్యం పెరిగి వరద ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో గోపాలపూర్ పరిసర ప్రాంతాల్లో ఎదురయ్యే వరద ముంపు సమస్యలను తగ్గించేందుకు ఈ పూడికతీత పనులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం అవసరమని, చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠ్యపుస్తకాల విక్రయానికి బుక్‌షాపుల నుంచి ఇండెంట్ల ఆహ్వానం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మే 29: 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను బుక్‌షాపుల ద్వారా విక్రయించేందుకు ఆసక్తి గల విక్రయదారుల నుంచి ఇండెంట్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఈ. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.పట్టణ, మండల పరిధిలోని పాఠ్యపుస్తక విక్రయదారులు అనుమతి పొందేందుకు మే 30 నుండి జూన్ 5 వరకు జిల్లా విద్యాశాఖాధికారి, సిద్దిపేట జిల్లా గారి పేరున రూ.1,000 డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు తరగతి వారీగా అవసరమైన పాఠ్యపుస్తకాల ఇండెంట్‌ను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలి.గతంలో అనుమతి పొందిన విక్రయదారులు సంబంధిత ప్రొసీడింగ్స్ ప్రతిని జతచేయడంతో పాటు, గత సంవత్సరం మిగిలిన పాఠ్యపుస్తకాల స్టాక్ వివరాలను తరగతి వారీగా సమర్పించాల్సి ఉంటుంది. కొత్తగా అనుమతి కోరే విక్రయదారులు మున్సిపాలిటీ లేదా గ్రామ పంచాయతీ అనుమతి పత్రం, లేబర్ శాఖ అనుమతి, గత ఏడాది సేల్స్ టర్నోవర్ వివరాలు, సేల్స్ ట్యాక్స్ చెల్లింపు రశీదులను జతపరచాలని సూచించారు.సమర్పించే అన్ని పత్రాలు 2026-27 సంవత్సరానికి సంబంధించిన చెల్లుబాటు అయ్యే రశీదులతో ఉండాలని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# జీసీసీ సిబ్బందికి కౌన్సిలింగ్ ద్వారా పారదర్శక బదిలీలు

ప్రభుత్వ నిబంధనల మేరకు 11 మందికి బదిలీలు : ఐటిడిఏ పీవో బీ రాహుల్



భద్రాచలం : లోకల్ గైడ్ : గిరిజన సహకార సంస్థ హైదరాబాద్ జారీ చేసిన 38 జీవో ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన ప్రైమరీ కోపరేటివ్ సొసైటీలలో (జీసీసీ) పనిచేస్తున్న సేల్స్‌మెన్‌లు, ఎంసీడబ్ల్యూ వర్కర్లు, డ్రైవర్లకు ప్రభుత్వ నిబంధనల మేరకు కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేపట్టినట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. శుక్రవారం ఐటిడిఏ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో జీసీసీ అధికారులు, సేల్స్‌మెన్ కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఆయన మాట్లాడారు. జీసీసీ పరిధిలోని ఐదు సొసైటీల డీఆర్ డిపోలలో మొత్తం 28 మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40 శాతం సిబ్బందికి బదిలీలు చేయాల్సి ఉండగా, 11 మందిని బదిలీ చేసినట్లు చెప్పారు. బదిలీల ప్రక్రియలో వికలాంగులు, మెడికల్ సమస్యలు ఉన్న వారికి ప్రాధాన్యత ఇచ్చి కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగులు కేటాయించినట్లు పేర్కొన్నారు. సేల్స్‌మెన్‌లు, ఎంసీడబ్ల్యూ వర్కర్లు, డ్రైవర్లను కలిపి 11 మందికి పారదర్శకంగా, ఎటువంటి పొరపాట్లు లేకుండా వారు కోరుకున్న ప్రాంతాలకు బదిలీలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఎంజీసీసీ సమ్మయ్య, జీసీసీ మేనేజర్లు లక్ష్మాజీ, జయరాజ్, భూషయ్య, అకౌంటెంట్లు ఖయ్యూం, డ్రైవర్లు, సేల్స్‌మెన్‌లు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగ యువతకు 25 రకాల కోర్సుల్లో శిక్షణ -- ఉపాధి అవకాశాల కల్పనకు చర్యలు

జూన్ 1లోగా నిరుద్యోగ యువత వివరాలు పంపాలి : ఐటిడిఏ పీవో బీ రాహుల్



భద్రాచలం : లోకల్ గైడ్ :నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు సెక్టార్ స్కిల్ కౌన్సిలింగ్ ద్వారా 25 రకాల కోర్సుల్లో వృత్తి నైపుణ్య శిక్షణ అందించి, వారికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ తెలిపారు. శుక్రవారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ సమావేశం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎంపీడీవోలతో మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 సెక్టార్లలో 2,500 మంది గిరిజన నిరుద్యోగ యువతకు 90 రోజులపాటు 25 రకాల కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం వారు నేర్చుకున్న కోర్సులను బట్టి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, స్వయం ఉపాధి కోసం ముద్ర రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. భద్రాచలం, కొత్తగూడెం, ఇల్లందు, అశ్వారావుపేట ప్రాంతాల్లో ఈ కోర్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంబ్రాయిడరింగ్, కుట్లు, అల్లికలు, బ్యూటీషియన్ వంటి కోర్సులను మహిళలు ఉన్న ప్రాంతాల్లోనే నేర్చుకునే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పంచాయతీ కార్యదర్శి తన పరిధిలో కనీసం పది మంది నిరుద్యోగ యువతి యువకులను గుర్తించి, వారి పేరు, మొబైల్ నంబర్, ఎంపిక చేసుకున్న కోర్సుతో కూడిన జాబితాను జూన్ 1లోగా సమర్పించాలని ఆదేశించారు. గ్రామాల్లో దండోరా వేయించి యువతకు అవగాహన కల్పించాలని, నిర్లక్ష్యం ప్రదర్శించిన పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూన్ 5 నుండి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. జూన్ 3న న్యూఢిల్లీలో జరగనున్న స్టేట్ జనభాగిదారి కాన్ఫరెన్స్ నేపథ్యంలో, ఐటిడిఏ ఏజెన్సీ పరిధిలోని 19 మండలాల 131 గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల ద్వారా సేకరించిన సమస్యలు, మౌలిక వసతుల అవసరాలు, క్యాస్ట్, ఇన్‌కమ్, పుట్టిన తేదీ, సికిల్ సెల్, ఆధార్, ఎన్ఆర్ఈజీఎస్ తదితర కార్డులకు సంబంధించిన దరఖాస్తులను గ్రామాల వారీగా డాక్యుమెంటేషన్ చేసి సాయంత్రంలోగా ఐటిడిఏ కార్యాలయానికి పంపాలని ఎంపీడీవోలను ఆదేశించారు. జూన్ నెల 12న పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో, అంగన్‌వాడీ పిల్లలను గిరిజన సంక్షేమ శాఖ జీపీఎస్ మరియు ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉద్దీపకం వర్క్‌బుక్ ద్వారా విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపడటంతో జీపీఎస్ పాఠశాలల్లో చేరికలు పెరిగాయని తెలిపారు. ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం, క్రీడా సదుపాయాలు, విద్యా అవకాశాలు కల్పిస్తున్నామని, విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించేలా 12 రకాల క్రీడలకు అవసరమైన సామగ్రి అందిస్తున్నామని చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో గిరిజన కూలీల సంఖ్య పెంచేందుకు ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామాల వారీగా జాబ్ కార్డుల వివరాలు సేకరించి పనుల్లో ఎక్కువ మంది కూలీలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రవి బండారుపల్లికి డాక్టరేట్ ప్రదానం

52 ఏళ్ల వయసులో పీహెచ్‌డీ సాధించి ఆదర్శంగా నిలిచిన విద్యావేత్త




అశ్వాపురం/భద్రాచలం : లోకల్ గైడ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాల మణుగూరు ప్రిన్సిపాల్ రవి బండారుపల్లికి ఒడిశా రాష్ట్రంలోని శ్రీ శ్రీ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ విభాగంలో డాక్టరేట్ (పీహెచ్‌డీ) ప్రదానం చేసినట్లు సహోద్యోగులు తెలిపారు. శుక్రవారం ఒడిశా రాష్ట్రంలోని కటక్‌లో ఉన్న శ్రీ శ్రీ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్ డీ) పట్టా అందజేశారు. "పంట ఉత్పాదకతపై వ్యవసాయ రుణాల ప్రభావం : తెలంగాణలోని ఎంపిక చేసిన జిల్లాలపై ఒక అధ్యయనం" అనే అంశంపై ఆయన పరిశోధన పూర్తి చేశారు.ఫ్యాకల్టీ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గిరిధారి మొహంతా పర్యవేక్షణలో నిర్వహించిన ఈ పరిశోధన తెలంగాణలో వ్యవసాయ రుణాలు పంట ఉత్పాదకతపై చూపుతున్న ప్రభావాన్ని విశ్లేషిస్తూ, విధాన రూపకల్పనకు మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఉపయోగపడే సూచనలు అందించిందని తెలిపారు. 2021లో ఎఫ్ ఎంఎస్-పీ హెచ్ డీ -2021-02-003 రిజిస్ట్రేషన్ నంబర్‌తో పరిశోధక విద్యార్థిగా చేరిన డాక్టర్ రవి, ఉద్యోగ బాధ్యతలతో పాటు వ్యక్తిగత జీవితాన్ని సమతుల్యం చేసుకుంటూ తన డాక్టరేట్ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. 52 ఏళ్ల వయసులో పీహెచ్‌డీ పట్టా సాధించడం ద్వారా "జ్ఞానార్జనకు వయస్సు అడ్డంకి కాదు" అనే విషయాన్ని ఆయన నిరూపించారని సహోద్యోగులు కొనియాడారు. పరిశోధన పట్ల ఆయనకున్న నిబద్ధత, వ్యవసాయ రంగ సమస్యలపై ఉన్న అవగాహన ప్రశంసనీయమని పేర్కొన్నారు. తెలంగాణలో గ్రామీణాభివృద్ధి, ఆర్థిక సమ్మిళితం, పంట ఉత్పాదకత పెంపు అంశాలపై ఆయన పరిశోధన భవిష్యత్తులో ఉపయోగకరంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. "నేర్చుకోండి -- నాయకత్వం వహించండి -- సేవ చేయండి" అనే నినాదంతో ముందుకు సాగుతున్న శ్రీ శ్రీ విశ్వవిద్యాలయం ఈ విద్యా మైలురాయిని సాధించిన డాక్టర్ బండారుపల్లి రవికి అభినందనలు తెలిపారు.

# చేనేత మగ్గాలను పరిశీలించిన కలెక్టర్



నారాయణపేట మే 29:నారాయణ పేట జిల్లా కేంద్రం లోని గాంధీ నగర్ వీధిలో గల చేనేత సహకార సంఘం (లిమిటెడ్ ) కార్యాలయంలో చేనేతే మగ్గాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పరిశీలించారు. ఈ సందర్బంగా చేనేత కార్మికు లు ఏ విధంగా మగ్గాలను నేస్తున్నారు ? వారికి రోజువారీ కూలీ ఎంత చెల్లిస్తున్నారని చేనేత జౌళి శాఖ అధికారి బాబును అడి గి తెలుసుకున్నారు. మగ్గం పై ఓ చేనేత కార్మికురాలు నేస్తున్న కాటన్ చీరను ఆమె పరిశీలించారు. చేనేత కార్మి కుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లాలో ఉన్నటువం టి మొత్తం సంఘాల కు,చేనేత కార్మికులకు ప్రభుత్వం ద్వారా ఏ ఏ పథకాలు అమలు జరుగుతు న్నాయని ఏ డీ ని ప్రశ్నించ గా నేతన్న పొదుపు, నేతన్న భద్రత, నేతన్న భరోసా, క్లస్టర్ డెవలప్మెంట్,స్కీములు ,క్యాష్ క్రెడిట్, వ్యక్తిగత రుణాల మాఫీ చేనేత కార్మికులకు వర్తిస్తుందని ఏ డీ బాబు కలెక్టర్ కు వివరించారు. నేత కార్మికులు చేతితో నేసిన నారాయణపేట కాటన్ చీర ను జిల్లా కలెక్టర్ కొనుగోలు చేశారు.

# అంబులెన్స్ ను ప్రారంభించిన కలెక్టర్



నారాయణపేట మే 29:కోటక్ మహీంద్రా బ్యాంక్ సీ ఎస్ ఆర్ కార్యక్రమం కింద ఇచ్చిన కొత్త అంబులెన్స్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక కలెక్టరేట్ ఆవ రణలో శుక్రవారం ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో కోటక్ బ్యాంకు రీజినల్ హెడ్ శ్యామల ఘంటసాల, సర్కి ల్ మేనేజర్ చందన్ ఫిలిప్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సత్య ప్రసాద్ , బ్రాంచ్ మేనే జర్ రాఘవేంద్ర గౌడ్ పాల్గొన్నారు.


# జీనియస్ రికార్డులో మోక్షిత్ పియానో ప్రదర్శనతో అరుదైన ఘనత

గతంలో గిన్నిస్ బుక్‌లో స్థానం.. ఇప్పుడు మరో అరుదైన ఘనత

గతంలో గిన్నిస్ బుక్‌లో స్థానం.. మరో అరుదైన ఘనత

జీనియస్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకున్న మోక్షిత్

ఏకకాల పియానో సంగీత ప్రదర్శనలో పాల్గొని ప్రపంచ రికార్డులో భాగస్వామ్యం




భద్రాచలం : లోకల్ గైడ్ : కుక్కునూరు మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బాలుడు శెట్టి మోక్షిత్ రిషి నిహార్ మరోసారి తన అసాధారణ ప్రతిభతో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందాడు. ఏకకాల పియానో సంగీత ప్రదర్శనలో పాల్గొని జీనియస్ వరల్డ్ రికార్డ్ సాధనలో భాగస్వామిగా నిలిచి అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న మోక్షిత్ చిన్న వయసులోనే సంగీత రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాడు. వెంకటాపురం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గోపి--మేరీ దంపతుల ద్వితీయ కుమారుడైన మోక్షిత్, ఫిబ్రవరి నెలలో హైదరాబాద్‌లో నిర్వహించిన భారీ సంగీత కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాలకు చెందిన సుమారు 2,000 మంది సంగీత కళాకారులు పాల్గొనగా, ఆ ప్రదర్శన ప్రపంచ రికార్డుగా నమోదైంది. మోక్షిత్ తన పియానో నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నాడు. ఇటీవల హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మ్యూజిక్ స్కూల్ అధినేత అగస్టీన్ దండంగి చేతుల మీదుగా జీనియస్ వరల్డ్ రికార్డ్ ప్రతిభాపత్రాన్ని అందుకున్నాడు. ఇప్పటికే గత ఏడాది గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించిన మోక్షిత్, వరుసగా ప్రపంచ స్థాయి గుర్తింపులు పొందుతూ తన ప్రతిభను చాటుకుంటుండటం విశేషం. సంగీతంపై అంకితభావం, కృషితో ముందుకు సాగుతున్న ఈ బాలుడు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. మోక్షిత్ సాధించిన ఈ ఘనత వెంకటాపురం గ్రామానికే కాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గర్వకారణంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# పెట్రోల్ , డీజిల్ , వంటగ్యాస్ ధరలను కేంద్రం వెంటనే తగ్గించాలి

-సీ పీ ఐ (ఎం ఎల్ ) మాస్ లైన్ ఇల్లందు -ఖమ్మం రహదారి పై రాస్తారోకో

-మండల కార్యదర్శి గుమ్మడి సందీప్




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మే 29 : కేంద్ర ఎన్ డి ఏ బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ తదితర నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని , సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా కారేపల్లి మండలం ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారి ఓసి వద్ద రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. మాస్ లైన్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టీ ఝాన్సీ, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు గుగులోత్ తేజ నాయక్ లు మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల నుండి పేద ప్రజల మీద మధ్యతరగతి ప్రజల మీద పెట్రోలు, డీజీలు, గ్యాస్ నిత్యవసర సరుకులుబస్ ఛార్జీలు, రైల్వే ఛార్జీలు, విమానా చార్జీలు, ఆరోగ్యానికి సంబంధించిన మందులు, కిరాణా,వ్యవసాయ పంటలకు సంబంధించిన ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ వంటి ధరలు పెంచే పేదలు మధ్యతరగతి వర్గాల మీద భారాలు మోపటం నరేంద్ర మోడీ దుర్మార్గమైన పరిపాలనకు నిదర్శనమని విమర్శించారు. విశ్వ గురువుగా చెప్పుకుంటూ ప్రజలను హింసించడం, మానసికంగా వేధించటం ప్రజల జీవితాలలో నరకయాతనగా మార్చటం ఏ మేరకు సమంజసమైనదని ఆయన ప్రశ్నించారు. నరేంద్ర మోడీ బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత స్వదేశీ విదేశీ భవన జాతి కంపెనీల ప్రయోజనాల కోసం లాభాల కోసం పాటుపడుతున్నారని, ప్రజలను గాలికి వదిలేసినారని ఆయన విమర్శించారు . ప్రజలు కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా వ్యతిరేక విధానాల మీద ఉద్యమిస్తుంటే, మతోన్మాదాన్ని, అల్లర్లను రెచ్చగొట్టి ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోకుంటే భవిష్యత్తులో ప్రజల చేత తిరస్కరించబడతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్ , డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు గుగులోత్ తేజ నాయక్, ఎన్ వి రాకేష్ , మండల నాయకులు ధరావత్ సక్రు, అంబటి వెంకటేశ్వర్లు , పి వై ఎల్ గ్రామ కార్యదర్శి బానోత్ మోహన్, గుమ్మడి ఎర్రయ్య, దోమల సీత , గుమ్మడి ముత్తయ్య , గుమ్మడి కిరణ్ , కొడెం రమణ , చింత కవిత , తాటి సుమిత్ర , గుగ్గల రాంబాయి, గుమ్మడి గోపాల్ , జోగ నాగేశ్వరావు , గుమ్మడి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఫలితాల్లో పేటను అగ్రస్థానంలో నిలపాలి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

మంత్రి శ్రీహరి జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తా

కలెక్టర్ ప్రియాంక ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయం

ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి విద్యార్థులను ప్రోత్సహిం చడం అభినందనీయం

రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి



నారాయణపేట మే 29: రాబోయే పరీక్షల్లో నారాయణపేట జిల్లా ను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుపుదామని రాష్ట్ర పాడి పరిశ్రమ, యువజన క్రీడలు, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీని చ్చారు.శుక్రవారం పి ఆర్ టి యు టిఎస్ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2025 -26 పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన జిల్లాలోని ప్రభుత్వ అన్ని యాజమాన్యంలోని ప్రతి పాఠశాల మొదటి, రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థుల ను ఈ ఫలితాలు సాధించు టకు కృషిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపా ధ్యాయ బృందమును మెడ ల్స్,సర్టిఫికెట్, మెమొంటోలు లతో ఘనంగా జిల్లా కేంద్రం లోని అంజన గార్డెన్ లో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులువై.జనార్దన్ రెడ్డి అధ్యక్షతన సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలం గాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మన జిల్లా ముద్దుబిడ్డ తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యాభివృ ద్ధికి కృషి చేయడం జరుగు తుందని అన్నారు. విద్యా శాఖ చాలా కీలకమైన శాఖ అని అందుకే ముఖ్యమంత్రి తన దగ్గరే ఆ శాఖను ఉంచు కొని ఉపాధ్యాయుల పదోన్న తులు, బదిలీలు ఎప్పటిక ప్పుడు చేసేలా చూస్తున్నార ని అన్నారు. ఇప్పటికీ ఉద్యో గ,ఉపాధ్యాయులకు రావల సిన పి.ఆర్.సి, డిఏలు, పెండింగ్ బిల్లులుల వంటి సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తాను అన్నారు. విద్యార్థులు కలె క్టర్, డాక్టర్ అవుతాము అనడమే కాకుండా ఉపాధ్యా యుడుగా పనిచేస్తానని అనుకోవాలని అందుకు ప్రయత్నంచేయాలనీ,ఉపాధ్యాయ వృత్తి చాలా కీలక మైనదని భవిష్యత్తు తరాల ను తయారు చేస్తుందని కొనియాడారు. అదే విధంగా ఈ కార్యక్రమం చాలా అద్భు తమైనదని కితాబు ఇస్తూ జిల్లా కలెక్టర్ పిఆర్టియు ఆధ్వర్యంలో అవార్డు పొందిన ఇద్దరు విద్యార్థుల ఫ్లెక్సీలను తయారుచేసి అన్ని పాఠశాలల్లో పెట్టాలని వాటిని స్ఫూర్తిగా తీసుకొని వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థులు పిఆర్టియు అవార్డు తీసుకోవడానికి ఉత్సాహంతో చదివేలా ప్రేరణ కలిగించాలని సూచించారు. అదేవిధంగా నారాయణపేట జిల్లాకు ప్రత్యేకంగా విద్యా వాలం టీర్లను తీసుకొని రావడానికి కృషి చేస్తానని అన్నారు.కలెక్టర్ శ్రీమతి సిహెచ్ ప్రియాంక మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్ర మాలు చేయడం అభినంద నీయమన్నారు జిల్లాలో విద్యార్థుల నమోదుకు గుణాత్మక విద్యకు ఉపాధ్యా యులు కృషి చేస్తూ ఉండాల ని వారి సమస్యల పరిష్కా రానికి తాను కృషి చేస్తాను అన్నారు జిల్లాలో అక్కడ క్కడ బాల్యవివాహాలు జరుగుతున్నాయని వాటి ఆరికట్టడానికి అందరూ సహకరించాలని అన్నారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లా డుతూ ఒకప్పుడు ఉమ్మడి జిల్లాలో నాలుగైదు పాఠశాల లు 100 శాతం ఫలితాలు సాధిస్తే కేవలం నేడు ఒక్క నారాయణపేట జిల్లాలోనే 38 పాఠశాలలు వంద శాతం ఫలితాలు సాధించడం అభినందనీయమని అన్నా రు. అదే విధంగా ప్రతి పాఠశాలలోని విద్యార్థులను ఉపాధ్యాయులను ప్రోత్స హించడానికి నిర్వహిస్తున్న జిల్లా శాఖను అభినందిస్తూ పలు ఉపాధ్యాయ సమస్యల మీద మాట్లాడారు ప్రత్యే కంగా తాను ఎమ్మెల్సీ అయినప్పటి నుండి 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల పాత పెన్షన్ సాధనకు మొట్ట మొదటి ప్రాధాన్యత ఇస్తు న్నట్లు అతి త్వరలోనే అది సాకారం అవుతుందని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి తో అతి సన్ని హితంగా ఉండే మంత్రి శ్రీహరి ఉద్యోగ ఉపాధ్యా యుల పిఆర్సి, డీఏలు పెండింగ్ బిల్లులు, త్వరగా వచ్చేటట్లు చూడాలని అందుకు సహక రించాలని కోరారు. రాష్ట్ర సంఘ అధ్య క్షులు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ కిట్ వంటి సౌకర్యా లుఅందజేస్తున్నందుకు ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలిపా రు.అదే విధంగా నారాయణ పేట జిల్లా శాఖ జిల్లాలో ఉపాధ్యాయుల కొరత ఉన్న కారణంగా విద్య వాలంటీర్స్ ఇవ్వాలని విద్యాశాఖ కార్యా లయానికి తగిన సిబ్బందిని కేటాయించాలని, కారుణ్య నియామకాలను చేపట్టాలని, హెల్త్ కార్డులు కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరులో అమలు అయ్యేలా చూడాల ని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి,ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొండ శ్వేతా సత్య యాదవ్,జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు...

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.హాజీపూర్ మండలం గుడిపేట,నమ్నూర్ లలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు,ఎస్ఆర్ఎం,గాయత్రి రైస్ మిల్లులను శుక్రవారం సందర్శించి ధాన్యం కొనుగోలు,దిగుమతి ప్రక్రియలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయనున్నట్లు తెలిపారు.ఈ సంవత్సరం దాదాపు1లక్ష 60వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు.హమాలీల సమస్యను అధిగమించేందుకు స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి,దిగుమతులను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు.చివరి గింజ వరకు కొనుగోలు చేస్తున్నామని,రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.పెద్దపల్లి,కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2గోదాములను ఇచ్చారని,అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం నిల్వ చేస్తున్నట్లు తెలిపారు.ఈసారి ధాన్యం తరలించేందుకు ట్రాక్టర్లను సైతం వినియోగించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దాదాపు10వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంటను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని జై యోగేశ్వర రైస్ మిల్ ను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం దిగుమతి,సిఎంఆర్ ప్రక్రియను పరిశీలించారు.రైతు సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని,కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని,నిర్దేశిత సిఎంఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,కొనుగోలు కేంద్రాలు,రైస్ మిల్లుల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసినసమావేశంలో హైదరాబాద్

సోమాజిగూడ యశోద హాస్పిటల్స్

డాక్టర్ లాపరోస్కోపిక్, రోబోటిక్ సర్జన్ శ్రీమన్నారాయణ



ఖమ్మం: (లోకల్ గైడ్ ) మే 29,ఖమ్మంలో: శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఇటీవలే ఖమ్మం ప్రాంతానికి చెందిన ఒక పేషెంట్ పిత్తాశయం క్యాన్సర్ తో యశోద హాస్పిటల్ ను సంప్రదిస్తే ఆమెకు లివర్ ఫంక్షన్ టెస్ట్ లు చేసి అడ్వాన్సు లాపరోస్కోపిక్ , రోబోటిక్ సర్జరీ తో అరుదైన శాస్త్ర చికిత్స అందించామని పేర్కొన్నారు . గాలి బ్లాడర్ లో ఎక్కువ రోజులు స్టోన్స్ పెట్టుకున్న ఈ సమస్య వస్తుందని అన్నారు . ఈరోజుల్లో గ్యాస్టిక్ క్యాన్సర్లు చాలా ఎక్కువగా ఉన్నాయని , సమయానికి ఆహారం తీసుకోకపోవడం వల్ల , జంక్ ఫుడ్ , సిగరెట్స్ మద్యపానం మరి కొంతమందికి వారస్వతంగా ఆడవాళ్లకు మగవాళ్లకు అందరికీ వస్తుందని తెలిపారు . వారసత్వంగా వచ్చే క్యాన్సర్లు ఈ జనరేషన్ వాళ్ళు కూడా వచ్చే అవకాశలు ఎక్కువ ఉన్నాయి . తక్కువ వయసు వాళ్లకు కూడా వస్తాయి . కొంతమంది ఫాస్టింగ్ చేసి వెయిట్ లాస్ అయ్యే వాళ్లకు మరియు ఫ్యామిలీ హిస్టరీ ఉండేవాళ్లు ఎక్కువ అవకాశలు ఉన్నాయన్నారు . వాళ్ల పేరెంట్స్ కి ఎప్పుడైతే క్యాన్సర్ వచ్చిందో టెన్ ఇయర్స్ ముందే రెగ్యులర్ గా ఫాలోఅప్ చేసుకోవాలి . 5 ఇయర్స్ కి ఒకసారి ఎండోస్కోప్ , రెగ్గర్ అల్ట్రా సౌండ్ టెస్టులు చేయించుకుని ఫాలో అప్ చేసుకుంటే సింపుల్గా కంట్రోల్ చేసుకోవచ్చు . రెగ్యులర్ గా కడుపునొప్పి , బరువు తగ్గటం , ఆకలి లేకపోవడం , వాంతులు అవ్వడం లక్షణాలు ఉంటే అడ్వాన్స్ స్టేజ్ లో ఉన్నట్టు . వెంటనే సంబంధించిన డాక్టర్ ను సంప్రదించాలని అన్నారు . పేగు సర్జరీ చేస్తే మూడు నాలుగు రోజుల్లో డిశ్చార్జ్ అవుతారు . మోస్ట్ డేంజర్ గాలి బ్లాడర్ క్యాన్సర్ . అవుట్ సైడ్ ఫుడ్ మ్యాగ్జిమం అవాయిడ్ చేయాలి . నిద్ర మంచిగుండాలి , ఎక్కువ స్టెయిన్ పడొద్దు మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఉండాలి . మన యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ లో అడ్వాన్స్ కీమోథెరపీ , రేడియోథెరపీ మరియు అన్ని విధాల క్యాన్సర్లకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సదుపాయం అందుబాటులో ఉంది అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎం ఆర్. శ్రీధర్ రావు , నాగార్జున , బాల కృష్ణ పాల్గొన్నారు .

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) పకడ్బందీగా చేపట్టాలి:

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 29 (లోకల్ గైడ్): ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుధర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్--2026 పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా సి. సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారమ్‌లను పంపిణీ చేసి, పూర్తి చేసిన వివరాలను సేకరించాలన్నారు. ఓటర్లు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్‌లోనే తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. సూపర్వైజర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారితో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఏఈఆర్వోలు (అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు), ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి కి వినతి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి,పలువురు కౌన్సిలర్లు శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని వివిధ సమస్యలను,అవసరమైన ప్రగతి పనుల నిమిత్తం సిఎం కు వివరించారు. ప్రస్తుత బెల్లంపల్లి మున్సిపాలిటీ స్థితిగతులను వివరించి అభివృద్ధి కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు నిధుల మంజురుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు చైర్ పర్సన్ తెలిపారు.

## నేలకొండపల్లి: టీబీ రహిత గ్రామం దిశగా వైద్య శిబిరం ఏర్పాటు



ఖమ్మం:(లోకల్ గైడ్ ) మే 29, నేలకొండపల్లి లో టి బి రహిత తెలంగాణకై కృషి" అనే నినాదంతో ప్రతి గ్రామపంచాయతీని క్షయ రహిత గ్రామపంచాయతీగా మార్చడమే లక్ష్యంగా నేలకొండపల్లిలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా క్షయ నిర్వహణ అధికారి డాక్టర్ వరికుటి సుబ్బారావు ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ శీలం వెంకట లక్ష్మి అధ్యక్షతన స్థానిక మండల వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్ కుమార్ ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈరోజు నిర్వహించిన శిబిరంలో దాదాపు 70 మందికి పైగా గ్రామస్తులకు క్షయ నిర్ధారణ పరీక్షలు చేపట్టారు. క్షయ నిర్ధారణలో భాగంగా ప్రతి ఒక్కరికీ పోర్టబుల్ ఎక్స్‌రే నిర్వహించడంతో పాటు కళ్లె పరీక్షలు కూడా నిర్వహించారు. ఇందులో క్షయ అనుమానిత కేసులు ఉంటే వారిని గుర్తించి, ఉచితంగా మందులు అందజేయనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, ఎంపీహెచ్ఈఓ చంద్రశేఖర రావు, సూపర్‌వైజర్ కె. విజయ కుమారి, ఎస్‌టీఎస్ దేవయ్య, ఎస్‌టీఎల్ఎస్ మహేష్, సిస్టర్స్ జ్యోతి, రాణి, నాగమణి ఆశా కార్యకర్తలు పాల్గొని సేవలందించారు. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి టీబీ లక్షణాలు రెండు వారాలకు మించి ఉంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీబీకి పూర్తి ఉచిత వైద్యం అందుబాటులో ఉందని డాక్టర్ రచ్చ శ్రావణ్ కుమార్ ప్రజలకు సూచించారు..

# ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి ..... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని

పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి

ప్రతి ఇంటికి బీఎల్‌వో చేరుకొని

పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి

డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి అభ్యంతరాలు,

క్లెయిమ్‌లపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలిరాజకీయ

పార్టీలతో నిరంతరం సమన్వయం కొనసాగించాలి

ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై

జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, మే-29:లోకల్ గైడ్ :ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అంశంపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఇప్పటివరకు చేపట్టిన మ్యాపింగ్ వివరాలను మండలాల వారీగా పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పోరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నా రన్నారు. ఫారం-6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఆన్‌లైన్ సేవల ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీలతొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలని, 1200 మంది ఓటర్ల సంఖ్య దాటితే కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి బీఎల్‌వో వద్ద ఎన్యుమరేటర్ ఫారాలు తగినంతగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ప్రతి బీఎల్‌వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఎస్ఐఆర్ -2026 ప్రక్రియ నిర్వహణ, శిక్షణ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయక ఎన్నికల నమోదు అధికారులు, బిఎల్ఓలు, సూపర్‌వైజర్‌లతో సహా ఎన్నికల అధికారులకు శిక్షణా కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసీ రాజేశ్వరీ, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాజు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, అన్సరీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 99 డేస్ ప్రజాపాలనలో ఈసీడీ కార్యకలాపాల పరిశీలన -- అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై ప్రిన్సిపల్ సెక్రటరీ సంతృప్తి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 29:శుక్రవారం సిద్దిపేట జిల్లా అంబేద్కర్ నగర్ సెక్టార్ పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెక్టార్ సమావేశంలో 99 డేస్ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ



అనితా రామచంద్రన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక బాల్య వికాసం (ఈజణ) కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మిట్టపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఆమె, కేంద్రంలో ఏర్పాటు చేసిన బాలనేగి పెయింటింగ్స్, పిల్లల అభ్యాసానికి అనుకూలంగా రూపొందించిన విద్యా వాతావరణం, ఆటల ద్వారా నేర్చుకునే విధానాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారుల మెదడు వికాసం, ప్రీ-స్కూల్ విద్య, స్కూల్ రెడినెస్, మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత, పోషకాహారం మరియు తల్లిదండ్రుల భాగస్వామ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో 99 డేస్ ప్రజాపాలన కార్యక్రమం కింద ఈసీడీ కార్యకలాపాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, ఇండోర్ మరియు అవుట్‌డోర్ ఆటలు, కథలు, పాటలు, సృజనాత్మక కార్యక్రమాలు, స్కూల్ రెడినెస్ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పిస్తూ ఎక్స్‌క్లూజివ్ బ్రెస్ట్‌ఫీడింగ్, కాంప్లిమెంటరీ ఫీడింగ్, రెస్పాన్సివ్ పేరెంటింగ్, ఎర్లీ స్టిమ్యులేషన్, హోమ్ విజిట్స్, చైల్డ్ ఫీడింగ్ డెమోన్స్ట్రేషన్లు చేపట్టారు. ఈ కార్యక్రమాలలో జిల్లా సంక్షేమ అధికారి శారద, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు చిన్నారుల సమగ్ర వికాసానికి దోహదపడేలా విజయవంతంగా సాగాయని అధికారులు తెలిపారు.

# వర్ధన్నపేటలో విషాదంఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయులు శ్రీరామ్ రమేష్ హఠాన్మరణం

- అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించి- -

అల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డా.ఇసంపెల్లి వేణు

పాత్రికేయుడి పాడే మోసి మానవత్వం చాటిన- అల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్

- జాతీయ అధ్యక్షులు డా. ఇసంపెల్లి వేణు .



వరంగల్:లోకల్ గైడ్ :వరంగల్ జిల్లా వర్ధన్నపేటకు చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయులు శ్రీరామ్ రమేష్ హఠాన్మరణం జరగడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఎన్నో సంవత్సరాలుగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ పాత్రికేయ రంగంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రమేష్ ఆకస్మిక మరణవార్త సహచర పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులను దిగ్భ్రాంతికి గురిచేసింది. రమేష్ అంతిమయాత్రలో టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రమేష్ నిజాయితీ గల పాత్రికేయుడిగా సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజా సమస్యలపై ఆయన రాసిన కథనాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. అంతిమయాత్ర సందర్భంగా టీపీసీసీ లీగల్ సెల్ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు స్వయంగా పాత్రికేయుడి పాడే మోసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ ఘటనను చూసిన పలువురు పాత్రికేయులు, స్థానిక ప్రజలు నిమ్మని శేఖర్ రావు చూపిన మనసును అభినందించారు. పాత్రికేయ లోకానికి రమేష్ మృతి తీరని లోటని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు.

## -వేసవి కాలం ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉచిత రాగి జావా పంపిణీ ములుగు డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పల్లె జైపాల్ రెడ్డి..



ములుగు లోకల్ గైడ్ :- వేసవి కాలం ఎండలు తీవ్రంగా ఉన్నందున ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉచిత రాగి జావా పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాగి జావ అనేది మన పూర్వీకుల పవర్ ఫుడ్.రాగుల్లో పోషకాలు మెండుగా ఉండటం వల్ల, ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి బోలెడంత శక్తి అందుతుంది.రాగి జావా శరీరాన్ని చల్లగా ఉంచుతుంది: రాగి జావ వేసవిలో శరీరానికి అద్భుతమైన శీతలీకరణిగా పనిచేస్తుంది. శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా వెంకటాపూర్ మండల అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి యాసం రవీందర్,సీనియర్ నాయకులు గుంటొజు శంకర్ చారి, సర్పంచులు మునిసేపల్లి కుమార్ గౌడ్,దేవగిరిపట్నం సర్పంచ్ పులమ్మ,మదనపల్లి సర్పంచ్ నేత కరుణ సాగర్,పత్తిపల్లి సర్పంచ్ దరావత్ సరిత సారయ్య,మాజీ ఎంపీటీసీలు మావురపు తిరుపతి రెడ్డి,లావుడ్య రమేష్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి,నాయకులు,సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ముందు గోల్డ్ లోన్ బాధితుల ఆందోళన...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎస్ బి ఐ 2లో తమ అవసరాల నిమిత్తం బంగారం కుదవపెట్టి లోన్లు తీసుకున్న బాధితులు శుక్రవారం బ్యాంకు ఎదుట బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తమ బంగారం తరుగు లేకుండా చోరికి గురి అయిన నాటినుండి వడ్డీ మాఫీ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకు అధికారులు చేసిన మోసానికి తాము బలి కావాల్సిన అవసరమా అని వారు ప్రశ్నించారు. తమకు న్యాయం చేసేంతవరకు దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## ఇబ్రహీంనగర్ పోచమ్మ ఉత్సవాల్లో ఎమ్మెల్యే హరీష్‌రావు పాల్గొనడం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మే 29:సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ పోచమ్మ దేవాలయ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన బోనాల కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. గ్రామ ప్రజలు, భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్న హరీష్‌రావు, గ్రామ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాల కోసం అమ్మవారిని ప్రార్థించారు. దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు హరీష్‌రావుకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఉత్సవాల విజయవంత నిర్వహణకు కృషి చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

# తడిసిన ధాన్యం సేకరణకు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

ఇప్పటి దాకా 80 శాతం సేకరణ పూర్తి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా: లోకల్ గైడ్ తెలంగాణ:తడిసిన ధాన్యం సేకరణ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం, తూకం వేసి తరలించడానికి సిద్ధంగా ఉన్న బస్తాల వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అడిగి ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ సారి వరి దిగుబడి, కొనుగోలు కేంద్రాలకు రాక పెరిగిందని, జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 33 వేల 758 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటి దాకా 80 శాతం కొనుగోలు చేశామని తెలిపారు. డీఆర్డీఓ, సహకార శాఖ, మెప్మా, పౌర సరఫరాల శాఖ, రవాణా శాఖ ఇతర శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాలు ధాన్యం, గోదాముల్లో ధాన్యం అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేసేలా మండలాలకు ప్రత్యేక అధికారులు, అన్ లోడింగ్ వద్ద అధికారులను నియమించి పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. కొనుగోళ్ల ప్రక్రియ పై ప్రతి రోజు ఉదయం అన్ని శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేస్తూ.. కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. సిరిసిల్ల, తంగళ్లపల్లి మండలాల్లో కొంత వర్షం కురిసిందని, దీంతో తాను తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించానని పేర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అపరల్ పార్క్, గోదాములకు తరలించి.. అక్కడ అన్ లోడింగ్ చేయిస్తున్నామని, హమాలీలకు నీరు, ఆహారం అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు వర్షం కారణంగా తడిసిన ధాన్యం సేకరణ విషయంలో ఇబ్బందులు లేవని, రైతులు ఈ విషయంలో ఆందోళన చెందవద్దని కలెక్టర్ సూచించారు. తూకం వేసి ఉన్న ధాన్యం బస్తాలను తరలించడానికి వాహనాలను సమకూర్చాలని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు.అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగుతుందని, సాధ్యమైనంత త్వరగా కొనుగోళు ళ్ళ పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పరిశీలనలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం



రాజన్న సిరిసిల్ల, మే -29 లోకల్ గైడ్ తెలంగాణ:జిల్లాలో జూన్ 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, సంబంధిత అధికారులతోశుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పరేడ్ గ్రౌండ్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. వేడుకలకు సంబంధించి జెండా ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్దం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకల వద్ద వైద్య బృందాలచే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని ఆదేశించారు. సిరిసిల్ల పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా తయారు చేయాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందిగా చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కలెక్టరేట్ ఏఓ రామ్ రెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం వేగవంతం చేయాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల, మే-29 లోకల్ గైడ్ తెలంగాణ:ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.ఎస్ఐఆర్--2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, స్వచ్ఛమైన ఓటరు జాబితాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాదిగా ఉంటాయని అన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బీ ఎల్ ఓ లు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్ల పంపిణీ, సేకరణ చేపడుతుండగా, ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్వర్క్ ద్వారా ఆన్లైన్లో తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు.కార్యక్రమంలో రెవెన్యూ, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్దే ధ్యేయంగా పథకాలు అమలు

రాష్ట్రంలో ఎస్ హెచ్ జీ లకు బ్యాంక్ లింకేజ్ కింద 57 వేల కోట్ల రుణాలు పంపిణీ చేశాము

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాల కింద మెగా బ్యాంక్ లింకేజీ రుణాల మేళా

హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

బ్యాంక్ లింకేజ్ రుణాలు, ధాన్యం కొనుగోలు కమిషన్ చెక్కుల పంపిణీ

వివిధ స్టాల్స్ ప్రదర్శన



రాజన్న సిరిసిల్ల జిల్లా: లోకల్ గైడ్ తెలంగాణ:రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్దే ధ్యేయంగా పథకాలు అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాల కింద మహిళా స్వయం సహాయక సభ్యులకు బ్యాంక్ లింకేజీ రుణాల పంపిణీ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్కే ఫంక్షన్ హాల్ లో

శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

### రుణాల పంపిణీ..

337 సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రూ. 40 కోట్లు, ఎఫ్ పీసీ, ఎఫ్ పీజీ సీఐఎఫ్ కింద 42 సంఘాలకు రూ.1 కోటి ఐదు లక్షలు, శ్రీనిధి రూరల్ కింద 278 సంఘాలకు రూ.7 కోట్ల 13 లక్షలు, బ్యాంక్ లింకేజీ మెప్మా రుణాలు 55 సంఘాలకు రూ.6 కోట్ల 33 లక్షలు, శ్రీ నిధి మెప్మా 61 సంఘాలకు రూ. కోటి 50 లక్షల విలువైన చెక్కులను మహిళా సంఘాల బాధ్యులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించే సంఘాలకు రూ.11,36,113 కమిషన్ చెక్కును అందజేశారు. స్టాళ్లు ఏర్పాటు చేయగా, ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. మార్చి 6 వ తేదీన 99 రోజుల కార్యాచరణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలపై వివరించడం.. భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు కార్యక్రమం కోసం ప్రభుత్వం ఈ కార్యాచరణ అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు 57 వేల కోట్లు బ్యాంక్ లింకేజ్ రుణాలు మంజూరు చేశామని వెల్లడించారు. రుణాలకు సంబంధించిన వడ్డీని తిరిగి చెల్లించామని తెలిపారు. ప్రతి మహిళను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రజా ప్రభుత్వం వివిధ పథకాలు, రుణాలను మంజూరు చేస్తుందని వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 60 శాతం మహిళల సంఘాలకే ఇచ్చామని తెలిపారు. ప్రతి పథకంలో మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు వెళ్తున్నామని, ప్రజలను, మహిళలను భాగస్వా ములను చేసేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని పేర్కొన్నారు. కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని, సిరిసిల్ల లో 37వేల మందికి ఇస్తున్నామని వెల్లడించారు. రెండో దశలో కోటి చీరలకు ఆర్డర్ ఇచ్చామని తెలిపారు. మహిళా సంఘాలకు మంజూరు చేసిన బస్సులతో ప్రతి నెలా రూ.68 వేల ఆదాయం వస్తుందని వివరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఉత్తమ పనితీరుతో సేవలు అందిస్తున్నారని కొనియాడారు. మహిళా సంఘాలకు ఆద్వర్యంలో ఎరువుల షాపు లు ఇవ్వాలని, మహిళా సంఘాలకు ప్రతి మండలానికి ఒకటి రైస్ మిల్లు ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్ లలో ఉచిత ప్రయాణం పథకం కేరళలో కూడా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. చక్కటి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రయోజనమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. రైతులకు ఒకే సారి రూ. రెండు లక్షల రుణ మాఫీ చేశామని, నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ఊపు అందుకున్నాయని పేర్కొన్నారు. ఇండ్ల నిర్మాణాలకు రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించడం ఎక్కడా లేదని స్పష్టం చేశారు. వచ్చే నెల జూన్ 2వ తేదీ తరువాత మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. మహిళలు రాజకీయ రంగంలోకి కూడా రావాలని సూచించారు. మన జిల్లా అన్ని విభాగాల్లో ఉత్తమ ప్రతిభ చూపి మిగతా జిల్లాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మార్చి 6 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. 10 థీమ్ లతో 10 శాఖల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయ వంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంక్షేమ వారోత్స వాల్లో భాగంగా బాల్య వివాహాల నిర్మూలన, మహిళలపై లైంగిక వేధింపుల నివారణ నిషేధము పరిష్కారాల చట్టం 2013 వివిధ అంశాలపై అవగాహన కల్పించామని వెల్లడించారు. జిల్లాలోని మహిళా సంఘాలు తీసుకుంటున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలని, స్వయం ఉపాధి వైపు ఉపయోగించాలని పిలుపు నిచ్చారు.మహిళా స్వయం సహాయక సంఘాల ఎన్ పీఏ తక్కువగా ఉందని తెలిపారు. మన జిల్లా నుంచి ఉత్తమ అవార్డ్ తీసుకున్నామని గుర్తు చేశారు. బ్యాంక్ రుణాలను తినుబండారాలు, కిరాణా షాప్, మగ్గం వర్క్, ఇతర ఉపాధి పొందే వాటి కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంకా ప్రభుత్వ సబ్సిడీ పథకాలు ఉన్నాయని, వాటి వివరాలు సంబంధిత శాఖల వద్ద పొందాలని పిలుపు నిచ్చారు.జిల్లాలో ఆయా మండలాలకు కేటాయించిన బస్సులతో ప్రతి నెలా ఆదాయం వస్తుందని వివరించారు. సోలార్ ప్లాంట్, పెట్రోల్ బంక్ ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు మహిళా సంఘాల ఆద్వర్యంలో కొనసాగుతున్నాయని, విజయవంతంగా కొనుగోలు చేస్తున్నారని వెల్లడించారు.వృద్ధ మహిళలు, కిశోర బాలికలకు మహిళా సంఘాల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బ్యాంక్ ల కార్యకలాపాలు, అకౌంట్ తీయడంపై అవగాహన కిశోర బాలికలకు వస్తుందని, వారు సామాజిక అంశాలు, స్వయం సమృద్ధి తదితర అంశాలపై చర్చా చేయాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం మహిళలే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని, స్కూల్ యూనిఫాంలు కుట్టించే బాధ్యత, అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మత్తు పనులు మహిళా సంఘాలతో చేయించామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు ఏమైనా స్వయం ఉపాధి ఆలోచనలు, ఇతర సహాయం కోసం అధికార యంత్రాంగం సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు, వీర్నపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాములు నాయక్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు. తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ట్రాఫిక్ పోలీసుల కఠిన చర్యలు -- 23 మందికి రూ.2.38 లక్షల జరిమానా




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మే 29: సిద్దిపేట పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ ఎం. సుమన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 23 మంది వ్యక్తులను గుర్తించారు.బ్రీత్ అనలైజర్ పరీక్షల్లో మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో వారిని సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు న్యాయస్థానంలో హాజరుపరిచారు. విచారణ అనంతరం 23 మందికి మొత్తం రూ.2,38,000 జరిమానా విధించారు.అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఐదుగురిపై కూడా కేసులు నమోదు చేసి, ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున మొత్తం రూ.25,000 జరిమానా విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాహనదారులతో పాటు ఇతర రోడ్డు వినియోగదారుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు.ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని, మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడిన వారిపై కోర్టు ద్వారా భారీ జరిమానాలు విధిస్తున్నామని తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు.

## శరవేగంగా పంట పొలాలకు రోడ్డు నిర్మాణ పనులు.

-సర్పంచ్, ఉప సర్పంచ్ ప్రత్యేక పర్యవేక్షణ -తీరనున్న రైతుల కష్టాలు..



వాజేడు మే 29 (లొకల్ గైడ్ ) మండల పరిధిలోని అయ్యవారిపేట గ్రామ పంచాయతీలో ఎన్నో ఏళ్లుగా పంట పొలాలకు వెళ్లడానికి సరైన రోడ్డు మార్గం లేక నానా అవస్థలు పడుతున్న రైతుల సమస్యలను తీర్చడానికి అయ్యవారిపేట సర్పంచ్ బెనిని, ఉప సర్పంచ్ సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో నాలుగు కిలోమీటర్ల మేర పంట పొలాలకి వెళ్లడానికి రోడ్డు నిర్మాణ పనులు శర వేగంగా జరుగుతున్నాయి. ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయితే పంట పొలాలకి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్న రైతుల కష్టాలు తీరనున్నాయి. పదవి బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల్లోనే రైతులు పడుతున్న బాధలను తెలుసుకొని సమస్యలను తీర్చడానికి ముందుకు వచ్చిన సర్పంచ్ బెనిని ,ఉప సర్పంచ్ సర్వేశ్వరరావు, అధికారులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## ఖబర్దార్ బడే నాగజ్యోతి.. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు..

ములుగు జిల్లా అధ్యక్షురాలు మద్దాల నాగమణి.

-ములుగు లొకల్ గైడ్ :- ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటొజ్ పావని ములుగు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై న మద్దాల నాగమణి ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి ప్రజానాయకురాలు సీతక్క పై మరియు కాంగ్రెస్ నాయకులపై అనవసరపు ప్రకటనలు చేస్తున్నారని మేము జర్నలిస్ట్ అని బెదిరిస్తున్నామని వారి హక్కులను కాలరాస్తున్నామని చెప్పడం నిజంగా విడ్డూరమని, మీ ప్రభుత్వ హయాంలో మీయొక్క అవినీతిని అప్పటి న్యూస్ ఛానల్ మరియు పత్రికలు బయట పెడితే క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్నని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో వేసిన సంగతి మర్చిపోయారా? నాగజ్యోతి. అలాగే ఆంధ్రజ్యోతి రాష్ట్ర ఆఫీస్ పై మీ టిఆర్ఎస్ గుండాలు దాడి చేసి ఆఫీస్ ఫర్నిచర్ మరియు అద్దాలను పగలగొట్టిన విషయం మీకు తెలియదని ఈ సందర్భంగా మద్దాల నాగమణి అన్నారు. మా ప్రభుత్వం వచ్చాక మా సీతక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, మరియు ఇళ్ల పట్టాలు ఇప్పించే ప్రయత్నం చేస్తున్నారని ఇది మీరు గుర్తుంచుకోవాలని ఇకనైనా మీరు పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడడం మాని ప్రజా క్షేత్రంలోకి వచ్చి జరుగుతున్న అభివృద్ధిని చూడాలని ఎక్కడో ఉండి ఇలాంటి పత్రికా ప్రకటన ఇచ్చినంత మాత్రాన మీరు లీడర్ కారని అది మీరు గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా మద్దాల నాగమణి గారు నాగజ్యోతి ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు..

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేస్తాం: జిల్లా కలెక్టర్ కె. హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 29:శుక్రవారం దౌల్తాబాద్ మండలం రైతు వేదిక వెనుక ఉన్న సిడబ్ల్యుసి గోదాం, మీరుదొడ్డి మండలంలోని అల్వాల్ గ్రామంలో గల ఆధునిక మార్కెట్ కమిటీ గోదాం, కొండపాక మండల కేంద్రంలోని గోదాంలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జిల్లాలో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు అన్ని విధాలుగా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని, కొనుగోళ్లను మరింత వేగవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం శాయశక్తులా పనిచేస్తోందని తెలిపారు. మిల్లులలో స్థలాభావం కారణంగా ధాన్యం దిగుమతుల్లో కొంత ఆలస్యం జరుగుతోందని, ఈ సమస్యకు పరిష్కారంగా స్థానికంగా అందుబాటులో ఉన్న గోదాంలను వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.దౌల్తాబాద్ సిడబ్ల్యుసి గోదాంలో నిల్వ ఉన్న శనగలను పక్కనే ఉన్న మక్కల గోదాంలోకి తరలించి, మొత్తం గోదాంను వరి నిల్వకు అనుకూలంగా మార్చాలని డీఎం మార్కెటింగ్ నాగరాజును ఫోన్ ద్వారా ఆదేశించారు. స్థానిక మార్కెట్ కమిటీ ఛైర్మన్, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మీరుదొడ్డి మండలం అల్వాల్ గ్రామంలోని గోదాంలో రేకుల షీటింగ్ లో ఉన్న లోపాలను సరిచేసి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. అలాగే కొండపాక మండల కేంద్రంలోని గోదాంను శుభ్రపరిచి సమీప కొనుగోలు కేంద్రాల నుంచి వరి ధాన్యం దిగుమతి చేయాలని తహసీల్దార్ మల్లికార్జున్‌కు సూచించారు.అకాల వర్షాల ప్రభావంతో ధాన్యం తడవకుండా రక్షించడంతో పాటు కొనుగోలు సమస్యలను పరిష్కరించి రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వంమాజీ మంత్రి వేముల విమర్శ



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), మే 29: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను నెరవేర్చక పోగా ప్రతి వర్గాన్ని మాటల రూపంలో మోసం చేసిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. జూకల్ నియోజక వర్గం మద్నూర్ లో శుక్రవారం జరిగిన బిఆర్ ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో అయన ప్రసంగించారు . ఎన్నికల సమయంలో చదువుకునే పిల్లలకు రూ. 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని, దానితో ఫీజులు కట్టుకోవచ్చని, ల్యాప్‌టాప్‌లు కొనుక్కోవచ్చని నమ్మబలికారని గుర్తుచేశారు. కానీ మూడేళ్లు గడుస్తున్నా చదువుకున్న దానికి ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రైతులు పండించిన వడ్లు, పెసర్లు, కందులు, జొన్నలు వంటి ప్రతి పంటను ఐదు పైసల ...

# యువకులు క్రీడాలో రాణించాలి సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్

కడియాల కుంట తండా ప్రీమియర్ లీగ్ సీజన్ 4 ను ప్రారంభించిన సర్పంచ్

పాల్గొన్న డిప్యూటీ సర్పంచ్ వార్డ్ సభ్యులు



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని మూడు తండాలు కలిసి ఈరోజు కడియాల కుంట తండా ప్రీమియర్ లీగ్ సీజన్ 4 ను ఘనంగా ప్రారంభించారు. తండా యువకులు అందరూ కలిసి తమ యొక్క మిత్రుడైన కీర్తిశేషులు రాకేష్ నాయక్ జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ ని నిర్వహిస్తున్నట్లు మీడియాకు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కడియాల కుంట తండా సర్పంచ్ మూడవత్ రాజు నాయక్ చౌహాన్ మాట్లాడుతూ... విద్యార్థులు యువకులు క్రీడల్లో రాణించాలని వాటితో పాటు చదువులో కూడా రాణించాలని ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ఉన్నత స్థాయికి వెళ్లే విద్యార్థులకు యువకులకు తమ యొక్క సహాయ...

## నూతన ట్రాఫిక్ సిఐ శంకరయ్యను సన్మానించిన సర్పంచులు

సన్మానించిన ఉప్పరిగడ్డ , దేవుని బండ తండా సర్పంచులు చందు నాయక్ శ్రీను నాయక్




( లోకల్ గైడ్ షాద్ నగర్)ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడిపించేందుకు ప్రజలందరూ కృషి చేయాలని ట్రాఫిక్ సిఐ శంకరయ్య సూచించారు. శుక్రవారం షాద్ నగర్ ట్రాఫిక్ సిఐ శంకరయ్యను ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్, దేవుని బండ తండా సర్పంచ్ శ్రీను నాయక్, ప్రజాపక్షం షాద్ నగర్ పిసి ఇన్చార్జ్ దన్నారం రమేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ శంకరయ్య మాట్లాడుతూ వాహనదారులు, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తే వాహనాలను నడిపించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలకు సర్పంచులుగా ఉన్న ప్రజాప్రతినిధులు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. గతంలో షాద్ నగర్ సిఐ విధులు నిర్వహించిన శంకరయ్య.. అప్పుడు చేసిన సేవా కార్యక్రమాలతో పాటు ప్రజల్లో పొందిన విశ్వాసాన్ని ఒక్కసారి నెంబర్ వేసుకున్నారు. లా అండ్ ఆర్డర్ పై శంకరయ్య సార్ కు ఉన్న అవగాహనను ఒకసారి నెమరు వేసుకున్నారు. అదే తరహాలో ట్రాఫిక్ పై పూర్తిస్థాయిలో అవగాహన కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎక్కడ ట్రాఫిక్ సమస్య ఉన్న తన పరిస్థితి తీసుకు వస్తే పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. త్వరలోనే ట్రాఫిక్ పై ప్రజలకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

# బిడ్డ జీవితంలో మొదటి వెయ్యి రోజుల వ్యవధి జీవితకాల ఆరోగ్యానికి పునాది

కడియాల కుంట తండా అంగన్వాడీ కేంద్రంలో వెయ్యి రోజుల ప్రధాన్యత గురించి సమావేశం




( లోకల్ గైడ్ షాద్ నగర్)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండా అంగన్వాడి కేంద్రంలో మొదటి 1000 రోజుల ప్రాధాన్యత గురించి మహిళలకు వివరించడం జరిగింది. మహిళలకు బిడ్డ జీవితంలో మొదటి వెయ్యి రోజుల వ్యవధి జీవితకాల ఆరోగ్యానికి అభివృద్ధికి పునాది అని గర్భం ధరించిన రోజు నుండి బిడ్డకు రెండేళ్లు ఉండే వరకు గడిచే దశ మీ బిడ్డ భవిష్యత్తును నిర్ణయిస్తుందని వివరించారు. అదే విధంగా ఉత్తమమైన శరీరక పెరుగుదల నేర్చుకునే సామర్థ్యం పెరుగుదల మరియు దీర్ఘకాలిక వ్యాధుల్లో ముప్పు నుంచి రక్షణ చురూకైన మెదడు మరియు పోషణ లోపం నుంచి రక్షణ కలుగుతుందని అంగన్వాడీ టీచర్ సుజాత ఆధ్వర్యంలో మహిళలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సుజాత మరియు వివో అధ్యక్షురాలు మన్ని మరియు గర్భిణీలు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చింతగూడెం అంగన్వాడీ కేంద్రాల్లో మొదటి 1000 రోజుల ప్రధాన్యత గురించి వివరణ

బిడ్డ జీవితంలో మొదటి వెయ్యి రోజుల వ్యవధి జీవితకాల ఆరోగ్యానికి పునాది





( లోకల్ గైడ్ షాద్ నగర్)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఫరూక్నగర్ మండలం చింతగూడ గ్రామంలోని అంగన్వాడీ 1 అంగన్వాడి 2 కేంద్రాల్లో మొదటి 1000 రోజుల ప్రాధాన్యత గురించి మహిళలకు వివరించడం జరిగింది. మహిళలకు బిడ్డ జీవితంలో మొదటి వెయ్యి రోజుల వ్యవధి జీవితకాల ఆరోగ్యానికి అభివృద్ధికి పునాది అని గర్భం ధరించిన రోజు నుండి బిడ్డకు రెండేళ్లు ఉండే వరకు గడిచే దశ మీ బిడ్డ భవిష్యత్తును నిర్ణయిస్తుందని వివరించారు. అదే విధంగా ఉత్తమమైన శరీరక పెరుగుదల నేర్చుకునే సామర్థ్యం పెరుగుదల మరియు దీర్ఘకాలిక వ్యాధుల్లో ముప్పు నుంచి రక్షణ చురూకైన మెదడు మరియు పోషణ లోపం నుంచి రక్షణ కలుగుతుందని అంగన్వాడీ టీచర్లు సువర్ణ, సుధారాణి ఆధ్వర్యంలో మహిళలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సువర్ణ సుధారాణి మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పాటీ గడ్డలో రూ. 20 లక్షలతో గ్రామ పంచాయతీ, రూ. 10 లక్షలతో మహిళ సమాఖ్య భవనాలు ప్రారంభం..

ప్రారంభించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

యువ సర్పంచ్ అఖిల్ రెడ్డిను అభినందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిలకు రూ. 5వేల చొప్పున నగదు ప్రోత్సాహకాలు



( లోకల్ గైడ్ షాద్ నగర్) కేశంపేట మండల పరిధిలోని పాటి గడ్డకు ప్రగతి వెలుగులు తీసుకువచ్చేందుకు అంకితభావంతో కృషి చేస్తున్నానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పాటిగడ్డ గ్రామంలో రూ. 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, రూ. 10 లక్షలతో మహిళా సమాఖ్య భవనాలు నిర్మాణం పూర్తి



చేసుకున్నాయి. ఈ భవనాలను స్థానిక యువ సర్పంచ్ అఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో ఎప్పటినుంచో ప్రజలు కోరుతున్న వంతెన పనులను కూడా త్వరలోనే పూర్తి అవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పథంలో ముందుకు నడపాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని వెల్లడించారు. తాను కూడా గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు వెల్లడించారు. ఇందులో భాగంగానే పాటిగడ్డ గ్రామంలో మహిళా సమాఖ్య భవనం, గ్రామపంచాయతీ భవనాలు నిర్మించడం జరిగింది అన్నారు. వంతెన పనులు కూడా మొదలయ్యాయని త్వరలోనే పూర్తి చేసి సమస్య నివారిస్తామని స్పష్టం చేశారు. పాటిగడ్డ గ్రామానికి మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలబెడతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. పాటిగడ్డ యువ సర్పంచ్ అఖిల్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో పెద్ద ఎత్తున గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని భవిష్యత్తులో కూడా గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామ ప్రజల సహకారం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిలకు రూ. 5వేల చొప్పున నగదు ప్రోత్సాహకాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్పంచ్ అఖిల్ రెడ్డి అందజేశారు. గ్రామ సర్పంచ్ అఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల, కొత్తపేట జగదీష్, పల్లె ఆనంద్, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వీరేష్ తదితరులు పాల్గొన్నారు..

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న

బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)రంగారెడ్డి జిల్లా బిజెపి "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్" కార్యక్రమం జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ అధ్యక్షతన రెండవ రోజు మొయినాబాద్ ప్రగతి రిసార్ట్స్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి గౌతమ్ రావు పార్టీ సంస్థాగత నిర్మాణము పై పలు అంశాలు చర్చించడం జరిగింది. ఈకార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గం నుండి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, మాజీ మండల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## బంట్వారం మండలంలో కొనసాగుతున్న విఓఎల సమ్మె.




లోకల్ గైడ్/బంట్వారం మండలంలో గ్రామ సంస్థల సహాయకులు (వివోఏలు) చేపట్టిన సమ్మె 12వ రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం వివోఏలు నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వారు వివోఏలకు కనీస వేతనం రూ.20 వేలుగా నిర్ణయించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన వివోఏలకు సీసీ లుగా పదోన్నతులు కల్పించడంతో పాటు సాధారణ మరియు ఆరోగ్య బీమా రూ.20 లక్షల వరకు వర్తింప చేయాలని కోరారు. అలాగే ట్యాబ్ సౌకర్యం కల్పించి, 58 జీవోను సవరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమ్మెలో వివోఏలు మచ్చేందర్, సుభాష్, ఆశీరెడ్డి, జయమ్మ, సునంద, ఇందిర జ్యోతి, నరేందర్, రామకృష్ణ, రాజవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ మండలానికి ఐదు ప్రీ-ప్రైమరీ పాఠశాలల మంజూరు.

- 2026--27 విద్యాసంవత్సరం నుంచి ప్రారంభానికి ప్రభుత్వం అనుమతి.- పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం.- పెద్దేముల్ మండలానికి ఐదు పాఠశాలలకు అనుమతులు.- చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించే లక్ష్యం.- గ్రామీణ విద్యార్థులకు మరింత ప్రయోజనం.- మండల విద్యాధికారి నర్సింగ్ రావు.



లోకల్ గైడ్ తాండూర్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రీ-ప్రైమరీ పాఠశాలలను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పెద్దేముల్ మండలానికి ఐదు పాఠశాలలకు ప్రీ-ప్రైమరీ తరగతులు నిర్వహించేందుకు అనుమతులు మంజూరయ్యాయి అని పెద్దేముల్ మండల విద్యాధికారి నర్సింగ్ రావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పాఠశాలలను 2026--27 విద్యాసంవత్సరం నుంచి ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు.చిన్నారులకు ప్రారంభ దశ నుంచే నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్రైవేట్ విద్యాసంస్థల స్థాయిలోనే పూర్వ ప్రాథమిక విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రీ-ప్రైమరీ తరగతుల ద్వారా చిన్నారుల్లో ప్రాథమిక విద్యాపట్ల ఆసక్తి పెరగడంతో పాటు, భాషా నైపుణ్యాలు, సృజనాత్మకత, సామాజిక అవగాహన పెంపొందుతాయని వెల్లడించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు ఈ పాఠశాలలు ఎంతో ఉపయోగకరంగా మారనున్నాయని అన్నారు.ఈ నిర్ణయంతో పెద్దేముల్ మండలంలోని తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆధునిక విద్యా అవకాశాలు కల్పించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.ప్రభుత్వ అనుమతులు పొందిన పాఠశాలలు.ఎంపీయూపీఎస్ ఘాజీపూర్,ఎంపీపీఎస్ కందనెల్లి,ఎంపీపీఎస్ ఇందూర్,ఎంపీపీఎస్ మంబాపూర్,

# గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ పాత్ర కీలకం ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవడం

గ్రామ విస్తృత బాధ్యతలు అధికారాలు సర్పంచ్ బాధ్యత

సర్పంచ్ గా ఉన్నత స్థాయికి తెచ్చిన అశ్వద్ధామ రెడ్డికి కృతజ్ఞతలు



వనపర్తి జిల్లా ఇన్చార్జి (లోకల్ గైడ్ )మే 29శుక్రవారం బలిజపల్లి గ్రామంలో ఇండిపెండెంట్ గా ఎన్నికైన నూతన సర్పంచ్ గట్టు నాగేష్ గ్రామంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం , గ్రామంలో సమస్యలు , మౌలిక సదుపాయాలు లేకపోవడంపై గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలకు మరెన్నో కార్యక్రమాలకు గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను. ప్రజల మనిషిగా ప్రజా సేవకుడిగా నన్ను సర్పంచుగా గెలిపించిన ప్రజలందరికీ రుణపడి ఉంటానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గట్టు నాగేష్ మాట్లాడుతూ... మా బలిజపల్లి గ్రామ ప్రజలకు నిరంతరం సేవలు అందించడంలో నేనున్నానని ముందుకు సాగుతూ సర్పంచ్ గా గ్రామ పెద్దగా నన్ను ఆశీర్వదించిన ప్రజలకు మరెన్నో సేవలు చేస్తానని హామీ ఇస్తున్నాను. గతంలో జంట గ్రామాలుగా ఉన్న గ్రామపంచాయతీ బలిజపల్లి జంగమయ్యపల్లి, గ్రామపంచాయతీలో మొట్టమొదటిసారిగా 2014 లో ఇనామస్ వార్డు మెంబర్ గా అయ్యాను, ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ జంట గ్రామపంచాయతీలో 2019 లో రెండవసారి ఉప సర్పంచ్ గా గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం 2025 లో డిసెంబర్లో బలిజపల్లి గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నూతన సర్పంచుగా ఎన్నికయ్యాను. ప్రజలు ఎంతో నమ్మకంతో వారిలో ఒకరిగా నన్ను నమ్మి నాకు ఓట్లు వేసి గెలిపించిన గ్రామ పెద్దలకు ప్రజలకు అందరికీ మనస్ఫూర్తిగా అభినందనలను తెలియజేస్తున్నాను. గ్రామ ప్రజలు వార్డు మెంబర్ గ్రామ ఉపసర్పంచ్ గా గ్రామ సర్పంచ్ గా గ్రామ పెద్దగా నన్ను ఉన్నత స్థితికి పెంచినందుకు అందరికీ అభినందనలు తెలుపుతున్నాను.గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు తీసుకున్న గట్టు నాగేష్, నేను ఇంతటి ఉన్నత స్థితికి చేరుకోవడానికి ముఖ్య కారణం అశ్వద్ధామ రెడ్డి అన్న , అనునిత్యం నన్ను ప్రోత్సహిస్తూ, నా రాజకీయ గురువుగా నారాధ్య దైవంగా నన్ను ఇంతటి ఉన్నత శిఖరాలకు తీసుకువచ్చి ఈరోజు గ్రామ పెద్దగా నిలబెట్టిన అశ్వద్ధామ రెడ్డి అన్న కి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. గ్రామ పాలనలో సర్పంచ్ పాత్ర అత్యంత కీలక గ్రామ పంచాయతీకి అధిపతిగా ప్రభుత్వానికి గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధిగా ప్రజలకు అనునిత్యం చెరువులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి బలిజపల్లి నూతన ఇండిపెండెంట్ సర్పంచ్ గట్టు నాగేష్ ను ప్రజలకు అను నిత్యం కృషి చేస్తాను. అభివృద్ధి పనుల రూపకల్పన నుంచి అమలు వరకు ప్రజాసేవలో పర్యవేక్షణ లో ఉండి ప్రభుత్వ పథకాల పరివర్తన కొరకు మొత్తం గ్రామ పాలన వ్యవస్థ గ్రామ సర్పంచ్ గా గ్రామంలో తిరుగుతూ తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 అమోల్లోకి వచ్చిన తర్వాత గ్రామపంచాయతీలకు మరింత అధికారం బాధ్యతలు చేకూరాయని ఆయన అన్నారు.బలిజపల్లి గ్రామ సర్పంచ్ గా గట్టు నాగేష్ గ్రామ పంచాయతీలో సంపూర్ణ పరిపాలన అధికారిగా గ్రామ సర్పంచ్ అధ్యక్షతన సమావేశాలు ఎజెండా నిర్ణయాలు తీర్మానాలు అమలు చేయడం. పంచాయతీ కార్యదర్శి, గ్రామ ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ శానిటైజర్స్ వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎంలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, జి పి ఓ లు, గ్రామపంచాయతీలో ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న గ్రామ పంచాయతీ సిబ్బంది పనితీరును పర్యవేక్షణ చేస్తాను. గ్రామపంచాయతీ రికార్డులను ఆస్తుల జాబితాను డాక్యుమెంట్లు నిర్వహణను ప్రభుత్వ చట్టాలు ఆదేశాలు పథకాల అమలు గ్రామస్థాయిలో సక్రమంగా జరిగేలా ఎల్లప్పుడూ చర్యలు తీసుకుంటానని ఆరోపించారు.ఆర్థిక నిధుల నిర్వహణ అధికారులుగా పంచాయతీ గ్రామ పన్నుల బాధ్యతలను చూసుకోవడం. ఆర్థిక వార్షిక బడ్జెట్ పరిశీలించిన ఆమోదం అభివృద్ధి పనులు ఖర్చు పని తీరు మేరకు ఆమోదం ఇవ్వడం గ్రామ సర్పంచిగా బాధ్యత నాపై ఉందన్నారు.గ్రామ పారిశుద్ధ్యం చెత్త తొలగింపు మురుగు నీటిపారుదల వ్యవస్థల పర్యవేక్షణ, పరిశు ధ్ర నీటి సరఫరా ట్యాంకులు పైపులైన్ల నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు మరమ్మత్తులు చేయించడం. అంతర్గత రహదారులు కాలువలు స్మశాన వాటికలు వైకుంఠధామాల నిర్మాణం పర్యవేక్షణ చేయడం. ప్రభుత్వ స్థలాల్లో సంతలు మార్కెట్లు పబ్లిక్ సంస్థల నిర్వహణ నిర్ణయాలు తీసుకోవడం, సంక్షేమ ప్రభుత్వ పథకాల అమలు బాధ్యతలు చేపట్టడం. ఉపాధి హామీ పథకం ఎంజిఎన్ఆర్ఇజిఎస్, గ్రామంలో ఉపాధి హామీ పనులు, అర్హులైన వారికి కొత్త పింఛన్లు మంజూరు , గృహ పథకాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు, తదితర సంక్షేమ పథకాల అమలుపై పర్యవేక్షణ చేయడం. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రయోజనాలు అనునిత్యం కృషి చేయడం. గ్రామ ఆరోగ్యం పాఠశాలల పనితీరు అంగన్వాడి సేవల పర్యవేక్షణ చేయడం. గ్రామ ప్రణాళ...

## రాష్ట్ర ఆర్య వైశ్య మహా సభ ఉపాధ్యక్షులు గా గౌరీశంకర్. నియామక పత్రం అందజేసిన అధ్యక్షులు లక్ష్మి నారాయణ.



తొర్రూరు (లోకల్ గైడ్ )తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణానికి చెందిన ప్రొద్దుటూరీ .గౌరీ శంకర్ ను రాష్ట్ర అధ్యక్షులు,అమరవాది.లక్ష్మీనారాయణ , హైదరాబాద్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేసినారు. అమరవాది లక్ష్మీనారాయణ కు చేదోడు వాదోడుగా అతను చేసే కార్యక్రమాలలో ముందుండి ఉమ్మడి వరంగల్ జిల్లాలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుని ఆర్యవైశ్య సంఘంలో వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలలో ముందుండి పాల్గొనే వ్యక్తి ప్రొద్దుటూరి. గౌరీ శంకర్. గౌరీ శంకర్ గతంలోరాష్ట్రఉపాధ్యక్షులుగా ఈసారి రెండవసారిగా నియామక పత్రం అందుకోవడం ఆర్యవైశ్య ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నారు. ఆర్యవైశ్యులకు ఏ సహాయ సహకారాలు అందించుటలో ముందుండే గౌరీ శంకర్ ఎన్నో ఉన్నత శిఖరాలకు అందుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్యవైశ్య సోదరులు ఆశిస్తున్నారు.

## చెన్నూరులో విత్తనాలు,ఎరువుల దుకాణాలలో తనిఖీలు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు చెన్నూర్ టౌన్ సిఐ బన్సీలాల్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ఏడీఈ,ఏఓ లతో కలిసి విత్తనాలు,ఎరువుల దుకాణాలు,గోదాములపై శుక్రవారం విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు.వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు సిఐ తెలిపారు.దుకాణాల్లో నిల్వ ఉంచిన విత్తనాల బిల్లులు,లైసెన్సులు,స్టాక్ రిజిస్టర్లు,నిల్వ విధానాలు పలు అంశాలను పరిశీలించారు.అనుమానాస్పద విత్తనాలను విక్రయించినా,నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులను హెచ్చరించారు.రైతులు ధృవీకరించిన దుకాణాల నుంచే విత్తనాలను కొనుగోలు చేయాలని,తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని అధికారులు సూచించారు.ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు,వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.రైతులను మోసం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.

## వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా లోకల్ గైడ్ మే 29జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం బీబీపేట మండలంలోని వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. కేంద్రానికి రైతులు తీసుకొచ్చిన ధాన్యం నాణ్యత, తూకం విధానం, హమాలీ సౌకర్యాలు, రవాణా ఏర్పాట్లపై ఆరా తీశారు.అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, అవసరమైన రక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతంగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.కేంద్రంలో ధాన్యం నిల్వ విధానం, ఆన్‌లైన్ నమోదు, టోకెన్ వ్యవస్థ, చెల్లింపుల వివరాలను పరిశీలించిన కలెక్టర్, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులు తీసుకొచ్చిన ప్రతి ధాన్యపు గింజకు సరైన మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కలెక్టర్ వెంట సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్లు, ఐవీ శ్రీకాంత్ ఎఓ రామ్ మోహన్, సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించిన నాయకులు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జూన్1న సిర్పూర్ కాగజ్ నగర్ క్రాస్ రోడ్డు వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరగనున్న బహిరంగ సభ ఏర్పాట్ల పనులను ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె హరిత,మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్,ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ,ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు,ఆసిఫాబాద్ జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు లు శుక్రవారం పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంచిర్యాల ఎమ్మెల్యే మాట్లాడుతు జూన్1న 2వ విడత ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చేస్తున్నందున సీఎం సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక చికిత్సతో ప్రాణాపాయ స్థితి నుంచి రోగిని కాపాడిన వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వైద్యులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే29(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్,పాత క్షయవ్యాధి (ట్యూబర్‌కులోసిస్), క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీఓపీడీ), గతంలో స్ట్రోక్ (సీవీఏ) చరిత్ర ఉన్న ఓ వృద్ధ రోగి తీవ్ర ప్రాణాపాయ పరిస్థితిలో మెడికవర్ హాస్పిటల్, వరంగల్‌ను ఆశ్రయించారు. రోగికి ఒక్కసారిగా సుమారు 200 మిల్లీలీటర్ల తాజా రక్తంతో కూడిన తీవ్రమైన దగ్గు (మాసివ్ హీమోప్టైసిస్) రావడంతో పరిస్థితి విషమంగా మారింది.రోగిని వెంటనే స్థిరపరిచి ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసీయూ)కు తరలించి చికిత్స ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కాంట్రాస్ట్ సీటీ స్కాన్‌లో పాత క్షయవ్యాధి కారణంగా ఊపిరితిత్తుల్లో ఏర్పడిన మార్పులతో పాటు రైట్ ఇంటర్‌కోస్టోబ్రోంకియల్ ట్రంక్, రైట్ ఇంటర్నల్ మ్యామరీ ఆర్టరీ, రెండు దిగువ ఊపిరితిత్తుల బ్రోంకియల్ ఆర్టరీలు అసాధారణంగా విస్తరించి, వంకరలుగా మారినట్లు వైద్యులు గుర్తించారు.ఇంటర్వెన్షనల్ రేడియాలజీ మరియు ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ విభాగాల నిపుణులు కలిసి రోగికి బ్రోంకియల్ ఆర్టరీ ఎంబోలైజేషన్ (దీూజు) అనే అత్యాధునిక చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రక్రియలో రక్తస్రావానికి కారణమైన అసాధారణ రక్తనాళాలను ప్రత్యేక పద్ధతిలో మూసివేయడంతో రక్తస్రావం పూర్తిగా నియంత్రణలోకి వచ్చింది.తదుపరి నిర్వహించిన డయాగ్నస్టిక్ బ్రోంకోస్కోపీ పరీక్షలో ఇతర సమస్యలు ఏవీకనిపించకపోవడంతో, పాత క్షయవ్యాధి వల్ల ఏర్పడిన బ్రోంకియెక్టాటిక్ మార్పులు మరియు అసాధారణ రక్తనాళాలే రక్తస్రావానికి కారణమని నిర్ధారించారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యంగా కోలుకుంటూ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు.ఈ క్లిష్టమైన కేసును మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లోని ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ విభాగానికి చెందిన ఐతీ. ూఎష్ట్రఱయిఖఅ ూ., ఇంటర్వెన్షనల్ రేడియాలజీ బృందం విజయవంతంగా నిర్వహించారు.

## సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలి




రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎన్నికల అధికారులు,ఈఆర్ఓ లు,ఎఈఆర్ ఓ లకు సమగ్ర సవరణ కార్యక్రమం 2026 నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతు ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.ఎన్యుపరేషన్ ఫారం నమోదు తర్వాత బూత్ స్థాయి అధికారులు వివరాలను పరిశీలించాలని,సరైన అర్హత గల ఓటర్ల ముసాయిరా జాబితా తయారుచేసి,నివేదికల పరిశీలించి హేతుబద్ధీకరించిన ముసాయిదా జాబితాను ప్రచురించాలని తెలిపారు.డూప్లికేట్ కార్డులను తొలగించడం,కంట్రోల్ టేబుల్,ఈ టేబుల్ నిర్వహణ,డాష్ బోర్డు,రిపోర్టింగ్,సుమోటో,ఫారం బి నోటి జనరేషన్,చిరునామా మార్పు,మరణించిన వారి వివరాలను ఇంటింటి నుండి సేకరించి నిబంధనల ప్రకారం అర్హతలేని కార్డుల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.పూర్తి వివరాలతో ముసాయిదా జాబితా సిద్ధం చేయాలని,ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం అభ్యంతరాలు,ఫిర్యాదులు,దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించే దిశగా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి చర్యలు తీసుకోవాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని,ఒక పోలింగ్ కేంద్రం పరిధిలోని కుటుంబానికి సంబంధించిన ఓటర్లు అందరు ఒకే పోలింగ్ కేంద్రం పరిధి లోనికి వచ్చే విధంగా జాబితా రూపొందించాలని తెలిపారు.మ్యాపింగ్,ఓటర్ల తొలగింపు ప్రక్రియలలో రాజకీయ పార్టీల నుండి నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సహకారం తీసుకోవాలని తెలిపారు.ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని,అర్హత గల ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,అదరపు కలెక్టర్ పి చంద్రయ్య,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,ఆయా మండలాల తహసిల్దార్లు ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం రూరల్ మండలం పోలీసు స్టేషన్ పరిధి,గోళ్ల గ్రామం

### మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం





కళ్యాణదుర్గం మే 29ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో గోళ్ల గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు, కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోగ్రామ మహిళలు, మహిళా అధికారులు, జి.ఎం.ఎస్.కె లు , ఎ.ఎస్.హెచ్.ఎ వర్కర్స్ ,అంగన్వాడీ వర్కర్స్ , యువతులు, విద్యార్థినులు పాల్గొన్నారు.మహిళల భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యంమహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని అధికారులు తెలిపారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేక శక్తి టీమ్‌లు, మహిళా హెల్ప్‌డెస్క్‌లు, సైబర్ క్రైమ్ విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వివరించారు.అవగాహన కల్పించిన ముఖ్యాంశాలుస్త్రీరక్ష పోర్టల్ ఄ శక్తి టీమ్ సేవలుప్రమాద సమయంలో మహిళలు వెంటనే సహాయం పొందేందుకు రూపొందించిన 'స్త్రీరక్ష పోర్టల్', 'శక్తి టీమ్' సేవల వినియోగంపై అధికారులు అవగాహన కల్పించారు. ఫిర్యాదు చేసిన ప్రతి మహిళకు గోప్యతతో కూడిన రక్షణ కల్పించబడుతుందని తెలిపారు.మహిళలపై నేరాల నివారణగృహహింస, వేధింపులు, బాల్య వివాహాలు, సోషల్ మీడియా మోసాలు, సైబర్ నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ భద్రతపై సూచనలుఅపరిచితుల ఫోన్ కాల్స్నకిలీ లింకులుఓడిపి మోసాలుఫేక్ సోషల్ మీడియా అకౌంట్లువంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. బ్యాంక్ వివరాలు, ఆధార్ సమాచారం, వ్యక్తిగత ఫోటోలు ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.చట్టాలపై అవగాహనపోక్సో (పి.ఓ.సి.ఎస్.ఓ) చట్టంమహిళల రక్షణ చట్టాలుమహిళల ఆస్తి హక్కులుగురించి ప్రతి మహిళకు కనీస అవగాహన అవసరమని అధికారులు పేర్కొన్నారు.మహిళలకు పోలీసు శాఖ సూచనలుఎలాంటి సమస్య వచ్చినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలి.వేధింపులు ఎదురైతే మౌనంగా ఉండకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలి.రాత్రి వేళల్లో లేదా కొత్త ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాలి.చిన్నారులపై అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే సమాచారం అందించాలి.మహిళల భద్రత కోసం గ్రామస్థులు కూడా పోలీసులకు సహకరించాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ సేవలుమహిళల భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ 24 గంటలు అప్రమత్తంగా పనిచేస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా ప్రత్యేక పట్రోలింగ్ బృందాలు, మహిళా సిబ్బంది, సైబర్ క్రైమ్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు.మహిళలు నిర్భయంగా జీవించే సమాజ నిర్మాణమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు అత్యవసర సహాయం కోసంపోలీస్ అత్యవసర సేవలు : 100 / 112మహిళల హెల్ప్‌లైన్ : 1091సైబర్ క్రైమ్ ఫిర్యాదులు : 1930మహిళల భద్రత కుటుంబ రక్షణకు, సమాజ అభివృద్ధికి బలమైన పునాది అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది

## పోలింగ్ బూత్ ఏజెంట్, మరియు ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్, అవగాహన సదస్సు



కళ్యాణదుర్గం మే 29:అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండల కేంద్రం లోని, శ్రీ శ్రీ శ్రీ అల్లీపిరా ఆశ్రమం దగ్గర,ల్ బిఎల్ఏ (బూత్ లెవెల్ ఏజెంట్,)ల అవగాహన సదస్సు మండల కన్వీనర్, కె. హనుమంత రాయుడు, అధ్యక్షతన పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, సమన్వయ కర్త,డా. తలారి రంగయ్య, హాజరయ్యారు.రంగయ్య సార్ మాట్లాడుతూ,పోలింగ్ బూత్ ఏజెంట్ అంటే ఏమిటి?పోలింగ్ రోజు ఒక రాజకీయ పార్టీ లేదా అభ్యర్థి తరఫున పోలింగ్ కేంద్రంలో కూర్చొని ఎన్నికల ప్రక్రియను పరిశీలించే వ్యక్తిని పోలింగ్ బూత్ ఏజెంట్ అంటారు.బూత్ ఏజెంట్ ముఖ్య



బాధ్యతలు:ఓటర్ల గుర్తింపు సరిగా ఉందో చూడటంనకిలీ ఓట్లు పడకుండా గమనించడంపోలింగ్ సజావుగా జరుగుతోందో పరిశీలించడంఅభ్యర్థి/పార్టీకి సంబంధించిన ఓటర్లను సహాయపడటం పోలింగ్ ముగిసిన తర్వాత అవసరమైన ఫార్మాలిటీస్‌లో పాల్గొనడంబి

### బూత్ ఏజెంట్ అర్హతలు:

భారత పౌరుడు కావాలిసాధారణంగా ఆ నియోజకవర్గ ఓటరు అయి ఉండాలిఅభ్యర్థి లేదా పార్టీ నుండి అధికారిక అనుమతి పత్రం ఉండాలిఎస్ఐఆర్ అంటే ఏమిటి?ఎన్నికల సందర్భంలో ఎస్ఐఆర్ అంటే సాధారణంగా:స్పెషల్ ఇంటెన్సివ్ ఎఫ్ ఐ ఆర్ రివిజన్(ఎస్ఐఆర్)ఇది ఓటరు జాబితా (ఎలెక్టోరల్ రోల్ ) ను పూర్తిగా పరిశీలించి సరిచేసే ప్రత్యేక ప్రక్రియ.

### ఎస్ఐఆర్ లో చేసే పనులు:

కొత్త ఓటర్ల నమోదుచనిపోయిన వారి పేర్లు తొలగింపు

డూప్లికేట్ ఓట్ల తొలగింపుచిరునామా మార్పులు సరిచేయడం

ఫోటో/వివరాల సవరణఎస్ఐఆర్ ఎందుకు ముఖ్యము?ఖచ్చితమైన ఓటరు జాబితా కోసంనకిలీ ఓట్లు తగ్గించడానికిప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడానికి

### ఈ ప్రక్రియలో పాల్గొనే వారు :

డిఎన్ఓ(బూత్ లేవే ఆఫీసర్)ఎన్నికల అధికారులురాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఏ లు)బి ఎల్ ఏ అంటే?బూత్ లెవెల్ అజెంట్,(బి ఎల్ ఏ)ఇది పార్టీ తరఫున ఓటరు జాబితా పరిశీలనలో సహకరించే ప్రతినిధి.బిఎల్ఎ లు ఎస్ఐఆర్ సమయంలో ఓటరు జాబితా లోపాలను గుర్తించి అధికారులకు తెలియజేస్తారు.అని తెలియజేశారు.పార్టీ కార్యకర్తల కోసం ముఖ్యమైన అంశాలు,పోలింగ్ బూత్ ఏజెంట్ ఄ ఎస్.ఐ.ఆర్ అవగాహన సమావేశం కోసంప్రతి బూత్‌లో బలమైన పార్టీ వ్యవస్థ ఉండాలి.బూత్ ఏజెంట్లు ఎన్నికల రోజు పూర్తి సమయం అప్రమత్తంగా ఉండాలి.ప్రతి ఓటరిని గౌరవంగా పలకరించి సహాయం చేయాలినకిలీ ఓట్లు, డూప్లికేట్ పేర్లు ఉంటే వెంటనే గుర్తించాలి,ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల పేర్లు నమోదు చేయించాలి,18 సంవత్సరాలు పూర్తి చేసిన యువతను ఓటరులుగా నమోదు చేయించాలి.చనిపోయిన వారి పేర్లు లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్లు తొలగించేలా చూడాలి,ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలు సరిచూడాలి,ప్రతి కార్యకర్త తన పరిధిలో ఉన్న కుటుంబాలతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలి,ప్రభుత్వ పథకాలు, పార్టీ కార్యక్రమాలు ప్రజలకు వివరించాలి.సోషల్ మీడియా ద్వారా పార్టీ సందేశాలను ప్రజలకు చేరవేయాలి.పోలింగ్ రోజు ఓటర్లను బూత్‌కు తీసుకురావడంలో సహకరించాలి.మహిళలు, యువత, వృద్ధ ఓటర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.పార్టీ




నిర్ణయాలు మరియు నాయకత్వ సూచనలు కచ్చితంగా పాటించాలి.ప్రతి బూత్‌లో గెలుపే లక్ష్యంగా సమిష్టిగా పని చేయాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి కేంద్ర కార్యాలయం నుంచి, పురుషోత్తం, సోషల్ మీడియా, యాక్టివేటీ, గోపి, మంజు, మరియు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీ మాదినేని ఉమామహేశ్వర నాయుడు, కుందుర్పి మండలం అబ్జర్వర్, ములకనూరు తిమ్మరాయుడు, తాలూకా బూత్ కమిటీల ఇన్చార్జ్, దొడ్ల తిప్పేస్వామి, వివిధ మండలాల కన్వీనర్లు, చంద్రశేఖర్ రెడ్డి, గోళ్ళ సూర్యనారాయణ, యం. స్. రాయుడు,ఎంపీపీ కమల నాగరాజు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు, ఎ.ఆర్. వన్నూరురెడ్డి, మాజీ వాల్మీకి స్టేట్ డైరెక్టర్, పాలాక్షి, మహిళా అధ్యక్షురాలు, నాగలక్ష్మి, మండల ఉపాధ్యక్షులు ,భీమప్ప,మాజీ మండల కన్వీనర్, సత్యనారాయణ శాస్త్రి, ప్రజా ప్రతినిధులు, మరియు వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, బూత్ కమిటీ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ ఏడాది 90 శాతానికి పడిపోయిన వర్షపాతం



న్యూఢిల్లీ : ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) శుక్రవారం వెల్లడించింది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా రుతుపవన వర్షపాతం దీర్ఘకాల సగటు (ఎల్‌పిఎ)లో 90 శాతంగా ఉండే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది. గత నెల ఏప్రిల్‌లో సగటు వర్షపాతం 92 శాతంగా ఉండే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది. అయితే ఏప్రిల్‌లో వేసిన అంచనా కంటే తాజాగా వేసిన వర్షపాతం తగ్గడం గమనార్హం. ఎల్‌నినో సమయంలో నైరుతి రుతుపవనాలు బలహీనపడి.. అవి వర్షపాతంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ఈ ఏడాది జూన్‌లో ఎల్‌నిన్ ఏర్పడి.. సీజన్ ద్వితీయార్థంలో రుతుపవనాలు బలపడతాయని అంచనా వేస్తున్నట్లు ఐఎమ్‌డి శుక్రవారం తెలిపింది. దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవన కాలంలో కురిసే వర్షపాతం, దీర్ఘకాల సగటు (ఎల్‌పిఎ)లో 90 శాతంగా ఉండే అవకాశం ఉంది. సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని సూచిస్తున్నట్లు శుక్రవారం ఐఎండి మీడియాకు వెల్లడించింది. ఇక ఏడాది ఈశాన్య భారతదేశంలో సాధారణ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇక వాయువ్య, మధ్య, దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలో సాధారణం కంటే తక్కువ రుతుపవన వర్షాలు కురుస్తాయని ఐఎండి అంచనా వేసింది. జూన్‌లో ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, బీహార్, జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో అక్కడక్కడా అధిక వడగాలుల రోజులు నమోదయ్యే అవకాశం ఐఎండి తెలిపింది. ఈ ఏడాది వర్షపాతం తగ్గడం వల్ల అది వ్యవసాయంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇప్పటికీ 47 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. వ్యవసాయానికి అననుకూల పరిస్థితులు ఏర్పడడం వల్ల గ్రామీణ ఆర్థిక పరిస్థితిపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని ఐఎండి సూచించింది.

## వినేష్ ఫోగట్ కి సుప్రీంకోర్టులో భారీ ఉపశమనం



న్యూఢిల్లీ : రెజ్లర్ వినేష్ ఫోగట్ సుప్రీంకోర్టులో భారీ ఉపశమనం లభించింది. మే 30న జరగనున్న ఆసియా గేమ్స్ 2026 సెలక్షన్ ట్రయల్స్ లో పాల్గొనేందుకు వినేష్ ఫోగట్ కు సుప్రీంకోర్టు శుక్రవారం అనుమతినిచ్చింది. గతంలో రెజ్లింగ్ లో పలుమార్లు దేశానికి గర్వకారణంగా నిలిచిన వినేష్ కి ఒక అవకాశం కల్పించాల్సి వుందని జస్టిస్ పి.ఎస్.నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఆమె ట్రయల్స్‌కు హాజరు కాలేదని, ఆమె ఆచూకీ తెలియలేదని విచారణ సమయంలో రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యు ఎఫ్ ఐ) వాదించింది. ఆమె తల్లి అయ్యారని, హర్యానా ఎమ్మెల్యేగా తన విధుల్లో నిమగ్నమై ఉన్నారని ఫోగట్ తరపున సీనియర్ న్యాయవాది మాధవి దివాన్ పేర్కొన్నారు. ఆమె మొదటి సారి తల్లి అయ్యారని, ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోర్టుకు తెలిపారు. ప్రస్తుతం వినేష్ ఫోగట్ కేవలం సెలక్షన్ ట్రయల్స్‌లో పాల్గొనే అవకాశం కోసమే ప్రయత్నిస్తున్నారని మాధవి దివాన్ తెలిపారు. " ఏవ్యక్తికైనా ముందు దేశమే ప్రధానమన్న కోర్టు వాదనతో ఆమె ఏకీభవించారు. ఆసియా క్రీడల సెలక్షన్ ట్రయల్స్ లో వినేష్ ఫోగట్ పాల్గొనడానికి మే 22న ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచ్ అనుమతినిచ్చిన సంగతి తెలిసిందే. ప్రసూతి అనంతరం రెజ్లింగ్ లోకి తిరిగి ప్రవేశిస్తున్న ఆమె వంటి ప్రముఖ క్రీడాకారిణిని పరిగణనలోకి తీసుకోకపోవడంతో డబ్ల్యుఎఫ్ఐ ఎంపిక విధానం వివక్షా పూరితంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేసింది.ు

## సిజెపి ఎక్స్ ఖాతా పునరుద్ధరణకు ఢిల్లీ హైకోర్టు తిరస్కరణ




న్యూఢిల్లీ : కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) ఎక్స్ ఖాతాను వెంటనే పునరుద్ధరించేందుకు ఢిల్లీ హైకోర్టు శుక్రవారం తిరస్కరించింది. భవిష్యత్ పరిణామాల దృష్ట్యా, ప్రభుత్వ వాదనలు విన్న తర్వాతనే అటువంటి ఉపశమనం కల్పించగలమని జస్టిస్ పురుషైంద్ర కుమార్ కౌరవ్ తెలిపారు. కేంద్రానికి నోటీసులు జారీ చేసి, తదుపరి విచారణను జూలై 6వ తేదీకి వాయిదా వేశారు. కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ప్రస్తుతం విదేశాల్లో ఉన్నందున, ఐటీ నిబంధనల కింద ఏర్పాటు చేసిన సమీక్షా కమిటీని వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా సంప్రదించవచ్చని కోర్టు పేర్కొంది. ఈ సమీక్షా కమిటీ ప్రతి రెండు నెలలకు కనీసం ఒకసారి సమావేశమై, ఐటీ నిబంధనల కింద కంటెంట్ లేదా సమాచారాన్ని నిరోధించడానికి జారీ చేసిన ఆదేశాలు చట్టానికి అనుగుణంగా ఉన్నాయో లేదా అనే విషయంపై తన పరిశీలనలను నమోదు చేస్తుందని కోర్టు వెల్లడించింది. పరిశీలన అనంతరం కమిటీ ఆదేశాలను రద్దు చేసి, అడ్డంకులను తొలగించే ఉత్తర్వులను జారీ చేయవచ్చని పేర్కొంది. తదుపరి విచారణ తేదీకి ముందే సమీక్షా కమిటీ ఆ అంశాలన్నింటినీ పరిశీలించాలని, నిర్ణయాన్ని రికార్డులో నమోదు చేయాలని పేర్కొంది. దీప్కే వర్చువల్‌గా హాజరయ్యేందుకు కోర్టు అనుమతించింది. మే 21న కేంద్రం సిజెపి ఎక్స్ ఖాతాను నిలిపివేసిన సంగతి తెలిసిందే.

## రక్షణ సహకారంపై అమెరికాతో భారత్ చర్చలు




సింగపూర్ : ఇండో- పసిఫిక్ ప్రాంతంలో రక్షణ, భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడానికి తమ నిబద్ధతను భారత్, అమెరికా శుక్రవారం పునరుద్ఘాటించాయి. సింగపూర్‌లో జరుగుతున్న షాంగ్రి-లా డైలాగ్ 2026 సందర్భంగా జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఇరు దేశాలు రక్షణ, భద్రతా విషయాల్లో సహకరించుకోనున్నట్లు వెల్లడించాయి. భారతదేశం నాటో సైనిక కమిటీ ఛైర్మన్, నాటో అడ్మిరల్ గియుసెప్పే కావో డ్రాగోన్‌తో కూడా సంప్రదింపులు జరిపింది. కాగా, సింగపూర్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశం సందర్భంగా భారత రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, యునైటెడ్ స్టేట్స్ ఇండోపాకామ్ (ఇండో-పసిఫిక్ కమాండ్) కమాండర్ అయిన అడ్మిరల్ శామ్యూల్ జె పపారోతో చర్చలు జరిపారు. ఈ విషయాన్ని రక్షణ శాఖ ఎక్స్‌లో పోస్టు చేసింది. పలు విషయాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించడం, ప్రపంచ పరిణామాలు మారుతున్న సమయంలో ఎదురయ్యే భద్రతా సవాళ్లపై దృష్టి సారించడం వంటి అంశాలను భారత రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ ఇండో పసిఫిక్ కమాండర్ అడ్మిరల్‌తో జరిగిన సమావేశంలో చర్చించారు. అలాగే కీలక బహుపాక్షిక రక్షణ సంస్థలతో నిర్మాణాత్మక భాగస్వామ్యానికి భారతదేశం కట్టుబడి ఉందని రక్షణ శాఖ ఎక్స్ పోస్టులో వెల్లడించింది. "స్థిరమైన, సురక్షితమైన సమ్మిళిత ఇండో-పసిఫిక్ కోసం భారతదేశ రక్షణ దౌత్యం" అనే అంశంపై జరిగిన ఒక విశిష్ట సమావేశంలో రాజాసింగ్ ప్రసంగించారు. ప్రాంతీయ భద్రత, వ్యూహాత్మక భాగస్వామ్యం పట్ల భారతదేశ దృక్పథాన్ని ఆయన పంచుకున్నారు. ఈ సంప్రదింపులకు సింగపూర్‌లోని భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే కూడా హాజరయ్యారని, ఇది ఈ సంప్రదింపులు భారతదేశ దౌత్య ప్రాముఖ్యతను నొక్కి చెబుతోందని రక్షణ శాఖ పోస్ట్ పేర్కొంది.


# ఇజ్రాయెల్ యుద్ధకాలపు సన్నద్ధత

### 2వేల పడకలతో భూగర్భ ఆస్పత్రి
### 2006 లెబనాన్ యుద్ధ పాఠాలతో నిర్మాణం

హైఫా చారిత్రక నగరం. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో భారత సైనికుల సాయంతో విముక్తి పొందిన నగరం. ఇజ్రాయెల్‌లో మూడో అతిపెద్ద నగరం. 'ఇజ్రాయెల్ శాన్ ఫ్రాన్సిస్కో' అని కూడా పిలుస్తుంటారు. అంతేకాదు.. ఒకప్పుడు యూదులు, అరబ్బుల సహజీవనానికి ప్రతీక. మరి ఇప్పుడు ప్రస్తావించుకోవడానికి ప్రధాన కారణం.. ఈ నగరం వీధుల కింద నిశ్శబ్దంగా సేవలందిస్తున్న భూగర్భ ఆస్పత్రి. సైరన్ల మోతలు సర్వసాధారణమైపోయిన ప్రాంతంలో వేలాది మంది ప్రాణాలను కాపాడుతోంది. లెబనాన్ సరిహద్దుకు సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైఫాలోని రాంబం హెల్త్ కేర్ క్యాంపస్‌లో ఈ భూగర్భ ఆస్పత్రి ఉంది. సాధారణ సమయాల్లో మూడంతస్తుల పార్కింగ్ స్థలంగా ఉండే ఈ నిర్మాణం అత్యవసర సమయాల్లో, 72 గంటల్లో 2వేల పడకల ఆస్పత్రిగా మారిపోతుంది. యుద్ధకాలం స్థైర్యానికి, అత్యవసర వైద్య సంసిద్ధతకు దీనిని ఏర్పాటు చేసింది. 2006 లెబనాన్ యుద్ధంలో నేర్చుకున్న పాఠాలతో ఇజ్రాయెల్ నిర్మించిన ఈ ఆస్పత్రి అసాధారణ పరిస్థితుల్లో ఒక ప్రపంచ నమూనాగా మారింది. యుద్ధకాల ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను అధ్యయనం చేస్తున్న దేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. నిరంతర క్షిపణి, డ్రోన్, రసాయన దాడులను సైతం తట్టుకునేలా నిర్మించారు. సముద్ర మట్టానికి దాదాపు తొమ్మిది మీటర్ల దిగువన ఉన్న ఈ హాస్పిటల్ ప్రపంచంలోనే ఏకైక భారీ భూగర్భ ఆసుపత్రి.

### నాలుగేళ్లలో.. రూ.1,154 కోట్లతో..

ఈ చారిత్రాత్మక ఆస్పత్రి నిర్మాణానికి నాలుగు సంవత్సరాలు పట్టింది. దాదాపు 120 మిలియన్ డాలర్లు ఖర్చయింది. మూడంతస్తుల్లో ఉన్న ఈ భూగర్భ వైద్య సముదాయాన్ని యుద్ధ సమయంలో క్షిపణి దాడులను తట్టుకునేలా నిర్మించారు. ఒకేసారి 2,200 మంది రోగులకు చికిత్స అందిస్తుంది. మధ్యధరా సముద్ర



తీరానికి సమీపంలో ఉన్న ఈ నరగంలో భూగర్భ నిర్మాణం ఒక పెద్ద ఇంజనీరింగ్ సవాలుగా నిలిచింది. దాదాపు 100 పంపులను ఉపయోగించి రెండేళ్ల పాటు ప్రతిరోజూ సముద్రపు నీటిని నిరంతరం బయటకు తోడేశారు. మళ్లీ నీరు చొరబడకుండా ఉండేందుకు ప్రత్యేక జలనిరోధక నిర్మాణ సామగ్రిని ఉపయోగించారు.

### పదివేల మందికి పైగా...

ఇరాన్‌పై దాడి ప్రారంభించిన నాటి నుంచి ఈ ఆస్పత్రి దేశవ్యాప్తంగా క్షిపణి దాడుల్లో గాయపడిన పదివేల మందికిపైగా చికిత్స అందించింది. 144 మంది ఇజ్రాయెల్ సైనికులు చికిత్స పొందారు. ప్రస్తుతం సుమారు 14 మంది సైనికులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దాడులు తీవ్రమైన తరువాత కేవలం ఎనిమిది గంటల్లోనే దాదాపు 900 మంది రోగులను భూగర్భంలోకి తరలించి ఆసుపత్రి తన అత్యవసర సంసిద్ధతను ప్రదర్శించింది.

ప్రధాన ఆస్పత్రి భవనంలోని రోగులను పటిష్టమైన ఈ నేలమాళిగకు వేగంగా తరలించారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా అక్కడ వైద్య బృందాలు చికిత్సను పునఃప్రారంభించాయి. వైద్యులు, నర్సులు, సాంకేతిక సిబ్బంది.. ప్రతి ఒక్కరికీ యుద్ధకాలపు బాధ్యతలు కేటాయించారు.

### డేకేర్ సెంటర్ కూడా...


ఆస్పత్రిలో ప్రస్తుతం 6,500 మంది నర్సులు, 2,000 మంది వైద్యులు పనిచేస్తున్నారు. క్షిపణి దాడుల సమయంలో వీరు తమ చికిత్సను కొనసాగిస్తారు. సంఘర్షణలు ఎక్కువ కాలం కొనసాగినా.. వైద్యులు, నర్సులు, సంరక్షకులు పిల్లల సంరక్షణ గురించి ఆందోళన చెందకుండా ఉండేందుకు ఇక్కడ ప్రసూతి విభాగం, మూడు నెలల నుంచి 12 ఏళ్ల వయసున్న 70 మంది పిల్లలుండేలా పూర్తిస్థాయి డేకేర్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఇటీవల దాడులు తీవ్రంగా ఉన్న సమయంలో వీరు దాదాపు నెలన్నర పాటు అజ్ఞాతంలోనే ఉండి వైద్య సేవలు అందించాల్సి వచ్చింది.

### మూడు రోజులైనా..

ఆసుపత్రిలో ఆహారం, పెట్రోల్, ఆక్సిజన్, వైద్య సామాగ్రి కూడా ఉన్నాయి. వీటితో మూడు రోజుల పాటు స్వయం సమృద్ధిగా ఉండగలదు. కరోనావైరస్ సంక్షోభ సమయంలో ఈ ఆసుపత్రిని వినియోగించారు. గుహలాంటి విశాలమైన ప్రదేశంలో రోగులకు చికిత్స చేయడంలో ఉన్న ఇబ్బందులను సిబ్బంది అప్పుడు తెలుసుకున్నారు. క్లాస్ట్రోఫోబియా (ఇరుకు ప్రదేశాలంటే భయం) ఉన్నవారి అసౌకర్యాన్ని తగ్గించాలని గోడలను పూల పోస్టర్లతో అలంకరించారు.

# కుట్రపూరిత దాడి!

కాంగ్రెస్ -- బిజెపి రెండూ కూడబలుక్కొని కేరళంలో సిపిఎం ప్రతిష్టను దెబ్బతీయటానికి బరి తెగించాయి. ఎన్నికలకు ముందు ఇడి నోటీసులు ఇవ్వటంతో మొదలైన రాజకీయ కుట్ర, బుధవారం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అద్దె ఇంటిపై దాడులకు తెగబడడం దాకా విస్తరించింది. దేశంలో ప్రతిపక్ష పార్టీలపైనా, నాయకులపైనా అవినీతి ఆరోపణలు గుప్పించడం, ఆ తరువాత తన గుప్పిట్లో పెట్టుకున్న దర్యాప్తు సంస్థల చేత దాడులు చేయించడం కేంద్రంలోని మోడీ-షా ప్రభుత్వం చాలాకాలంగా అనుసరిస్తున్న మోసకారి మూస నమూనా! ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్, జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్‌ల



మీద సాగించిన దాష్టీకం, ఆ కేసుల్లో నిజం లేదని కోర్టుల్లో నిర్దోషిత్వం రుజువు కావడం దేశ ప్రజల మదిలో ఎప్పటికీ నిలిచి ఉంటుంది. తరువాతి కాలంలో నిజం ఏమిటో జనానికి తెలిసినా పర్లేదు; ఈలోగా అవినీతి పంకిలం అంటించి రాజకీయ లబ్ధి పొందాలనే బిజెపి కుట్రపూరిత వ్యూహం అత్యంత దిగజారుడుతనానికి నిదర్శనం. ప్రజాస్వామ్య స్ఫూర్తికి, మానవీయ విలువలకు తీరని కళంకం! అవినీతితోనూ, అవినీతిపరులతోనూ నిండా మునిగిపోయిన బిజెపికి అవకతవకలపై విచారణో, విలువల పరిరక్షణో ప్రాధాన్య అంశం కాదు. ఆ పేరుతో ఆయా పార్టీలను, నాయకులను తన చెప్పుచేతల్లో ఉంచుకోవడం, తాను చేపట్టే ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలపై నోరెత్తకుండా చూసుకోవటం కీలకమైన విషయం! అందుకోసం సిబిఐ, ఇడి, ఐటి, ఎన్‌ఐఎ వంటి ప్రభుత్వ సంస్థలను తన పెంపుడు చిలకలుగా మార్చుకొంది. నిండా అవినీతిలో కూరుకుపోయిన ఇతర పార్టీల నాయకులు జీ హుజుర్ అంటూ కాషాయ పార్టీ కండువా కప్పుకుంటే కేసులన్నీ అటకెక్కుతున్నాయి. అవినీతి బురద మొత్తం ఎటో కొట్టుకుపోతోంది. అవినీతిపరులకు అండదండలిచ్చిన బిజెపి పాలకుల నీతిమాలిన దృష్టాంతాలు గడిచిన పన్నెండేళ్లలో కోకొల్లలు! అత్యంత ప్రమాదకరమూ, నీతిబాహ్యమూ అయిన ఈ ధోరణి దేశానికి తీవ్రమైన హాని కలిగిస్తుంది. పాలనను ఒక బాధ్యతగా భావించే సిపిఎం పారదర్శకతను ఒక ప్రామాణికంగా తీసుకొని పనిచేస్తుంది. అవినీతికి ఆమడదూరంలో ఉంటుంది. అలాంటి పార్టీ పైనా, పాలన పైనా ఇష్టానుసారం ఆరోపణలు గుప్పించడం, జరిగిన అభివృద్ధిని మరుగునపర్చి, జరగని అవకతవకలను నేతలకు అంటగట్టడం కేరళంలో కాంగ్రెస్ -- బిజెపి ఒక వ్యూహం ప్రకారం చేస్తూ వచ్చాయి. మసాలా బాండ్ల నిధులు దుర్వినియోగం అయ్యాయంటూ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు, ఆర్థిక మంత్రి థామస్ ఐజాక్‌కు ఇడి నోటీసులు ఇచ్చింది. విజయన్ కుమార్తె నిర్వహణలోని సంస్థ అందించిన సేవల నిమిత్తం పొందిన ప్రతిఫలాన్ని వివాదాస్పదం చేసి, మనీ లాండరింగ్ సెక్షన్లు బనాయించింది. ఎన్నికల్లో వాటిని ప్రచారాస్త్రాలుగా వాడాలనేది వారి దుర్మార్గపు ఎత్తుగడ. రాహుల్ గాంధీ ఇంకో రెండడుగులు ముందుకేసి, పినరయి విజయన్‌ను ఎందుకు అరెస్టు చేయరంటూ ప్రశ్నించాడు! కేరళంలో అధికారంలోకి వచ్చిన మరు క్షణం నుంచి ఒకపక్క కాంగ్రెస్, మరోపక్క సంఘ్ పరివార్ శక్తులూ సిపిఎంపై దాడులకు తెగబడ్డాయి. దానికి కొనసాగింపుగా కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను ఉసిగొలిపి, పార్టీ ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తోంది. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ -- బిజెపి రెండూ కుమ్మక్కై కుటిల రాజకీయానికి పాల్పడడం ద్వారా వాటి నిజరూపం ఏమిటో వెల్లడి చేసుకున్నాయి. కమ్యూనిస్టు పార్టీని అంతం చేయాలని, కుతంత్రాలతో అడ్డుకోవాలని దేశంలో ఎర్రజెండా పుట్టుక నుంచే విఫలయత్నాలు జరిగాయి. పెషావర్, మీరట్ కుట్ర కేసులు మొదలుకొని, తెలంగాణ రైతాంగ పోరాట కాలంలో నిషేధం దాకా, కేరళలో ఏర్పడ్డ మొట్టమొదటి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూల్చేయడం, పశ్చిమ బెంగాల్‌లో 1972 -- 77 మధ్య అర్ధ ఫాసిస్టు బీభత్సకాండ వరకూ పాలకులు చేపట్టిన నిర్బంధాలూ, నిషేధాలూ, కేసులూ, కుట్రలూ అనేకం. కమ్యూనిస్టు పార్టీ వాటన్నింటినీ అధిగమిస్తూ పురోగమించింది. ప్రజల పక్షాన నికరంగా నిలబడి, ఆ ప్రజల అండతోనే ఎన్నో విజయాలు సాధించింది. ఇప్పుడు కేరళంలో కాంగ్రెస్ -- బిజెపి ఉమ్మడిగా సాగిస్తున్న దుష్ప్రచారాన్ని, దుర్మార్గ దాడులను, కేసులను ఆ విధంగానే ధైర్యంగా ఎదుర్కొంటుంది. ఎక్కడా, ఎప్పుడూ బెదిరింపులకు, కేసులకు తలవొంచకుండా ముందుకు సాగుతుంది. విలువలకు నిలబడుతుంది. ఎలాంటి కుట్రలూ, కుతంత్రాలనైనా ప్రజల మద్దతుతో తిప్పికొడుతుంది. విజయన్ ఇంటిపై కుట్రపూరిత దాడుల గురించి తెలిసిన వెంటనే దేశమంతా వెల్లువెత్తిన నిరసనలే ఎర్రజెండా పట్ల ప్రజల నమ్మకానికి నిదర్శనం. కుమ్మక్కు పార్టీల కుట్రలూ, కుత్సితాలూ సిపిఎం నీతీ నిజాయితీ ముందు కుప్పకూలక తప్పదు!

# ఉపాధ్యాయులే లక్ష్యంగా మారితే ఎలా?


డియర్ సీఎం గారు.. మా అనుభవాలకూ విద్యా సంస్కరణల్లో కాస్త అవకాశం ఇవ్వండి. విద్యపై అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తామని ప్రభుత్వ ఏర్పాటుకు ముందు నుండి మీరు చెప్తూ రావడం, వచ్చీ రాగానే అనేక సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న బదిలీలు, పదోన్నతులు పూర్తి చేయడం, పాఠశాలలకు ఉచిత విద్యుత్, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ పేరిట మౌలిక వసతులు, పారిశుధ్య కార్మికులను మంజూరు చేయడం, రెండో విడత పదోన్నతులివ్వడం, బకాయిలు, డీఏలు, పీఆర్సీల సంగతి ఎలా ఉన్నా మొదటి తారీఖునే జీతాలు ఇవ్వడం ఇలా ఒక పాజిటివ్ వైబ్రేషన్‌తో ఉపాధ్యాయ, విద్యా లోకంలో ఆశలు చిగురించాయి. ఆగస్టు 3న పదోన్నతులు పొందిన టీచర్లతో స్టేడియంలో సమావేశం ఏర్పాటు చేసి ఇచ్చిన భరోసా, మాట్లాడిన మాటలు మరింత ప్రోత్సాహాన్నిచ్చాయి. విద్యకు మంచి రోజులు రాబోతున్నాయని నాతో సహా ఉపాధ్యాయ సంఘాలు సహా విద్యావేత్తలు అందరూ భావించారు. తమ తమ ప్రతిపాదనలు విద్యా కమిషన్‌కు అందజేశారు.

**టీచర్ల వేతన స్కేళ్లు ఎక్కువనా?**

క్షేత్రస్థాయి అనుభవాలను కొన్నింటిని అయినా పరిగణలోకి తీసుకుంటారని భావించారు. కానీ తీరా కమిషన్ వెలువరించిన నివేదిక ఉపాధ్యాయులే లక్ష్యంగా సాగుతుందని, విద్యకు ఏకైక దిక్కుగా ఉన్న పల్లె సర్కార్ బడులు ఆచూకీ కోల్పోయే స్థితి, గతి వస్తుందని ఊహించలేదు. నిజాం కాలం నుండి పోరాడి సాధించుకున్న శాస్త్రీయమైన వేతన స్కేళ్లు ఇలా మార్కెట్ ధరలకంటే హెచ్చుగా ఉన్నాయని కమిషన్ సూత్రీకరిస్తుందని అనుకోలేదు. ఆ ప్రతిపాదనను విద్యాలోకం జీర్ణించుకోలేకపోతున్నది.

**పల్లెబడులను టార్గెట్ చేయడం న్యాయమా?**

ఇక విద్యా విధానం విషయానికొస్తే, సుమారు రెండున్నర దశాబ్దాలపైగా అనుభవం ఉన్న నా లాంటి ఉపాధ్యాయులకు అటు కమిషన్‌తో కానీ, ఇటు మీతో, ప్రభుత్వంతో మాట్లాడే, అనుభవాలను పంచుకునే అవకాశాలు రాలేదు. విద్యను బాగు చేయాలన్న మీ కోరికలకు, ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితులకు, విద్యాహక్కు చట్ట స్ఫూర్తికి లోబడిన గ్రామీణ పాఠశాలల అందుబాటుకు భిన్నంగా కమిషన్ ప్రతిపాదనలు సాగాయి. ఉపాధ్యాయులపై ద్వేషం, అంటరానితనం కొట్టొచ్చినట్లుగా కనిపించింది. పల్లె బడులు అనాదిగా తల్లి పాత్రనే పోషిస్తున్నాయన్న విషయాన్ని నివేదిక



విస్మరించినట్లుగా తోచింది. ప్రైవేటు కార్పొరేట్ పట్ల ఉన్న ఆకర్షణను ఒక బలహీనతగా తీసుకొని ప్రభుత్వం అదే దారిలోకి పోవాలని ప్రయత్నించాలను కోవడం ఆశ్చర్యాన్ని ఇచ్చింది. మాతృభాషను మరీ పరాయి దాన్ని చేయడం, రవాణా ఉంది కాబట్టి అందుబాటు ఉందనడం దారుణమనిపించింది.

**పబ్లిక్ స్కూల్ పెడితే మిగతావి మూసేయాలి!**

కమిషన్ చేపట్టిన సర్వే మేరకు ఉపాధ్యాయులకు మూడు గంటల సమయం కూడా బోధనకు దొరకడం లేదంటూనే, వారం వారం మధ్యాహ్న భోజనం బిల్లులు చేయాలని, ప్రతిరోజు పర్యవేక్షణ, రుచి చూడాలని మరిన్ని ఒత్తిడి బాధ్యతలను పెంచారు. పబ్లిక్ స్కూళ్లే అన్నిటికీ పరిష్కారం అనడం, నిర్వహణ వ్యయమే సుమారు 36,000 కోట్లు కావాలనడం, అటు ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లకు 23,800 కోట్లు అవసరం అనడం, దాంతో అదనంగా ఏడు లక్షల మందికే లబ్ధి చేకూరుతుందని అంచనా వేయడం మనసుకు చాలా కష్టంగా అనిపించింది. గ్రామంలో బడులు, టీచర్లు కేవలం విద్యనే కాక ఒక సామాజిక చైతన్యం చేయడం, ప్రభుత్వ పథకాలను కింది స్థాయికి తీసుకువెళ్లడం, ప్రతి కిలోమీటర్ పరిధిలో ఉంటున్నందున ప్రభుత్వానికి ప్రజలకు నిజమైన వారధిగా పనిచేయడం అనే స్ఫూర్తిని తుంగలో తొక్కేయడం తీవ్ర విచారణకు గురిచేసింది. నిజానికి వారు చెబుతున్నట్లుగా ఈరోజు ఒక మండలంలో ప్రభుత్వ విద్యపై ఆధారపడిన విద్యార్థుల సంఖ్య 1500 నుండి 2000 ఎక్కడా లేదు. అలాంటప్పుడు ఒక పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తే మిగతా పాఠశాలలన్నీ విధిగా మూసేయవలసిందే.

**మండల వారీగా అంచనాలు కావాలి!**

ఒక కామన్ నిర్ణయం రాష్ట్రమంతటికి సరిపోదు. గ్రామీణ, పాక్షిక పట్టణ, పట్టణ, నగర ప్రాంతాలు ఉంటాయి కనుక ప్రస్తుత ప్రభుత్వ విద్యా విధానానికి ఊతమివ్వాలన్నా, ఊపిరి పోయాలన్నా మండల వారీగా అంచనాలు జరగాలి. ఎన్ని పాఠశాలలు అత్యవసరం. ఎన్ని తాత్కాలికంగా మూసేయవచ్చు అని ఆలోచిస్తే, అత్యంత తక్కువ రవాణాతో బడులని బతికించవచ్చు. విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి సూత్రాన్ని పక్కకు పెట్టి ప్రస్తుత ఉపా ధ్యాయ సంఖ్యనే తరగతికొకరుగా సర్దుబాటు చేయవచ్చు. మూసివేసిన పాఠశాలలను పూర్వ ప్రాథమిక విద్యకు చక్కగా వినియోగించుకోవచ్చు. ఇలాంటి పాఠశాలలను మండలంలో రెండేసి గ్రహించి, కామన్ కిచెన్ ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో బడి వ్యవస్థను బట్టకట్టించవచ్చు.

**30 వేల కోట్లు ఆదా..**

ఇక బడిబాట నడిచే జూన్ మాసాంతం వరకు ఇతర సర్దుబాట్లు పూర్తి చేసుకుని జూలై ప్రారంభం నుండి విద్యా బోధనకు సంసిద్ధంగా ఉండవచ్చు. ఈ విధానానికి ప్రజలు అంగీకారం తెలిపితే భవిష్యత్తులో పబ్లిక్ స్కూళ్ల వైపుగా అడుగులు వేయడానికి ఆస్కారం ఉంటుంది. ప్రస్తుతం మండలానికి 10 కోట్లు చొప్పున 6,120 కోట్లు సరి పోతాయి లేదా అంతకన్నా తక్కువతో కూడా సరిపుచ్చవచ్చు. అంటే పబ్లిక్ స్కూల్స్ నిర్మాణ వ్యయంలో సుమారు 30 వేల కోట్లు ఆదా అవడంతో పాటుగా నిర్వహణ వ్యయం ఒక పైసా కూడా అదనంగా ఉండదు. ఇది నిజమైన పబ్లిక్ స్కూళ్ల వైపు అడుగులు వేసే ప్రక్రియగా ఉంటుంది.

**గురుకులాలను ఇంటెగ్రేట్ చేయడం మంచిదే!**

అయితే రకరకాల కులాల గురుకులాలను ఇంటిగ్రేట్ చేయడం ఓ మంచి పరిణామం. దీనిని ఎక్కడైతే సొంత భవనాలు లేవో, అక్కడ మాత్రమే ప్రయోగాత్మకంగా అమలు చేయాలి. కాంప్లెక్స్‌లను రద్దు పరచి మండలానికి ఒక అకాడమిక్, ఒక అడ్మినిస్ట్రేటివ్ విద్యాధికారి ఉండేలా చూడాలి. డివిజన్‌ల వారీగా ఉపవిద్యాధికారులు, రెగ్యులర్ జిల్లా విద్యాధికారులు ఉండాలి. బోధనేతర పనులను, క్లరికల్ అంశాలను నూటికి నూరుపాళ్లు తగ్గించి బోధన వైపుగా, నాణ్యత వైపుగా, టీచర్లకు అధికంగా ఆంగ్ల నైపుణ్యాల శిక్షణ మార్గంలో పనులు ప్రారంభించాలి. అప్పుడే ప్రజా ప్రభుత్వ విద్యా లక్ష్యం నెరవేరుతుంది. లేదంటే పునాదిగా ఉన్న పల్లె సర్కారు బడులు అంతరించిపోతే పల్లెల్లో చైతన్యం అంతరించిపోతుంది.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

శనివారం - 30 -మే - 2026

# రోజు రోజుకీ తీవ్రతరమవుతున్న ఎండలు.. జాగ్రత్తలు తప్పనిసరి అంటున్న వైద్యులు..



ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. భారత వాతావరణ శాఖ ఇప్పటికే హీట్‌వేవ్ హెచ్చరికలు జారీ చేయగా, ఉష్ణోగ్రతలు 44 నుంచి 46 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవుతున్నాయి. ఈ తీవ్రమైన వేడి ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, బయట పనులు చేసే కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రుల్లో కూడా వేడి కారణంగా వచ్చే అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతున్నట్లు వైద్య వర్గాలు చెబుతున్నాయి. గత కొన్ని వారాలుగా ఆసుపత్రుల ఔట్‌పేషెంట్ విభాగాలు, అత్యవసర విభాగాలకు డీహైడ్రేషన్, హీట్ ఎగ్జాషన్, హీట్ స్ట్రోక్ ప్రారంభ లక్షణాలతో బాధపడుతున్న రోగులు అధికంగా వస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఎండ తీవ్రత కొనసాగితే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

### వీరిలో సమస్యలు అధికం..

మధ్యతరహా నుంచి పెద్ద ఆసుపత్రుల వరకు ప్రతిరోజూ సుమారు 10 నుంచి 15 మంది వరకు వేడి సంబంధిత సమస్యలతో చికిత్స కోసం వస్తున్నారని సమాచారం. ముఖ్యంగా వరుసగా ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే రోజులలో కేసులు మరింత పెరుగుతున్నాయని చెబుతున్నారు. వీరిలో కొంతమందిని ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందించాల్సి వస్తోంది. 60 ఏళ్లు దాటిన వృద్ధులు, డయాబెటిస్ లేదా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. అలాగే 20 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన బయటి పనులు చేసే కార్మికులు కూడా హీట్‌వేవ్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నారులు తగినంత నీరు తాగకపోవడం, పూర్తిగా సంరక్షకులపై ఆధారపడటం వల్ల ప్రమాదానికి గురవుతున్నారని నిపుణులు చెబుతున్నారు. పురుషులు ఎక్కువసేపు బయట పనులు చేయడం వల్ల వారిలో ఈ సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయి.



### ఈ లక్షణాలు కనిపిస్తే..

వేడి కారణంగా సాధారణంగా డీహైడ్రేషన్, బలహీనత, తల తిరగడం, తలనొప్పి, వాంతుల భావన, కండరాల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. పరిస్థితి తీవ్రమైతే గందరగోళం, స్పృహ కోల్పోవడం వంటి హీట్ స్ట్రోక్ లక్షణాలు కూడా కనిపిస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇక చర్మ సంబంధిత సమస్యలు కూడా అధికమవుతున్నాయి. చెమట ఎక్కువగా పట్టడం వల్ల హీట్ రాషెస్, సన్‌బర్న్, చర్మంపై మంటలు, పుండ్లు వంటి సమస్యలు ఎక్కువగా నమోదవుతున్నాయి. ముఖ్యంగా పిల్లలు, బయట ఎక్కువసేపు పనిచేసేవారిలో ఇవి సాధారణంగా కనిపిస్తున్నాయి.

### ఈ సూచనలు పాటించాలి..

వేడి నుంచి రక్షణ పొందాలంటే తగినంత నీరు, ఎలక్ట్రోలైట్ పానీయాలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఎండలో ఎక్కువసేపు తిరగకుండా ఉండటం మంచిదని చెబుతున్నారు. పలుచని, సడలిన కాటన్ దుస్తులు ధరించడం, టోపీలు, గొడుగులు ఉపయోగించడం, సన్‌స్క్రీన్ వాడటం అవసరమని సూచిస్తున్నారు. అలాగే మద్యం, అధిక కాఫీ తీసుకోవడం తగ్గించాలి. ఇళ్లలో సరైన గాలి ప్రసరణ ఉండేలా చూసుకోవాలి. వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని ప్రత్యేకంగా గమనిస్తూ, ఏవైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా ప్రమాదాలను తగ్గించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# చిన్నారుల్లోనూ వస్తున్న ఫ్యాటీ లివర్ సమస్య.. ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త అంటున్న వైద్యులు..



పిల్లల్లో ఫ్యాటీ లివర్ సమస్య గత కొన్నేళ్లుగా ఆందోళనకరంగా పెరుగుతోంది. ఒకప్పుడు పెద్దవారిలో మాత్రమే కనిపించిన ఈ సమస్య ఇప్పుడు చిన్నారుల్లో కూడా నమోదవుతుండటం వైద్య నిపుణులను కలవరపెడుతోంది. అధికంగా జంక్ ఫుడ్ తీసుకోవడం, గంటల కొద్దీ మొబైల్ లేదా టీవీ ముందు గడపడం, శారీరక శ్రమ తగ్గిపోవడం, బాల్యంలోనే ఊబకాయం పెరగడం వంటి అంశాలు దీనికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం వల్ల ప్రారంభమయ్యే ఈ సమస్యను తొలిదశలోనే గుర్తిస్తే జీవనశైలిలో మార్పులతో నియంత్రించవచ్చు. అయితే లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే కాలేయ నష్టం, సిరోసిస్ వంటి తీవ్రమైన సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### కారణం లేకుండానే అలసట..

పిల్లల్లో ఎలాంటి కారణం లేకుండానే తరచూ అలసట కనిపించడం ఫ్యాటీ లివర్‌కు సంకేతం అని అంటున్నారు. పెద్దగా శారీరక శ్రమ చేయకపోయినా పిల్లలు ఎప్పుడూ నీరసంగా ఉండటం, శక్తి తగ్గిపోవడం, సాధారణ పనులకే అలసిపోవడం వంటి లక్షణాలను తల్లిదండ్రులు గమనించాలి. శరీరంలో శక్తి స్థాయిలు తగ్గిపోవడం కాలేయ పనితీరు దెబ్బతినడానికి సూచనగా భావించాలి. చర్మంలో వచ్చే కొన్ని మార్పులు కూడా ఫ్యాటీ లివర్ ప్రమాదాన్ని సూచిస్తాయి. ముఖ్యంగా మెడ చుట్టూ నల్లని మచ్చలు కనిపించడం, చర్మం కాంతి కోల్పోవడం లేదా అనారోగ్యంగా కనిపించడం వంటి లక్షణాలు ఇన్సులిన్ రెసిస్టెన్స్‌తో పాటు కాలేయ సమస్యలకు సంకేతాలుగా ఉంటాయి. ఇలాంటి మార్పులను తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

### తరచూ జీర్ణ సమస్యలు..

పిల్లలకు తరచూ కడుపు ఉబ్బరం, కుడి వైపు పై భాగంలో స్వల్ప నొప్పి లేదా అసౌకర్యం ఉండటం కూడా ఫ్యాటీ లివర్‌కు సంబంధించిన లక్షణంగా భావించాలి. ముఖ్యంగా ఆహారపు అలవాట్లతో సంబంధం లేకుండా ఈ సమస్య పదేపదే వస్తుంటే జాగ్రత్త అవసరం. కాలేయం ఒత్తిడికి గురైనప్పుడు ఇలాంటి సంకేతాలు కనిపించే అవకాశముంటుంది. నగర ప్రాంతాల్లో పిల్లల్లో ఫ్యాటీ లివర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ప్రాసెస్డ్ ఫుడ్, అధిక చక్కెర ఉన్న పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయ కణాల్లో కొవ్వు పేరుకుపోతుంది. శారీరక చలనం తగ్గిపోవడం వల్ల ఆహారం సరిగా జీర్ణం కాకపోవడం కూడా సమస్యను మరింత పెంచుతోంది. మొబైల్ ఫోన్లు, వీడియో గేమ్స్ కారణంగా పిల్లలు బయట ఆడుకోవడం తగ్గించడంతో ప్రమాదం పెరుగుతోంది.

### అధిక బరువు..

అధిక బరువు లేదా ఊబకాయం ఉన్న పిల్లల్లో ఈ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కుటుంబంలో మధుమేహం చరిత్ర ఉన్నా ప్రమాదం పెరుగుతుంది. అధిక చక్కెర ఉన్న ఆహారాలను తరచూ తీసుకోవడం, వ్యాయామం లేకపోవడం వంటి అంశాలు కూడా కాలేయంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఫ్యాటీ లివర్‌ను తొలి దశలో గుర్తిస్తే పిల్లల్లో పూర్తిగా నియంత్రించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా గ్రేడ్-1 దశలో జీవనశైలిలో మార్పులు తీసుకొస్తే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. బయట ఆటలను ప్రోత్సహించడం, పండ్లు, కూరగాయలు, సంపూర్ణ ధాన్యాలతో కూడిన ఆహారం ఇవ్వడం, జంక్ ఫుడ్, చక్కెర పానీయాలను తగ్గించడం చాలా ముఖ్యం. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించడం ద్వారా సమస్యను ముందుగానే గుర్తించవచ్చు. పిల్లల్లో నిరంతర అలసట, చర్మంలో మార్పులు, అకస్మాత్తుగా బరువు పెరగడం లేదా రక్తపరీక్షల్లో అసాధారణ ఫలితాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరం. చిన్న చిన్న జీవనశైలి మార్పులు పిల్లలను దీర్ఘకాలిక కాలేయ సమస్యల నుంచి కాపాడుతాయి.

# ఏఐ సృష్టికర్తకే తప్పని అభద్రతా భావం

కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్న ఓపెన్‌ఏఐ అధినేత సామ్ ఆల్ట్‌మాన్ తన సొంత ఉత్పత్తిపైనే సంచలన వ్యాఖ్యలు చేశారు. యాపిల్ కంప్యూటర్ల (మ్యాక్) కోసం ఓపెన్‌ఏఐ కొత్తగా 'కోడెక్స్' స్టాండలోన్ యాప్‌ను విడుదల చేసిన తరుణంలో ఆయన తన వ్యక్తిగత అనుభవాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఇటీవల కోడెక్స్ టూల్‌ను ఉపయోగించి ఆల్ట్‌మాన్ స్వయంగా ఒక అప్లికేషన్‌ను రూపొందించారు. ఆ ప్రక్రియలో భాగంగా కొన్ని మార్పుల కోసం ఏఐని సలహాలు అడగగా అది ఇచ్చిన ఐడియాలు ఆయన ఊహించిన దానికంటే అద్భుతంగా ఉన్నాయట. ఈ విషయాన్ని ఎక్స్(గతంలో ట్విట్టర్)లో పేర్కొంటూ.. 'ఏఐ ఇచ్చిన ఐడియాలు చూసిన సమయంలో నేను కొంచెం పనికిరాని వాడినని (ఖంవశ్రీవం) భావించాను. అది నన్ను కొంత విచారానికి గురిచేసింది' అని ఆయన నిజాయితీగా ఒప్పుకున్నారు. ఒక ఏఐ సృష్టికర్త తాను చేసిన యాప్ ఇచ్చిన సమాధానం చూసి అభద్రతకు లోనవ్వడం ఇప్పుడు టెక్ వర్గాల్లో చర్చనీయాంశమైంది.




### కోడెక్స్ మాక్ యాప్

ఓపెన్‌ఏఐ విడుదల చేసిన ఈ కొత్త మాక్ యాప్ డెవలపర్ల పనితీరును పూర్తిగా మార్చేయనుంది. దీని ప్రత్యేకతలు గమనిస్తే.. ఒకేసారి ఒక చాట్‌బాట్‌తో కాకుండా సమాంతరంగా ఒకటి కంటే ఎక్కువ ఏఐ ఏజెంట్లతో పని చేయవచ్చు. కోడింగ్ కష్టాలను తగ్గించి డెవలపర్లు తమ ఆలోచనలను సులభంగా అమలు చేసేలా ఈ యాప్ రూపొందించినట్లు చెప్పారు. ఈ ఏఐ ఏజెంట్లు కేవలం సలహాలు ఇవ్వడమే కాకుండా వినియోగదారు తరఫున కోడ్ రాయడం, దాన్ని మెరుగుపరచడం, ఇమేజ్ జనరేషన్ వంటి పనులను కూడా చేయగలవు.

### మార్కెట్‌లో పెరుగుతున్న పోటీ

గత నెలలో దాదాపు ఒక మిలియన్ మంది డెవలపర్లు కోడెక్స్‌ను ఉపయోగించినట్లు ఓపెన్‌ఏఐ వెల్లడించింది. ఆంత్రోపిక్, కర్సర్ వంటి సంస్థల నుంచి గట్టి పోటీ ఎదురవుతున్న నేపథ్యంలో యాపిల్ వినియోగదారుల కోసం ఈ ప్రత్యేక యాప్‌ను తీసుకురావడం వ్యూహాత్మక అడుగుగా కనిపిస్తోంది.

### వినియోగదారులకు బంపర్ ఆఫర్

ప్రస్తుతం కోడెక్స్ సేవలు ఓపెన్‌ఏఐ ప్లస్, ప్రో, ఎంటర్‌ప్రైజ్ సబ్‌స్క్రిప్షన్లు ఉన్నవారికి అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ కొత్త యాప్ విడుదల సందర్భంగా ఉచిత వినియోగదారులకు కూడా పరిమిత కాలం పాటు కోడెక్స్ యాక్సెస్‌ను కల్పిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. అలాగే ఇప్పటికే ఉన్న పెయిడ్ యూజర్లకు రేట్ లిమిట్స్ రెట్టింపు చేసింది.

# 'భారత్-విస్తార్'తో డిజిటల్ అండ!




భారతీయ వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విడివిడిగా ఉన్న వ్యవసాయ పరిశోధనలను, డేటాను ఏకీకృతం చేస్తూ కృత్రిమ మేధ (ఏఐ) ఆధారంగా రైతులకు నేరుగా సలహాలు అందించేలా 'భారత్-విస్తార్' అనే సరికొత్త డిజిటల్ వ్యవస్థను రూపొందించింది. అగ్రిస్టాక్ పోర్టల్స్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐకార్) ప్యాకేజీలను ఏఐ సిస్టమ్‌లతో అనుసంధానించడం ద్వారా సాగును మరింత లాభసాటిగా మార్చడమే దీని ప్రధాన లక్ష్యం.

ఏఐ టూల్ ఎందుకు?

ప్రస్తుతం మన దేశంలో అనేక ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, స్టార్టప్‌లు విత్తన అభివృద్ధి నుంచి సప్లై చైన్ వరకు వేర్వేరు ప్రాజెక్టులపై పనిచేస్తున్నాయి. అయితే ఈ సమాచారం అంతా ఒకే చోట లేకపోవడం వల్ల ఆశించిన ఫలితాలు అందడం లేదు. భారత్-విస్తార్ ద్వారా ఈ వనరులన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొస్తారు. అగ్రిటెక్ స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలు ఉత్పత్తి చేసే భారీ డేటాను ఏఐ విశ్లేషించి రైతులకు అర్థమయ్యేలా వివరిస్తుంది.

### రైతులకు చేకూరే ప్రయోజనాలు

దీని ద్వారా సాధారణ సమాచారం కంటే నిర్దిష్టమైన, ధ్రువీకరించిన శాస్త్రీయ సలహాలు రైతులకు అందనున్నాయి. ఐకార్ శాస్త్రీయ పరిశోధనలను నేరుగా డిజిటల్ రికార్డులతో అనుసంధానించడం ద్వారా పొలంలోని పరిస్థితిని బట్టి సలహాలు అందుతాయి. సంక్లిష్టమైన శాస్త్రీయ డేటాను రైతులకు వారి స్థానిక భాషల్లోనే సులువుగా అర్థమయ్యేలా ఈ ఏఐ టూల్ సర్వీసులు అందిస్తుంది. కరువు, వరదలు లేదా తెగుళ్ల దాడుల గురించి అగ్రిస్టాక్ ద్వారా ముందస్తుగా హెచ్చరికలు అందుతాయి. ఇది కేవలం సమాచారానికే పరిమితం కాకుండా ప్రభుత్వ పథకాల అమలు, రుణాలు అందజేయడం, బీమా సేవలను వేగవంతం చేయడానికి సహాయపడుతుంది.

### ప్రైవేట్ సంస్థలకు భాగస్వామ్యం

ఈ వ్యవస్థ కేవలం ప్రభుత్వానికే పరిమితం కాదు. యూనిఫైడ్ ఫార్మర్ సర్వీస్ ఇంటర్ ఫేస్ (యూఎఫ్ఎస్ఐ), ఏపీఐల ద్వారా ప్రైవేట్ కంపెనీలు, స్టార్టప్‌లు కూడా ఈ ప్లాట్‌ఫారమ్‌తో అనుసంధానం కావచ్చు. దీనివల్ల మార్కెట్ కనెక్షన్లు మెరుగుపడటమే కాకుండా రైతులకు మరిన్ని వినూత్నమైన సేవలు అందుబాటులోకి వస్తాయి.

### డేటా భద్రతకు ప్రాధాన్యం

రైతుల డేటా విషయంలో ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చింది. డేటాపై పూర్తి హక్కు రైతుకే ఉంటుంది. ఐటీ చట్టం, ఆధార్ చట్టం ప్రకారం ఈ సమాచారం భద్రంగా ఉంటుంది. ఏదైనా ప్రైవేట్ సంస్థ రైతు డేటాను యాక్సెస్ చేయాలంటే కచ్చితంగా ఆ రైతు నుంచి ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుంది.

# స్మార్ట్ గ్లాసెస్... సో డేంజర్!

### ఉమెన్ సేఫ్టీ

సరికొత్త సాంకేతికతలో స్మార్ట్ గ్లాసెస్ ట్రెండ్ ఒకటి. హ్యాండ్స్--ఫ్రీ సెల్ఫీల నుంచి ఇన్‌స్టంట్ ట్రాన్సాక్షన్స్ వరకు స్మార్ట్ గ్లాసెస్ ఉపయోగాలు ఉన్నాయి. ఆ ఉపయోగాల మాట ఎలా ఉన్నా... మహిళల ప్రైవసీకి సంబంధించి స్మార్ట్ గ్లాసెస్ బ్యాడ్ గ్లాసెస్‌గా తయారయ్యాయి. స్మార్ట్‌గ్లాసెస్‌తో మహిళల వీడియోలు తీసి వివిధ సైట్‌లలో అప్‌లోడ్ చేస్తున్నారు. మహిళలకు తెలియకుండా స్మార్ట్‌గ్లాసెస్ కెమెరాతో వీడియోలు తీయడం అనేది యూఎస్, యూకేలలో ప్రమాదకరమైన ట్రెండ్‌గా మారింది... బస్‌స్టాప్‌లో నిలబడినప్పుడో, ఏ షాపింగ్ మాల్‌లోనో ఉన్నప్పుడో స్మార్ట్‌గ్లాసెస్ ధరించిన వ్యక్తి మీ దగ్గరకి వచ్చి... 'హాయ్ అండీ... మిమ్మల్ని ఎక్కడో చూసినట్లుగా ఉంది' అని మాట కలిపి చాలాసేపు మాట్లాడవచ్చు.

చివరికి... 'ఒకరి పోలికలతో ఒకరు ఉండడం సహజమే కదండీ. నేను పొరబడ్డాను...సారీ...' అంటాడు. 'భలేవారండీ, ఈ మాత్రం దానికి సారీ ఎందుకు!' అని మనం అంటాం.

### కట్ చేస్తే...

కొన్ని రోజుల తరువాత మీ వీడియో ఇన్‌స్టాగ్రామ్‌లోనో, టిక్‌టాక్‌లోనో కనిపించవచ్చు. షాక్‌కు గురి చేయవచ్చు. అభ్యంతరకరమైన సైట్స్‌లోనూ కనిపించి మిమ్మల్ని ఆందోళనకు గురి చేయవచ్చు. 'అసలు.. నా వీడియో ఈ సైట్‌లోకి ఎలా వచ్చింది!' అని ఆలోచిస్తుండగా మీతో మాట్లాడిన వ్యక్తి గుర్తుకు వస్తాడు. 'నాతో మాట్లాడింది నిజమేగానీ. అతడి చేతిలో సెల్‌ఫోన్‌లాంటిదేమీ కనిపించలేదే!' అని అతడికి క్లీన్ సర్టిఫికెట్ ఇస్తారు. నిజాకి ఆ వీడియో సృష్టికర్త అతడే!

అతను పెట్టుకున్న స్మార్ట్‌గ్లాసెస్ కేవలం గ్లాసెస్ మాత్రమే కాదు. అందులో కెమెరా కూడా ఉంటుంది. యూఎస్, యూకేలలో 'స్మార్ట్ గ్లాసెస్ బాధితులు' ఎంతోమంది ఉన్నారు. సాంకేతికతలో మరో ముందుడుగుగా 'స్మార్ట్ గ్లాసెస్' వచ్చాయి. హ్యాండ్స్--ఫ్రీ సెల్ఫీలు, ఇన్‌స్టంట్ ట్రాన్సాక్షన్స్, వాయిస్--యాక్టివేటెడ్ అసిస్టెంట్స్‌లాంటి సదుపాయాల మాట ఎలా ఉన్నా కొన్ని సందర్భాలలో ఇవి మహిళల పాలిట పీడకలగా మారుతున్నాయి.

### భయపడవద్దు

గత నెల ఇంగ్లాండ్‌లో ఓ నలభై ఏడేళ్ల మహిళ ఒక వ్యక్తిని కోర్టుకు లాగింది. ఇంతకీ ఆ వ్యక్తి చేసిన నేరం ఏమిటి? ఒక హోటల్లో ఆమెకు తెలియకుండా తన స్మార్ట్‌గ్లాసెస్‌తో అభ్యంతరకరమైన రీతిలో వీడియో తీయడానికి ప్రయత్నిస్తుంటే ఆమెకు అనుమానం వచ్చి, అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేసి కోర్టుకు లాగింది. కొద్దిమంది బాధితులు మాత్రం 'నలుగురికి తెలిస్తే పరువు పోతుంది' అనుకుంటూ బ్లాక్‌మెయిల్ చేసే వారి బెదిరింపులకు లొంగిపోతున్నారు. వారు ఎంత డిమాండ్ చేస్తే అంత సొమ్ము ఇచ్చేస్తున్నారు. సూపర్ మార్కెట్‌కు వెళ్లిన తనను అపరిచితుడు ఎవరో రే--బాన్ మెటా స్మార్ట్ గాసెస్‌తో అభ్యంతర కరమైన రీతిలో వీడియో తీశాడని ఒక మహిళ ఆన్‌లైన్‌లో కన్నీరు మున్నీరు అయింది. 'ఎవరో చేసిన దుర్మార్గమైన పనికి మానసికంగానే కాదు, శారీరకంగా కూడా బలహీన పడిపోయాను' అని 'ఎక్స్'లో చేసిన పోస్ట్‌లో వెల్లడించింది ఆ బాధిత మహిళ.



### ఆ లైట్ వెలగక పోవచ్చు కూడా!

సార్ట్‌ఫోన్ కెమెరా తో ఎవరైనా షూట్ చేస్తుంటే వెంటనే గమనించి అడ్డుకోవచ్చు. అయితే స్మార్ట్ గ్లాసెస్‌తో రికార్డ్ చేస్తున్న విషయం తెలియకపోవడం వల్ల ప్రమాదాన్ని పసిగట్టలేము. స్మార్ట్ గ్లాసెస్ విషయానికి వస్తే, ఉదాహరణకు మెటా ప్రాడక్ట్ రే--బాన్ స్మార్ట్ గ్లాసెస్‌ను తీసుకుంటే...రికార్డింగ్ చేస్తున్నప్పుడు గ్లాసెస్‌లోని తెల్లటి చిన్న ఎల్‌ఈడి ఇండికేటర్ వెలుగుతుంది. ఈ లైట్ ఆధారంగా వీడియో రికార్డింగ్ జరుగుతున్న విషయం తెలుసుకోవచ్చు. అయితే ఈ లైట్ పగటి వెలుగులో, ప్రకాశవంతమైన పరిసరాలలో అంతగా కనిపించదు. కొందరు ఈ లైట్ కనిపించకుండా కూడా మ్యానేజ్ చేస్తున్నారు. కొన్ని గ్లాసెస్‌కు రికార్డింగ్ ఇండికేటర్ లేకపోవడం వల్ల అక్రమంగా వీడియో తీస్తున్నవారి పని మరింత సులువు అవుతుంది. ముఖ్యంగా తక్కువ ధరల్లో వచ్చే చైనీస్ మోడల్స్‌లో ఈ ఫీచర్ కనిపించడం లేదు. స్మార్ట్ గ్లాసెస్‌లోని ఎల్‌ఈడి లైట్ ఎందుకు వెలుగుతుందనేది చాలామందికి తెలియక పోవడం వల్ల అనుమానం రావడం లేదు. యూఎస్, యూకేలలో ప్రైవసీ చట్టాలు రకరకాలుగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాలలో బహిరంగ ప్రదేశాలలో వీడియోలు తీయడం నేరం కాదు. మనకు తెలియకుండానే కేఫ్, మెట్రోస్టేషన్, పార్క్, ఆలయం సమీపంలో ఎవరైనా వీడియో షూట్ చేసి ఉండవచ్చు. ఆ వీడియోలో మనం ఉన్నామా లేదా అని తెలుసుకోవడానికి, ఫుటేజి తీసివేయాలని డిమాండ్ చేయడానికి చట్టపరమైన అధికారం లేదు. అయితే ఇతరులు అభ్యంతరం చెప్పినప్పుడు రికార్డింగ్ నిలిపివేయాలని టెక్ కంపెనీలు చెప్పవచ్చు. యూఎస్, యూకేలలోనే కాదు మన దేశంలోనూ స్మార్ట్‌గ్లాసెస్ దుర్వినియోగానికి సంబంధించిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి.

### పరిష్కారం లేదా?

'అవగాహన, అప్రమత్తతే సమస్యకు పరిష్కారం' అంటున్నారు టెక్ నిపుణులు. 'సందేహంతో ఉండాలి. అప్రమత్తంగా ఉండాలి. అనుమానంగా అనిపిస్తే సమాచారం ఇవ్వాలి' అని కూడా చెబుతున్నారు. కెమెరాలు ఉన్న అన్ని స్మార్ట్‌గ్లాసులలోనూ స్పష్టమైన లైట్లు, సంకేతాలు ఉండవనే విషయం తెలుసుకోవాలి.

### డేంజర్ ట్రెండ్!

యూఎస్. యూకేలలో స్మార్ట్ గ్లాసెస్ కెమెరాలను ఉపయోగించి మహిళలకు తెలియకుండా వారి వీడియోలు తీసి. వివిధ సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేయడం అనేది ప్రమాదకరమైన ధోరణిగా మారింది. వీడియో ఫుటేజీని సైకలాజికల్ మేనిప్యులేషన్ కోసం ఉపయోగించే ప్రమాదకరమైన ృధోరణి పెరిగింది. 'నాకు తెలియకుండానే నా వీడియోను చిత్రీకరించి, ఏదో సైట్‌లో పోస్ట్ చేశారు. ఆ తరువాత నేను పడిన ఇబ్బందులు ఇన్నీ అన్నీ కావు. ఎంత దారుణం ఇది!' అంటూ న్యూయార్క్‌లో ఉండే కెసీ జనంజని కళ్లనీళ్ల పర్యంతం అయింది. 'ఈ పని వారు యాదృచ్ఛికంగా, సరదా కోసం చేశారనుకోవడం లేదు. విషపూరిత ఆలోచనలతోనే చేస్తున్నారు' అంటుంది కెసీ.

